ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
5-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 156 పేజీలు: 10+4 వెల: 6.50

**బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన** 5లో

**ప్రధాని మోడీ రష్యా పర్యటన ఖరారు**

# ఎపిని ఆదుకోండి


గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎం చంద్రబాబు

## న్యూఢిల్లీలో ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించండి

## పోలవరం, అమరావతి నిర్మాణాలకు సహకరించండి

## కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, ఇంకా పలువురిని కలుసుకొన్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర రాజధాని పునర్ నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటికి పరిస్థితులకు అనుగుణంగా నిధులు కేటాయించడం ద్వారా సహకరించాలని అభ్యర్థించారు.ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తమ రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయించాలని కోరారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు గురువారం ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించి, సత్కరించారు. జ్ఞాపికను అందించారు. రాష్ట్రానికి చెందిన వివిధ అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు.గత ప్రభుత్వం అయిదేళ్ల పాలన కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వివరించారు. గత ప్రభుత్వ >>2


ముంబయిలో గురువారం సాయంత్రం జనసముద్రంగా మారిన అరేబియా సమద్ర తీరం

## ముంబయి తీరంలో జనసముద్రం

### టీమిండియాకు స్వాగతం పలకడానికి వెల్లువెత్తిన అభిమానులు

**ముంబయి,జులై 4:** టి20 ప్రపంచకప్‌ను సాధించి భారత్‌కు చేరుకున్న టీమిండియాకు ముంబయి వాసులు ఘనస్వాగతం పలికారు. ఓపక్క అరేబియా సముద్ర తీరం, మరోపక్క జనసముద్రంగా మారింది. ఒక్క ఇంచ్ కూడా వాహనాలు ముందుకు కదలలేనంతగా జాంపాక్డ్ అయిపోయింది. బార్బొడోస్‌నుంచి ఎయిర్‌ఇండియా ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న రోహిత్‌సేన అక్కడినుంచి ప్రధానినివాసానికివెళ్లి కప్పుతో ఆయన్ను కలిసింది. ప్రధానిమోడీ మొత్తం టీమ్ సభ్యులందరినీ పేరు >>2



గురువారం సాయంత్రం విక్టరీ ర్యాలీలో ఆనందోత్సాహాలతో కప్పును ప్రదర్శిస్తున్న కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ

## భళా! టి.20 టీమ్

### వాంఖడేలో రోహిత్ సేనకు ఘనసత్కారం

**రూ. 125 కోట్ల నజరానా అందించిన బిసిసిఐ చీఫ్ రోజర్ బిన్నీ**

**ముంబయి, జులై 4:** ప్రపంచకప్ విజేతగా భారత్‌కు చేరుకున్న టీమిండియాకు అడుగడుగునా భారత్ అభిమానులు నీరాజనం పలికారు. విక్టరీ పేరేడ్‌గా నామకరణంచేసిన ఈపెరేడ్ ఆద్యంత ఇతర వాహనాలు కాదుకదా చిన్న సైకిలు కూడా దూరలేనంతగా క్రిక్కిరిసిన అభిమానులు ఈ యాత్రకు హాజరయి తమ అభిమాన క్రికెటర్లను చూడగలిగారు. అక్కడినుంచి వాంఖడే స్టేడియంకు చేరు >>2

# డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

## మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశంలో తాజా పరిస్థితిపై సమీక్ష

## యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ నియమించడానికి నిర్ణయం

## త్వరలో ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్: రాష్ట్ర హోంమంత్రి అనిత




**విజయవాడ, జులై4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి,మాదక ద్రవ్యాల రవాణా, విక్రయదారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. యువతరంపై తీవ్ర విషప్రభావం చూపుతున్న మాదక ద్రవ్యాల నియంత్రణ విషయంలో తీవ్రస్థాయిలో స్పందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణ ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ తొలి సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏర్పాటైన ఈ మంత్రివర్గ ఉప సంఘంలో రాష్ట్ర మానవ వరుల అభివృద్ధి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర గనులు,భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై ఈ సబ్ కమిటీ తొలి సమావేశంలో చర్చించింది. అనంతరం నాల్గవ భవనంలో మీడియా సమావేశం నిర్వహించి సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు అనిత మరో మంత్రి సంధ్యారాణి కలసి వెల్లడించారు.

సిఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో ఎపిని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి నిశ్చయించారని తెలిపారు. అందుకు అనుగుణంగా నిర్ణీత ప్రణాళికప్రకారం కృషి చేయవలసిన బాధ్యత మనపై ఉంది అని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బానిసైతే వారి భవిష్యత్తుకు, కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. కావున గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్‌ను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయి పంటను నాశనం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా సెబ్‌కు ఎటువంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదని హోం మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెట్టే రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మత్తు పదార్థాలను అలవాటును నియంత్రించే డి-అడిక్షన్ కేంద్రాలు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్నవారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమని హోంమంత్రి అనితఅన్నారు. గంజాయి సాగుకు పెట్టుబడులు ఎవరు పెడుతున్నారు. డి పాల్ట్ బెయిల్ మీద బయటకు వచ్చిన వారు ఎవరనే దానిపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా వంద రోజులలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, >>2

### విజయవాడ-అవనిగడ్డ కరకట్టపై

# దస్త్రాల దహనం

## విచారణకు ప్రభుత్వం ఆదేశం

## ఘటనపై డి.సిఎం పవన్ తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,జులై 4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నుంచి అవనిగడ్డకు వెళ్లే కృష్ణా నది కరకట్టపై కొన్ని దస్త్రాలను తగులబెట్టిన అంశంలో పూర్తిస్థాయి విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. రాత్రివేళ రహస్యంగా ప్రభుత్వ వాహనంలో వచ్చి కరకట్టపై బస్తాలను దించి తగులబెట్టడాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కాగితాలతో పాటు కంప్యూటర్ హార్డు డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండడాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.బుధవారం రాత్రి 9గంటల సమయంలో ఎపి 16 ఈ ఎఫ్ 2596 గల ఇన్నోవా కారులో కొందరు వ్యక్తులు కరకట్ట పైకి వచ్చారు. ఈ వాహనంపై ప్రభుత్వ వాహనం అనే స్టిక్కర్ ఉంది. వీరు పెనమలూరు మండలం పెదపులిపాక సమీపంలోని శ్రీనగర్ కాలనీ వద్ద కారు నిలిపి, అందులో ఉన్న బస్తాల్లోని దస్త్రాలని కరకట్టపై తగలబెట్టడం మొదలుపెట్టారు. అటుగా వెళ్తున్న ఓ తెలుగుదేశంపార్టీ కార్యకర్త దీన్ని గమనించారు. దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ చిత్రాలు ఉండటంతో ఆయన వెంటనే పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిడిపి నేతలకు సమాచారం అందించారు. పిసిబి దస్త్రాల దహనంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. దహనం చేసిన దస్త్రాల వివరాలు తక్షణమే అందించాలని ఆదేశించారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారని పవన్ అధికారులను ఆరా తీసినట్టు సమాచారం. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలకు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు సమాచారం.వారిచ్చిన సమాచారాన్ని అనుసరించి ప్రభుత్వం కొందరికి నోటీసులు ఇవ్వనున్నట్లు సమాచారం.

### బకాయిలు ఇచ్చే

# బాధ్యత మాదే

## ధాన్యం బకాయిల చెల్లింపునకు వెయ్యి కోట్లు విడుదల: మంత్రి నాదెండ్ల


గురువారం మీడియాతో మంత్రి నాదెండ్ల

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లించాల్సిన బకాయిలను ఇచ్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందని ఎపి పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.గత అయిదేళ్ల పాలనలో రైతులు ఎంతో ఆవేదనకు గురయ్యారన్నారు.ఆర్థిక ఇబ్బందులను చవి చూసారన్నారు. గురువారం మంత్రి నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల దగ్గర కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలకు కూడా బకాయిలు పెట్టేసారన్నారు. రూ.36,300 కోట్లు అప్పులుపాలు చేసారన్నారు.రూ.1659 కోట్లు >>2

### వైఎస్సార్సీ కార్యాలయాల కూల్చివేతలపై హైకోర్టు

# మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ, జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విజయవాడ శివారుల్లోని తాడేపల్లి వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో సహా ఆ పార్టీకి చెందిన పలు కార్యాలయాల కూల్చివేతల అంశంలో దాఖలైన పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. కూల్చివేతల్లో చట్టనిబంధనలు పాటించాలని ఆదేశించింది. ప్రతిదశలో వైకాంగ్రెస్ పార్టీ తరపున వాదనలు వినిపించేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది.

ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఉన్న సందర్భంలో కూల్చివేతలపై ఆలోచన చేయాలని సూచించింది. తమ పార్టీ కార్యాల యాలు కూల్చివేస్తున్నారంటూ పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చిన తరు వాత కుడా కొందరు అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ భవనాలు కూలుస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ నేతలు న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్లగా, అలా చేసే తీవ్రంగానే పరిగణిస్తామని న్యాయస్దానం వ్యాఖ్యానించినట్లు సమాచారం. ప్రభుత్వం నోటీసులు లేకుండా ఎక్కడా కూల్చి వేతలు జరుపలేదని ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు వివరించినట్లు సమాచారం.

### గత ప్రభుత్వ హయాంలో

# మునిపల్ శాఖ నిర్వీర్యం


గురువారం పురపాలక శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ, జులై4,ప్రభాతవార్తప్రతినిధి:** మున్సిపాలిటీ వ్యవస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ ఆరోపించారు.గత అయిదేళ్లలో పురపాలకరంగం చాలా కుంటుపడిందన్నారు.ప్రజారోగ్యం.మంచినీటి సరఫరాలపై ఆ ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. పురపాలక రంగంలో మొత్తంగా మార్పులు తీసుకుని వచ్చి,ఒక గాడిలో పెట్టాల్సి ఉందన్నారు.ఏ మున్సిపాలిటీలో చూసినా అన్ని అవకతవకలు, అవినీతి చర్యలు స్పష్టంగా కన్పిస్తున్నాయన్నారు.

**తణుకు టిడిఆర్ బాండ్లలో అక్రమాలపై విచారణ: మంత్రి పి. నారాయణ**

గత ప్రభుత్వం ఆర్థిక విధానాల నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సి నిధులను దారి మళ్లించిందని మంత్రి నారాయణ గురువారం పురపాలకసంస్థలపై సమీక్షను నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్ నుంచి రూ.5300 కోట్లు తీసుకుని వచ్చామన్నారు.ఆ మొత్తం ఫిబ్రవరి 2019లో మంజురైందన్నారు.గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో రూ.240 కోట్లుమాత్రమే గత ప్రభుత్వం >>2



## జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్

**రాంచి, జులై 4:** జార్ఖండ్ రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా హేమంత్‌సోరెన్ ప్రమాణ స్వీకారం చేసారు. ఐదునెలలు ముఖ్యమంత్రిగా కొనసాగిన చంపైసోరెన్ ముందురోజు తన రాజీనామాను గవర్నర్‌కు అందచేయడంతో గవర్నర్ రాధాకృష్ణన్ హేమంత్‌సోరెన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. దీనితో రాజ్‌భవన్‌లో గురువారం సాయంత్రం ఐదుగంటలకు హేమంత్‌సోరెన్‌చేత గవర్నర్ ప్రమాణ స్వీకారంచేయించారు. ప్రమాణ స్వీకారంచేసిన వెంటనే తన తండ్రి జార్కండ్ ముక్తిమోర్చా వ్యవస్థాపకులు మాజీ సిఎం శిబుసోరెన్‌వద్దకు వెళ్లి ఆశీస్సులు అందుకుని భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు బాబా ఆశీస్సులు అందుకున్నట్లు ప్రకటించారు.

ఐదునెలల క్రితమే హేమంత్‌సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేస్తారని తెలియగానే ముందుగా రాజీనామాచేసారు. జార్ఖండ్‌లోని సంకీర్ణకూటమి నేతల అభిప్రాయాలతో జెఎంఎం కీలకనేత చంపై సోరెన్‌ను శాసన >>2

### పోక్సో కేసు కింద వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే

# సుధాకర్ అరెస్టు

## బాలికపై రేప్, బెదరించినట్లు ఆరోపణలు

**కర్నూలు, జూలై 4, ప్రభాతవార్త :** వైసిపి పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యుడు సుధాకర్‌ను ఫోక్సో కేసులో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ నేతలపై ఉన్న కేసులలో పోలీసులు చర్యలు తీసుకోవడం ప్రారంభించిన నేపథ్యంలో సుధాకర్ అరెస్టు కూడా హాట్ టాపిక్‌గా మారింది. గతంలో జరిగిన ఈ వ్యవహారాన్ని సుధాకర్ పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి నష్టపరిహారంతో పరిష్కరించుకున్నట్లు సమాచారం. అదే వ్యవహారంలో బాధితురాలితో ఫిర్యాదు చేయించి సుధాకరును అరెస్ట్ చేశారని చర్చజరుగుతోంది. ఏదిఏమైనా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉంటూ మైనర్ బాలిక పట్ల అంత క్రూరంగా వ్యవహరించడం తప్పని, అతనికి కఠిన శిక్ష వేయాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి,

కర్నూలు జిల్లాలోని ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గం కోడుమూరు నుంచి 2019 ఎన్నికలలో జరదొడ్డి సుధాకర్ వైఎస్సార్సీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. డెంటల్ డాక్టర్‌గా ఉన్న సుధాకర్‌కు వైఎస్ఆర్సిపి తీర్థం అందడంతో రాజకీయాల్లోకి వచ్చాడు. అప్పటి జగన్ గాలిలో ఆయన శాసన సభ్యుడయ్యాడు. శాసనసభ్యుడిగా ఉన్న తరుణంలో విపరీతమైన అభియోగాలు రేగడంతో, తాజా ఎన్నికలలో ఆయనకు వైయస్సార్సీపి పార్టీ సీటు ఇవ్వలేదు. దీంతో రాజకీయాల్లో తటస్థంగా ఉంటున్నాడు. తాజా కేసు విషయాల్లోకొస్తే ... ఆయన ఇంట్లో పని చేస్తున్న మైనర్ బాలికను 2019వ సంవత్సరం నుండి రేప్ >>2



గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోన్ నాయుడు తదితరులు

# ఎపిని ఆదుకోండి

>> విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానికి తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణాల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో భారీ నష్టం జరిగిందని తెలిపారు. మీ చేతులతో ఈ నగరానికి మీరు శంకు స్థాపన చేసారు. యమునానది నుంచి నీరు, పార్లమెంటు ప్రాంగణం నుంచి మట్టిని తీసుకుని వచ్చి మీరు అందజేసారు. ఆ మట్టిగుట్ట తప్ప ఇక్కడ నిర్మించిన భవనాలన్నింటిని అయిదేళ్లుగా శిథిలావస్థకు చేర్చేందుకు ప్రయత్నించారు. ఎందుకు ఈ నగరాన్ని ఇలా చేసారనే దానికి జవాబు చెప్పలేని స్థితి అప్పటి ప్రభుత్వానిదన్నారు. ఈ నగరాన్ని తిరిగి నిర్మించుకోవాలన్నారు. ఇందుకు మీ సహకారం అందించాలని ప్రధాని నరేంద్రమోడీకి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు దయాఫ్రంవాల్ దెబ్బతింటే కనీసం రెండేళ్ల వరకు గుర్తించలేదు. రూ.వేల కోట్లు నష్టం తీసుకుని వచ్చారు. ఇప్పుడు ఇక్కడ మీ చొరవతో విదేశీ నిపుణులు పరిశీలన చేస్తున్నారు. డయాఫ్రంవాల్ కొత్తది నిర్మించాలంటున్నారు, ప్రాజెక్ట్ త్వరితగతిన తిరిగి నిర్మాణం జరుపుకోవడానికి, ఇప్పటికి ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం వలన కలిగిన నష్టం ఇతర అంశాల విషయంలో ఒక అంచనాకు రావాల్సి న అవసరం ఉందన్నారు. ఆ దిశలో మీ సహకారం ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టు నిర్మాణానికి, నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు నిధులు కేటాయింపు చేయాలని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరినట్లు సమాచారం. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి, అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండిని ప్రధానిని సిఎం చంద్రబాబు కోరారు.

రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. రాష్ట్ర పునర్ నిర్మాణానికి అవసరమైన సహకారం అందిం చాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాలుపాలు చేసిందన్నారు. ఆ విధ్వంసంతో రాష్ట్రం పలుఇబ్బందులను ఎదుర్కొంటున్న విష యంపై ప్రధాన మంత్రికి చంద్రబాబు సమగ్ర సమాచార నివేదికను అందించారు. ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మ త్తులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, బోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఒక నిర్దిష్ట కాలవ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు.

చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం. కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్‌కు అండగాఉంటామని ఆయన చంద్ర బాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ప్రధానితో సమావేశానికి ముందుకు కేంద్ర వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్‌ను చంద్రబాబు కలుసుకున్నారు. కేంద్ర రహదారులు, భవనాల శాఖామంత్రి నితిన్ గడ్కారీని చంద్రబాబు కలుసుకున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో రహదారుల నిర్మాణ పనుల పూర్తి సహకరించాలని, జాతీయ రహదారుల అనుసంధానానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు, అమరావతి-అనంతపురం హైవేపై ఆయన నితిన్ గడ్కారికి వినతిపత్రం అందించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను ఆయనకు వివరించారు. కేంద్ర మంత్రులు కె, రామ్మోహన్‌నాయుడు, పెమ్మ సాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మచ రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్దన్‌రెడ్డితో పాటు పలువురు టిడిపి, బిజెపి, జనసేన ఎంపిలు చంద్ర బాబు వెంటఉన్నారు. చంద్రబాబు నాయుడు శివరాజ్‌చౌహాన్ పలువురు కేంద్రమంత్రులను కలుసుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

## కేంద్ర హోంమంత్రిని కలిసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 4, ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రహోంమంత్రి అమిత్‌షాను ఢిల్లీలో సిఎం చంద్రబాబు గురువారం కలుసుకున్నారు. ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీతో సహా వివిధ శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన హోం మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. కేంద్రం నుంచి పూర్తి స్థాయి సహకారం రాష్ట్రానికి అందే విధంగా సహకారం కావాలని అభ్యర్థించారు. సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా అమిత్‌షాను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు.

## ముంబయి తీరంలో జనసముద్రం

>>పేరునా పలకరించి కరచాలనంచేసి అందరినీ అభినందించారు. ప్రధానిమోడీతో అల్పాహారం పూర్తిచేసుకున్న టీమిండియా తిరిగి ముంబయికి ప్రత్యేక విమానంలో చేరుకుంది. విస్తారా ప్రత్యేక విమానం ముంబయి ఛత్రపతిశివాజీ ఎయిర్‌పోర్టుకు కొద్ది ఆలశ్యంగా చేరుకుంది. ఎయిర్‌పోర్టులోనే విమానం ల్యాండ్ అయిన వెంటనే టీమిండియాకు వాటర్‌క్యానన్‌తో గౌరవ వందనం జరిగింది. మరో పక్క పైనుంచి ఒకమోస్తరు వర్షం కూడా పడుతున్నది. అయినా కూడా ఎయిర్‌పోర్టులో టీమ్ భారత్‌కు స్వాగతం పలికేందుకు వేలాదిగా అభిమానులు ఎయిర్‌పోర్టువద్దకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టువద్ద సిద్ధంచేసిన ప్రత్యేక బస్సులో కిలోమీటరు పొడవునా జరిగిన ర్యాలీలో ఓపెన్‌టాప్ బస్సులో ప్రపంచకప్పుతో అభిమానులందరికీ అభివాదంచేస్తూ రోహిత్‌సేన వాంఖడే స్టేడియంకు వెళ్లింది. కేవలం టీమిండియా విక్టరీపేరేడ్‌కోసమే ప్రత్యేక బస్సును తయారుచేసారు. బస్సు చుట్టూ టి20 ప్రపంచకప్‌తో ఉన్న భారత్‌టీమ్ స్టిక్కర్లతో నింపివేసారు. అదే బస్సు పైభాగంలో టీమిండియా సభ్యులు మొత్తం కప్పుతో నిలుచుని ఉండేవిధంగా ఏర్పాట్లుచేసారు. ఓపక్క వర్షం కురుస్తున్నా కూడా అభిమానులు క్రికెట్‌టీమ్‌ను చూసేందుకు ఎగబడి మరీ వచ్చారు. మెరైన్‌డ్రైవ్‌నుంచి వాంఖడే స్టేడియం వరకూ కిలోమీటరు పొడవునా రోడ్డుమొత్తం జనంతో నిండిపోయింది. రోడ్డుపై ఉన్న కార్లు ఒక్క అంగుళం కూడా ముందుకు కదిలేపరిస్థితి లేకుండా అభిమానులతో నిండిపో యింది. నారిమన్ పాయింట్‌నుంచి చర్చిగేట్ వరకూ మొత్తం ఈ రోడ్డు అభిమానులతోనే నిండిపోయింది ఇక వాంఖడే స్టేడియం మొత్తం టీమిండియా బృందానికి పెద్ద పెట్టున నినాదాలతో స్వాగతం పలికింది.

## భళా! టి.20 టీమ్

>> కున్న రోహిత్‌సేనకు స్టేడియం నిర్వాహకులు, బిసిసిఐ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. జట్టులోని కెప్టెన్ వైస్‌కెప్టెన్లతోపాటు ప్రతి ఒక్కరినీ బిసిసిఐ సన్మానించింది. అంతేకాకుండా టి20-2024 ప్రపంచకప్‌ను సాధించినందుకుగాను బిసిసిఐ ప్రకటించిన రూ.125 కోట్ల నజరానాను కూడా క్రికెటర్లకు వాంఖడే స్టేడియంలోనే అందించింది. ఈ సందర్భంగా టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ ఈ విజయం ఒక్క క్రికెట్‌టీమ్‌ది కాదని, మొత్తం 140 కోట్ల భారత ప్రజలదని కప్పును పైకి ఎత్తిచూపిస్తూ పేర్కొన్నారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, రాహుల్‌ద్రవిడ్, పేసర్‌బుమ్రాలు ట్రోఫీ విజయంలో కీలకమైన హార్ధిక్‌పాండ్యాను అభినందించారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జైషా, ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లాలు ముందుగాప్రకటించిన 125 కోట్ల ప్రైజ్‌మనీ చెక్‌ను టీమిండియా క్రికెటర్లకు అందించారు. ఆ తర్వాత రోహిత్‌సేన వాంఖడే స్టేడియం అంతా కలియదిరుగుతూ మార్కర్‌పెన్నుతో సంతకాలుచేసిన బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపించారు.

ముందుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసిన క్రికెట్ టీమ్ ఆ తర్వాత విస్తారా విమానంలో ముంబయికి చేరుకుంది.

ఎయిర్‌పోర్టునుంచి మైరైన్‌డ్రైవ్ పరేడ్ అనంతరం వాంఖడే స్టేడియంకు చేరింది. ఈసందర్భంగా రూపొందించిన ప్రత్యేక బస్సు క్రికెట్‌ఫ్యాన్స్‌ను ఎంతో ఆకట్టుకుంది. కిలోమీటరుకుపైగా నడిచిన ఈయాత్రలో కప్పునుచేతబట్టుకుని కోహ్లీ, పాండ్యా, రోహిత్‌లు ఫ్యాన్స్‌కుచూపిస్తూ అభివాదాలు చేయడం విశేషం.

## మునిపల్ శాఖ నిర్వీర్యం

>>ఖర్చు పెట్టిందన్నారు. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవన్నారు. ఆ ప్రాజెక్ట్ గడువు పెంచమని లేఖ రాసామన్నారు. అమృత్-1, అమృత్-2 మంచినీటి ప్రాజెక్టుల నిధులు కుడా వినియోగించలేదన్నారు. 15వ ఫైనాన్స్ కమిషన్‌లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500కోట్లు పైగా వస్తే మ్యాచింగ్ చేయలేదన్నారు. బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 9 లక్షల టీడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదన్నారు. తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు, కడప లే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. వాటిపై కమిటీలు వేసామన్నారు. నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. తణుకు టిడిఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయన్నారు, రూ.36కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700కోట్లుకుపైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చిందన్నారు. దానిపై పూర్తిగా చర్చించిన తరువాత వివరాలు వెల్లడిస్తామన్నారు. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారిదే తప్పు అన్నారు.

## జార్ఖండ్ సిఎంగా మళ్లీ హేమంత్ సోరెన్

>> సభా పక్ష నేతగా ఎంపికచేయడం ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగాయి. ఆతర్వాత ఏర్పడిన రాజకీయ పరిణామాల్లో గండీ శాసనసభా నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో సోరెన్ సతీమణి కల్పనాసోరెన్ విజయం సాధించారు. ఒకదశలో కల్పనాసోరెన్ జార్ఖండ్ ముఖ్యమంత్రి అవుతారని ప్రచారం జోరుగా సాగింది. ఈలోపు ఇడి దాఖలు చేసిన భూకుంభకోణంకేసులో మనీలాండరింగ్ జరిగిందనే అభియోగాల్లో హేమంత్ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఎక్కడా లేవని చెపుతూ బెయిల్ మంజూరుచేయడంతో కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య హేమంత్‌సోరెన్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు.

ప్రమాణస్వీకారానికి ముందు హేమంత్ తన సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేస్తూ అధికారఅహంకారంతో తనను అణిచివేసే కుట్రలు చేసారని, ఇపుడు జార్ఖండ్‌ప్రజల అభిమతం తెలిసిందని జైజార్ఖండ్, జైహింద్ అంటూ పోస్టు పెట్టారు.

## బాధ్యత మాదే

>> రైతులకు బకాయిలు పద్దారన్నారు. అయితే ఈ బకాయిల విషయంలో కంగారు పడవద్దు, రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యానికి బాధ్యత మాదన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లు రైతుల బకాయిల చెల్లింపు విషయంలో సానుకూలరీతిలో స్పందించారన్నారు. రైతుల బకాయిలు తీర్చడానికి రూ.1000కోట్లు మంజూరు చేసారని వెల్లడించారు. ఆహార భద్రత కూడా తమ బాధ్యత అన్నారు. బియ్యం, నిత్యావసర సరుకులు తూకంలో తేడా వచ్చినా, పక్కదారి పట్టించినా ఉపేక్షించేది లేదన్నారు. మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి కుటుంబం చేసిన అవినీతి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందన్నారు. ద్వారంపూడి కుటుంబంపై చర్యలుంటాయన్నారు. రైతుల పొట్టకొట్టిన వారిపైన చర్యలు ఉంటాయన్నారు. కాకినాడ పోర్టును అక్రమాలకకు అడ్డాగా మార్చారన్నారు. అక్కడ రూ.159కోట్లు విలువ చేసే 35404 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేసామన్నారు. బియ్యం అక్రమరవాణా విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య తె.4.27
ఆరుద్ర తె.4.06
వర్జ్యం మ.12.22-1.59
దు.మ.ఉ.8.24-9.17,
2) మ.12.46-1.39
రాహుకాలం - ఉ.10.30-12.00 వరకు

## డ్రగ్స్ విక్రయదారులపై కొరడా

>> గంజాయి సాగుపై సమాచారం ఇచ్చిన వారిక ప్రభుత్వం తరపున తగిన బహుమతులు కూడా అందించనున్నట్టు మంత్రి అనిత పేర్కొన్నారు. "నిర్మూలన దీర్ఘకాల ప్రక్రియ-నియంత్రణ అత్యంత అవసరం" అని గిరిజన సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో గంజాయి సాగు, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గిరిజనులకు అర్థం అయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆ భూముల్లో కాఫీ, అల్లం, చింతపండు, పసుపు వంటి పంటలను మాత్రమే సాగు చేయాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. ప్రలోభాలకు గురైన గిరిజనులు గంజాయి సాగు చేయడానికి గత ప్రభుత్వం ఐటీడీఏలను నిర్వీర్యం చేయడం కూడా ఒక కారణమని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులు వారి పిల్లలను మంచి పౌరులుగా తయారు చేసేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కావున తల్లి దండ్రులు పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు గంజాయి బారినపడి ఉంటే ఎటువంటి భయం లేకుండా సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి, తగు సహాయాన్ని అందించడం జరుగుతుందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ ద్వారక తిరుమల రావు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు.

**పిన్నెల్లిని చూడటానికి జగన్ రూ.25లక్షలు ఖర్చు చేసారు**

మాచర్లలో ఇవిఎంలు పగులగొట్టి జైలు కెళ్లిన మాచర్ల మాజీ ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి రూ.25లక్షలు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఖర్చు చేసారన్నారు. పిన్నెల్లిని పరామర్శించడానికి ఆయన హెలికాప్టర్‌లో వెళ్లారన్నారు. నిజానికి పిన్నెల్లిని కలిసేందుకు జైలులో ములాఖత్‌లు అయిపోయాయన్నారు. మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతిని ఇచ్చామన్నారు. అనుమతి ఇచ్చేపరిస్థితి లేదని తెలిసి కుడా జగన్ అక్కడ వెళ్లి ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నం చేసినట్లు తెలిసిందన్నారు. ఆయన జైలు నుంచి బయటకు వచ్చాక ఆయన ఏదేదో మాట్లాడి వెళ్లి పోయారన్నారు. ఇక్కడ ములాఖత్ అంశంపై విచారణ చేస్తామన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్టు

>> చేస్తూ, లైంగికంగా వేధిస్తూ, విషయం బయటకు తెలిస్తే తల్లిదండ్రులను చంపేస్తానని బెదిరిస్తూ ఉన్నట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఫిర్యాదుదారు 19 సంవత్సరాల వయసు కలిగి ఉంది. అయితే 2019 నుంచి జరిగిన వ్యవహారం కావడంతో మైనర్ బాలికపై అత్యాచారం మేరకు పోలీసులు సెక్షన్లు నమోదు చేశారు. కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని స్వర్ణలోక్ అపార్ట్‌మెంట్లో నివాసం ఉన్న డాక్టర్ సుధాకర్ ఇంట్లో... అక్కడికి సమీపంలోని సంకల్బాగ్ ప్రాంతంలో నివాసమున్న బాధితురాలు 2019 వ సంవత్సరం నుండి ఇంటి పని చేసేందుకు సుధాకర్ ఇంటికి వెళ్లేది. సుధాకర్ భార్య, ఇతర కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో... సుధాకర్ బాలికకు పోర్న్ వీడియోలు చూపించేవాడు. తర్వాత ఆ వీడియోలలో చేసే విధంగా తనను చేసేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సంబంధిత కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ బాషా కేసు నమోదు చేశాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఐపిసి సెక్షన్లు 376(2)ఎన్, 376(3), 506, 6 రెడ్ విత్ 5(1) పోక్సో యాక్ట్ 2012 మేరకు అభియోగాలు నమోదు చేశాడు.

ఈ విషయంలో బాధితురాలు సుధాకర్ ఇంట్లో సెల్ఫోన్ కెమెరాను ఆన్ చేసి కనిపించకుండా పెట్టి సుధాకర్ వేధించే దృశ్యాలను రికార్డ్ చేసి పెట్టింది. ఆ వీడియోల ఆధారంగా ప్రస్తుతం కేసు నమోదు చేశారు. కేసు మేరకు సుధాకర్‌ను బుధవారం టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సుధాకర్ అరెస్టు పట్ల ఆయన సానుభూతి పరులు ఇది ఒక కుట్ర అని మాట్లాడుతుండగా... మహిళా సంఘాలు మాత్రం రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఒక మైనర్ బాలిక విషయంలో అంత క్రూరంగా వ్యవహరించడం క్షమించరాని నేరమంటున్నారు. అతనికి కఠిన శిక్షలు పడేలా కోర్టులు న్యాయస్థానాలు వ్యవహరించాలని కోరుతున్నారు. ఏది ఏమైనా వైయస్సార్సీనుంచి మరో మాజీ ఎమ్మెల్యే కటకటాల పాలు కావడం గమనార్హం.

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం:** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం :** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఋణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది. ప్రయాణాలు లభిస్తాయి.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:04/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NB 676625
2nd Prize Rs.1000000/- 699651
3rd Prize Rs.7000/- 50619
4th Prize Rs.3500/-
02365 03981 06267 07217 11085
17674 37503 48818 49917 79068
5th Prize Rs.200/-
0454 1883 3860 4004 4896
5418 6487 7073 7909 8510
6th Prize Rs.100/-
0466 0608 1205 1686 2578
4123 5204 8843 9639 9881
7th Prize Rs.50/-
061 192 281 304 499
582 632 735 880 928
8st Prize Rs.100000/- 676625
9st Prize Rs. 50000/- 76625
10st Prize Rs. 30000/- 6625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SC 869765
2nd Prize Rs.1000000/- 229504
3rd Prize Rs.7000/- 41102
4th Prize Rs.3500/-
04472 11576 13085 21124 39692
41527 44485 60844 77521 80262
5th Prize Rs.200/-
2888 3620 4847 4899 5166
5979 7304 8385 8816 9113
6th Prize Rs.100/-
0741 0755 3432 4197 4298
4787 5152 5472 7536 8183
7th Prize Rs.50/-
069 199 297 326 408
580 627 736 873 937
8st Prize Rs.100000/- 869765
9st Prize Rs. 50000/- 69765
10st Prize Rs. 30000/- 9765
11st Prize Rs. 1000/- 765
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- LE 189343
2nd Prize Rs.1000000/- 857922
3rd Prize Rs.7000/- 72033
4th Prize Rs.3500/-
00704 11811 30468 32667 36145
50405 58576 60451 66260 75231
5th Prize Rs.200/-
0041 0325 0695 1602 2571
2879 6635 9040 9151 9192
6th Prize Rs.100/-
0113 1172 1823 4211 4694
4933 5014 7360 9210 9218
7th Prize Rs.50/-
001 140 224 364 494
596 662 724 825 901
8st Prize Rs.100000/- 189343
9st Prize Rs. 50000/- 89343
10st Prize Rs. 30000/- 9343
11st Prize Rs. 1000/- 343
12st Prize Rs. 100/- 43
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- RD 458525
2nd Prize Rs.1000000/- 739793
3rd Prize Rs.7000/- 10103
4th Prize Rs.3500/-
08507 28421 31151 48166 51078
74987 78002 82009 94732 97678
5th Prize Rs.200/-
0235 1756 3486 5931 6440
6556 8423 8566 8693 9555
6th Prize Rs.100/-
0088 0766 2771 2912 3272
4671 4722 5161 6221 9250
7th Prize Rs.50/-
014 173 282 330 451
508 600 788 822 948
8st Prize Rs.100000/- 458525
9st Prize Rs. 50000/- 58525
10st Prize Rs. 30000/- 8525
11st Prize Rs. 1000/- 525
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

DrawDate on:04/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- EB 157693
2nd Prize Rs.1000000/- 816804
3rd Prize Rs.7000/- 53337
4th Prize Rs.3500/-
02991 06161 13509 18348 41778
51640 51877 52648 55330 78560
5th Prize Rs.200/-
1280 1371 3162 3326 4190
5906 6213 6219 7425 8592
6th Prize Rs.100/-
2465 3443 3459 4246 4363
4727 6736 8896 9365 9813
7th Prize Rs.50/-
044 169 299 372 430
527 680 772 882 951
8st Prize Rs.100000/- 157693
9st Prize Rs. 50000/- 57693
10st Prize Rs. 30000/- 7693
11st Prize Rs. 1000/- 693
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- JL 560834
2nd Prize Rs.1000000/- 359555
3rd Prize Rs.7000/- 59354
4th Prize Rs.3500/-
08804 50714 53144 68502 70906
73953 80035 81356 85723 98434
5th Prize Rs.200/-
0747 2353 4105 4366 4466
4559 4855 6030 7415 8094
6th Prize Rs.100/-
0067 0851 3794 3905 6301
7521 7529 7728 8484 9741
7th Prize Rs.50/-
011 154 242 396 454
571 611 748 828 965
8st Prize Rs.100000/- 560834
9st Prize Rs. 50000/- 60834
10st Prize Rs. 30000/- 0834
11st Prize Rs. 1000/- 834
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:04/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 813721
2nd Prize Rs.7000/- 15050
3rd Prize Rs.3500/-
19479 31072 32221 58768 60695
63204 67514 93842 94632 98020
4th Prize Rs.200/-
1121 1856 4070 4927 7975
7978 8040 8555 8842 9911
5th Prize Rs.100/-
0509 0799 0848 1016 2025
3739 4645 5226 8351 9568
6th Prize Rs.50/-
058 105 295 356 478
586 619 733 817 961

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 147625
2nd Prize Rs.7000/- 48601
3rd Prize Rs.3500/-
01227 03095 15413 15782 16645
20625 64260 82571 96449 98321
4th Prize Rs.200/-
0733 2319 3234 3331 3516
6183 7277 8693 9381 9524
5th Prize Rs.100/-
1520 2721 3992 4096 6238
6791 7034 7661 8199 9554
6th Prize Rs.50/-
050 139 297 377 444
544 653 778 887 908

DrawDate on:04/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 737646
2nd Prize Rs.7000/- 26137
3rd Prize Rs.3500/-
28156 29915 48874 50118 52095
65728 77518 82691 97679 98237
4th Prize Rs.200/-
0052 1445 1740 3106 5551
5723 6911 7123 7437 9384
5th Prize Rs.100/-
2287 2696 3586 3651 5636
5938 6003 6401 7812 9233
6th Prize Rs.50/-
058 198 257 307 485
596 685 711 850 979

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 185359
2nd Prize Rs.7000/- 68737
3rd Prize Rs.3500/-
16193 26036 44104 54425 59218
59864 62299 76530 80024 87555
4th Prize Rs.200/-
1273 2133 4053 4925 6987
7182 7509 7811 8410 8963
5th Prize Rs.100/-
1363 1888 2122 3280 4196
5746 6437 8669 9768 9906
6th Prize Rs.50/-
060 139 209 355 426
570 635 780 823 930

DrawDate on:04/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 436887
2nd Prize Rs.7000/- 82610
3rd Prize Rs.3500/-
14327 14849 25418 25755 36319
47781 58521 69564 71974 93243
4th Prize Rs.200/-
2520 2600 3539 5117 5168
6367 7325 7338 7757 9156
5th Prize Rs.100/-
0433 1647 2802 2901 3124
3308 6326 7331 8159 8932
6th Prize Rs.50/-
007 183 257 324 438
549 638 793 877 948

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 135193
2nd Prize Rs.7000/- 46733
3rd Prize Rs.3500/-
13182 24208 35806 46319 57951
68374 79131 79325 81252 92462
4th Prize Rs.200/-
0434 0737 1067 1885 3398
4823 6601 7637 8095 9574
5th Prize Rs.100/-
0004 0669 1102 1486 1755
2294 5485 8639 9194 9876
6th Prize Rs.50/-
051 129 297 385 426
568 688 706 890 973

## రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభానికి టెండర్లు

**రాజంపేట అర్బన్, జూలై 04, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పురపాలక కేంద్రాలలో గతంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్లను తిరిగి పున: ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పురపాలక శాఖ గురువారం ఆసక్తి వ్యక్తికరణ టెండర్లను ఆహ్వానించింది. పేదలకు రాయితీతో ఆహారం అందించడంతో పాటు వాటిని పర్యవేక్షిం చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక సాఫ్ట్‌వేర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగానే పర్య వేక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక వ్యవస్థను ప్రత్యేకంగా సిద్ధం చేస్తుంది. దీనికి కూడ టెండర్లు పిలిచింది. వీటిని మూడు ప్యాకేజీలుగా విభజించింది. పేదలకు ఆహారం అందించడం అలాగే వాటిని రాష్ట్ర వ్యాప్తంగా పర్యవేక్షిం చేందుకు కంప్యూటర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. అధికారికంగా అమల్లో ఉంటుంది. గుత్తేదారులు టెండర్ ధరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకునేం దుకు అవకాశం కల్పించింది.



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు, ఎంపిలు

## అల్లూరి సీతారామరాజుకు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, జూలై 4, ప్రభాత వార్త ప్రతినిధి:** తెలుగువారి పౌరుషాగ్ని జ్వాల, ఎటువంటి శక్తులనైనా ఎదురించే తెగింపు తనానికి అల్లూరి సీతారామరాజు నిదర్శనమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్లాఘించారు. సామాజిక మాధ్యమం" ఎక్స్ "లో ఆయన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందిన అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళిని అర్పిస్తున్నానన్నారు. గిరిజన, తాడిత, పీడిత ప్రజలను స్వతంత్ర్య సంగ్రామానికి సమాయత్తం చేసిన ఆ మహా నీయుడి స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరం ఇప్పటికి ఉంది. సమసమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శ ప్రాయం అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు తమ పార్టీకి చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి అక్కడి కార్యా లయంలో నిర్వహించిన అల్లూరి సీతారామ రాజు జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి పేరు వింటనే ఓ జాగృత భావన, స్ఫూరిదాయక ఆలోచన కలుగుతాయన్నారు. ప్రతి ఒక్కరు అల్లూరి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతటి త్యాగమూర్తులు ఎందరి బలిదానాలతో ఏర్పడిన భారత ప్రజాస్వామిక వ్యవస్థను అందరు పరిరక్షించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మనం నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, అందరికి కనీస వసతులు కల్పిద్దామన్నారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటులో తెలుగుదేశం పక్షం నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పలువురు పార్లమెంటు సభ్యులు

**అల్లూరికి మాజీ సీఎం జగన్ నివాళి**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఏపీ మాజీ సీఎం జగన్ నివాళిని అర్పించారు. ఆయన త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా చేసిన పోస్టింగ్‌లో జగన్ అల్లూరి త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎన్నటికి మరువలేనిదన్నారు. విప్లవ యోధుడు తెలుగు జాతికి గర్వకారణమన్నారు.

## నడకదారి భక్తులకు మరింత సాంకేతిక భద్రత

### - అదనపు డిజిటల్ ట్రాఫ్ కెమెరాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీ ప్రాంతం....సప్తగిరులు విస్తరించిన తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల భద్రతే ప్రధమ ధ్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా కార్యాచరణ అమలుచేస్తోంది. తిరుమలకు ప్రధాన నడకమార్గాలైన తిరుపతి అలిపిరి కాలినడక మార్గంతో బాటు శ్రీనివాసమంగాపురం శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు దట్టమైన అటవీప్రాంతం మధ్యలో ఉన్నాయి. అనాదికాలం నుండి కూడా ఈ నడకమార్గాల్లోనే ప్రతిరోజూ వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణలతో కొండకు చేరుకుంటున్నారు. గత దశాబ్ధకాలంగా నడక మార్గాలు, అనుబంధంగా ఉన్న ఘాట్‌రోడ్ల ప్రాంతాల్లో తరచూ చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచరిస్తూ భక్తులకు ప్రమాదం తలపెడుతున్నాయి. గతంలో పలువురు నడకభక్తులపై చిరుతలుదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కోకొల్లలు. గత ఏడాది అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం మార్గం మెట్లనుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఉన్న నడకదారిలో చిరుతపులి దాడిచేసి ఏకంగా నెల్లూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ళ బాలికను దారుణంగా చంపితినింది. కర్నూలుజిల్లాకు చెందిన కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలు తెలిసిందే. ఈ ఘటనలతో అప్పట్లోనే టిటిడి అధికారులు కలతచెందారు. దీంతో నడక మార్గాల్లో భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో కాలినడక మార్గాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణమే శరణ్యమని నివేదిక తయారుచేశారు. అయితే దీనికంటే ముందే కాలినడకన వస్తున్న వేలాదిమంది భక్తులు, చిన్న పిల్లలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుకునిర్ణయించారు. తాజాగా టిటిడి నూతన ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు నడకదారి భక్తుల భద్రతపై దృష్టి సారించారు. కాలినడక మార్గాలు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో తరచూ చిరుతలు, ఎలుగుబంట్లు ,ఏనుగులు గుంపు సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం 300 పైగా సిసి కెమెరాలను శేషాచలంఅటవీ ప్రాంతంలో నడకమార్గాలకు సమీపంలో ఏర్పాటుచేసి గమనిస్తున్నారు. మళ్ళీ ఘాట్‌లో చిరుతపులి సంచారం, ఏనుగుల గుంపు సంచరించడంతో శాశ్వతంగా కాలినడక భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తిరుపతి అలిపిరి నుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 9కిలోమీటర్లు, శ్రీవారిమెట్టుమార్గం 2.5కిలోమీటర్లు. పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఉంది.



24గంటలూ కాలినడక మార్గాల్లో పర్య వేక్షణ అవసరమని టిటిడి, అటవీ, పోలీసు, విజిలెన్స్‌వర్గాలు నిర్ణయించాయి. ఈ దశలో ఎంతో భక్తితో, విశ్వాసంతో తమ మొక్కుబడుల్లో భాగంగా ప్రతిరోజూ కాలినడక మార్గాల్లో 25వేలమంది వరకు భక్తులు వస్తుండగా ప్రత్యేక పర్వదినాలు, వారాంతపు రోజుల్లో ఈ సంఖ్య 35వేలకు చేరుకుంటోంది. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత కోసం శేషాచలంలో డిజిటల్ కెమెరా ట్రాప్‌లు, వన్యమృగాల మానిటరింగ్ విభాగం, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందించారు. గతంలోనే 3.50కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఇటీవల టిటిడి బోర్డులో ఆమోదం తెలిపారు.



## మహంకాళి అమ్మవారిని దర్శించిన మంత్రి నారా లోకేష్

### - మంగళగిరి నియోజకవర్గంలో పర్యటన

**మంగళగిరి, జూలై 4, ప్రభాతవార్త :** దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలో శ్రీ మహంకాళీ అమ్మవారినిక ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మహంకాళీ అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్ధప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మహంకాళీ అమ్మవారికి నూతనంగా నిరి ్మస్తున్న దేవాలయాన్ని పరిశీలించి, పనులు జరుగుతున్న తీరు గురించి ధర్మకర్తలను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధజిల్లాల నుంచి శ్రీ మహంకాళీ అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున ప్రజలు వస్తున్ననేపథ్యంలో ఆలయాభివృద్ధి పై ప్రత్యేకదృష్టి పెట్టాలని లోకేష్ నిర్ణయించు కున్నారు. భక్తుల సౌకర్యం కోసం మెరుగైన రోడ్లు, పార్కింగ్ సౌకర్యం, పరిశుభ్రత ఇతర సౌకర్యాలు ఏర్పాటుచేసి దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత చుట్టుపక్కల గ్రామాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను కలిసి వారి నుంచి వినతులు స్వీకరించారు. అందర్ని ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు.

## లైంగిక వేధింపుల నిరోధానికి కమిటీలు

### కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**ప్రభాతవార, జులై4:** పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి ప్రతీ కార్యాలయంలోనూ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం మహిళలపై లైంగిక వేధింపులు నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రయంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే మహిళలు ఇంటివద్ద బయలుదేరిన దగ్గర నుండి కార్యాలయం చేరుకొని విధులు నిర్వర్తించి అనంతరం ఇంటికి వెళ్ళే వరకు ఎన్నో విధాలుగా వేధింపులకు గురవుతున్నారన్నారు. మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించడానికి 2013వ సంవత్సరంలో ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. చట్టం అమలులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ మహిళలపై లైంగిక వేధింపులు నిరోధక కమిటీలు నలుగురు సభ్యులతో ఏర్పాటుచేయాలని వారిలో కనీసం ఇద్దరు మహిళలను కూడా సభ్యులుగా నియమించాలన్నారు. కార్యాలయాలలో మహి ళలపై లైంగిక వేధింపులు జరిగే వారిపై తీవ్రమైన చర్యలుంటాయన్నారు. పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టంపై మహిళలకు స్పష్టమైన అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వ చట్టం అమలుకు సంబంధించి చట్టం పరిధిలోకి వచ్చే అంశాలు, ఫిర్యాదు ఎవరికి ఏ విధంగా చేయాలి, బాధ్యత మహిళల నుండి ఫిర్యాదు తీసుకోవడం, ఫిర్యాదుపై తదుపరి చర్యలు, ఫిర్యాదుపై విచారణకు కమిటీని ఏర్పాటేచేసి విచారణ అనంతరం వేధింపులు చేసిన వ్యక్తిపై తీసుకోవలసిన చర్యలపై నివేధిక అందిం చడం ఫిర్యాదు దారులలో ఆత్మస్థైర్యం కలిగించడం తదితర చర్యలపై కమిటీ సభ్యు లకు, ఉగ్యోగులకు అవగాహన కలిగించాలన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగేలా సంబంధిత కమి టీలు





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పనిచేయాలన్నారు. కార్యాలయాలలో పనిచేసే మహిళలు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించే వాతా వరణాన్ని కార్యాలయంలో కలిగించేందుకు కమిటీలు కృషి చేయాలన్నారు. అదనపు ఎస్పీ స్వరూపరాణి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులపై వేధింపులపై భారతీయ శిక్షాస్మృతిలో చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా సదరు చట్టం అమలుపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పోస్టర్‌ను ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలోనూ ప్రదర్శనకు ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఆర్డీఓ ఎస్ఎస్‌కె. ఖాజావలి, డిఆర్‌డిఏ పీడీ ఆర్.విజయరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి.ప్రకాశరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి నాగరాణి, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా.పాల్ సతీష్, డిఐఓ డా.నాగేశ్వర రావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకట కృష్ణ, నగరపాలక సంస్థ వైద్యాధికారి డా.మాలతీపాల్గొన్నారు.

## రైల్వే వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో 5వేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీ

**గుంతకల్లు రైల్వే, జులై 4 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖలో దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలలో మొత్తం ఐదువేలకుపైగా టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వేబోర్డు అధికార వర్గాల ద్వారా తెలిసింది. సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలోని ఆరు వర్క్‌షాపులలో మొత్తం 628 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉండగా, నాసిక్‌లోని రైల్వే ట్రాక్ మిషన్ వర్క్‌షాపులో 28, తూర్పు తీర రైల్వే జోన్‌లోని మంచేశ్వర్ క్యారేజ్ వర్క్‌షాపులో 25, ఈస్టర్న్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 418, ఉత్తర పశ్చిమ రైల్వే జోన్‌లోని మూడు వర్క్‌షాపులలో 396, ఈశాన్య రైల్వేలో 99, ఈశాన్య సరిహద్దు రైల్వేలలో ఐదు వర్క్‌షాపులలో 156, నార్దన్ రైల్వేలోని మూడు వర్క్‌షాపులలో 104, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లలోని ఐదు వర్క్‌షాపులలో 221, ఆగ్నేయ మధ్య రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 72, ఆగ్నేయ రైల్వేజోన్‌లోని ఖరగ్ పూర్ వర్క్‌షాపులో 193, నైరుతి రైల్వే జోన్‌లోని రెండు వర్క్‌షాపులలో 250, సదరన్ రైల్వేలోని వర్క్‌షాపులలో 1158, వెస్ట్ సెంట్రల్ రైల్వేలోని రెండు వర్క్‌షాపులలో 82, పశ్చిమ రైల్వే లోని ఏడు వర్క్‌షాపులలో 276 కలిపి మొత్తం 4,078 టెక్నీషియన్ పోస్టులతోపాటు బెంగుళూరులోని రైల్ వీల్ ఫ్యాక్టరీలో 04, చెన్నైలోని ఐసిఎఫ్‌లో 736, రాయబరేలిలోని ఎంసిఎఫ్‌లో 118, పాటియాలలోని డిఎం డబ్ల్యూలో 433, కపుర్తలలోని ఆర్‌సిఎఫ్‌లో 57 చొప్పున మొత్తం 1,348 ఖాళీగా ఉన్న టెక్నీషియన్ పోస్టులు కలిపి మొత్తం మీద దేశ వ్యాప్తంగా ఉన్న వర్క్‌షాపులు, ఉత్పత్తి కర్మాగారాలతో కలిపి 5,426 టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాల సమాచారం.

## నేటి నుంచి గుంతకల్లు-రాయచూర్ డెమో రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, జులై 04 ప్రభాతవార్త:** అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా కర్ణాటకలోని రాయచూర్‌ల మధ్య ప్రతిరోజు తిరిగే డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసు వేళలను శుక్రవారం (నేటి) నుంచి సవరించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతిరోజు సాయంత్రం 6:50 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరే నెంబర్07799 డెమోప్రత్యేక పాసింజర్ రైలు మొలగవల్లి 07:19/20, నగరూర్ 07:34/35, ఆధోని 07:43/45, కుప్పగల్లు 07:59/8:00, కోసిగి 08:14/15, మంత్రాలయ రోడ్డు 08:28/30, హనుమాన్ పుర 08:36/37, మట్‌మారి 08:49/50, మర్రి చెట్టాల్ 8:59/09:00, రాయ్‌చూర్‌కు రాత్రి 9:50 గంటలకు చేరుకుంటుంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బికాం జనరల్ కోర్సు తొలగింపు

**విజయవాడ, జులై4, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బీకాం జనరల్ కోర్సు ఇక విద్యార్థులకు అందుబాటులో ఉండదు. సీఏ చదువుకోవాలనే వారికి ఒక రకంగా ఈ నిర్ణయం నిరాశే., ప్రభుత్వ కళాశాలలో ఈ డిగ్రీ కోర్సును ఉన్నత విద్యాశాఖ నిలిపివేసింది. అంటే ఒకప్పటి బీకాం కోర్సు ఉండదు. అయితే బీకాం కంప్యూటర్స్ అందుబాటులో ఉంటుంది, ఈ కోర్సును బికాంలో నిర్వహించేలా ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. స్వయంప్రతిపత్తి కళాశాలల్లో రెండు కోర్సులు నిర్వహిస్తుండగా ఇతర కళాశాలల్లో బీకాం కంప్యూటర్ కోర్సు ఒక్కటే అమలు చేయాలని ఆదేశించింది. ప్రవేశాలు తక్కువగా ఉంటున్నందున ఒక్క కోర్సు మాత్రమే నిర్వహించాలని పేర్కొంది. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు 169 ఉండగా స్వయంప్రతిపత్తి కళాశాలలు 21 ఉన్నాయి. సీఏ చేయాలనుకున్న వారు బీకాం జనరల్‌లోనే ప్రవేశాలు పొందుతారని, కొత్తగా ఈ కోర్సులో వచ్చిన మార్పుల కారణంగా జీఎస్టీ, ఈ-ఫైలింగ్ వంటి అంశాలపై పాఠ్యాంశాలు ఉన్నాయని ఆధ్యాపకులు పేర్కొంటున్నారు.

## పోలవరం ప్రాజెక్టును ఏటిఎంలా వాడుకున్న ప్రభుత్వాలు!

### - డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించకపోతే భవిష్యత్తులో ప్రమాదం: మాజీ ఎంపి జివి హర్షకుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 4, ప్రభాతవార్త :** పోలవరం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి, ప్రపంచంలో అతిపెద్ద లోతైన పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వంలోని పెద్దలు ఏటిఎంలా వాడుకున్నారని మాజీ ఎంపి జివి హర్షకుమార్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అన్ని ప్రాజెక్టులు రాతి పొరలపై నిర్మించారని తెలిపారు. 1964లోనే నాగార్జున సాగర్ డ్యాం నిర్మించి విజయం సాధించామని తెలిపారు. డ్యాములు పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నిర్విరామంగా నిర్మించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణా రాష్ట్రాలకు కుడి ఎడమ కాలువల ద్వారా లక్షలాది ఎకరాలకు నీరు అందిస్తుందని



తెలిపారు. గోదావరి నదిపై ధవళేశ్వరంలో ప్రాజెక్టు నిర్మించి అనంతరం ఆనకట్ట (బ్యారేజ్) కట్టారని తెలిపారు. ఈ ఆనకట్ట ద్వారా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు త్రాగు సాగునీరు అందించడంతో పాటు విశాఖ జిల్లాకు మద్రాస్ రాష్ట్రానికి నీళ్లు అందిస్తున్నారని తెలిపారు. 1990లో వడ్డీ వీరభద్రరావు పోలవరం ప్రాజెక్టు కట్టాలని ఉద్యమం చేశారని తెలిపారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు అంకురార్పణం చేశారని అన్నారు. 2005లో ఆయన ప్రాజెక్టును కాంట్రాక్టర్లకు ముందుగా నగదు చెల్లించి పనులు మొదలుపెట్టే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. 2014లో రాష్ట్రం విడిపోవడంతో కాలువల నిర్మాణ సంస్థలకు అప్పగించారని తెలిపారు. ప్రాజెక్టు ఇసుక పొరలపై నిర్మాణం చేపట్టారని తెలిపారు. 30 క్యూసెక్కుల నీరు నెలలు చేసే సామర్థ్యంతో అంచనా వేస్తే దానిని 50 లక్షల క్యూసెక్కుల నీరు నిలువ శేష సామర్థ్యంతో నిర్మాణం చేపట్టారని అన్నారు. ఇంత కష్టతరమైన డ్యామ్ నిర్మాణానికి డబుల్ డయాఫ్రమ్ వాల్ నిర్మించాలి ఖర్చు మిగుల్చుకోవడం కోసం ఒక్కటే డయాఫ్రమ్ వాల్ నిర్మించారని ఇప్పుడు కొట్టుకుపోయిందన్నారు.

# తిరుమల సమాచారం

## 16న ఆణివార ఆస్థానం

### - 8న విఐపి బ్రేక్ సిఫార్సులు తీసుకోరు
### - 9న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



**తిరుమల, జులై 4 ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు అనాధరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. రానున్న మంగళవారం ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు పరమపవిత్రంగా, ఒక యజ్ఞంలా నిర్వహిస్తారు. ఆలయంలోపల ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహ ద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఏడాదిలో నాలుగుదఫాలుగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి ముందు మంగళవారాలు ఆలయ శుద్ధి జరుగుతుంది. 16న ఆణివార ఆస్థానం వేడుకలు ఆలయంలో బంగారు వాకిలిలో నిర్వహిస్తారు. 9వతేదీ అష్టదళ పాద పద్మారాధన సేవరద్దుచేశారు.

## ప్రజలకు పారదర్శకపాలన అందిస్తా

### - శ్రీవారి ఆలయంలో తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కలగడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను, సంక్షేమాన్ని ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ప్రజలకు, అధికారులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. వినూత్న రీతిలో పాలన సాగించి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రభుత్వం అమలుచేసే ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించేలా అదికారులతో సమన్వయంగా పనిచేస్తానన్నారు. తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం ఉదయం తిరుమలకు



చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల పుణ్యక్షేత్రం

తిరుపతి యాత్రా స్థలంలో మరింత బాధ్యతగా పనిచేస్తానన్నారు.

## స్వామివారి చెంత ఇఒగా పనిచేసే భాగ్యం కలగలేదు

### - తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు శ్రీనివాసరాజు



**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవుడిపట్ల భక్తివిశ్వాసాలు... భక్తులకుతనవంతూగాసంతృప్తికర సేవలందించిన అనుభవం ఉందని, మరోసారి పుణ్యక్షేత్రం తిరుమలలో టిటిడిలో ఇఒగా పనిచేసే అవకాశం వస్తుందని భావించానని తెలంగాణా ప్రభుత్వ సలహాదారుడు కెఎస్ శ్రీనివాసరాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే స్వామివారి చెంత ఇఒగా పనిచేసే అవకాశం రాకపోవడం తనకు ఆ భాగ్యం లేకపోవడమే కారణంగా భావిస్తున్నానన్నారు. శ్రీవారి భక్తుల పట్ల ప్రేమానురాగాలతో సేవలందించినపుడే స్వామివారికి కూడా తాము కృతజ్ఞులుగా ఉంటామన్నారు. భక్తుల్లోనే భగవంతుని చూడాలన్నారు. ఆత్మసంతృప్తితో సేవలందించినవారమవుతామన్నారు. తాను కొందరి వాడిగా కొందరు అపోహలు కల్పిస్తున్నారని, అది తప్పు అని తాను అందరివాడిననే ప్రజలు కూడా నమ్ముతారన్నారు. అపోహలు ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. తెలంగాణా ప్రభుత్వసలహాదారుడుగా నియమితులైన సీనియర్ ఐఎఎస్ అధికారి కెఎస్ శ్రీనివాసరాజు కుటుంబంతో కలసి గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### - తిరుమలలో ప్రముఖులు





**తిరుమల, జులై 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌బాబు, శ్రీజడైరీ అడిషన్ సెక్రటరీ వర్షజోషి సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హైకోర్టులో జిపి, ఎజిపిల నియామకం

### జిఒలు జారీ చేసిన న్యాయశాఖ కార్యదర్శి

**విజయవాడ, జూలై 4, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు ఆరుగురు ప్రభుత్వ న్యాయవాదులు, 14 మంది సహాయ ప్రభుత్వ న్యాయవాదులు నియమితులయ్యారు. వీరి నియామకానికి సంబంధించి న్యాయశాఖ కార్యదర్శి వి.సునీత బుధవారం వేర్వేరుగా జీఓలు జారీ చేశారు. జీపీలుగా నియమితులైన వారిలో న్యాయవాదులు గుజ్జర్లపూడి రాజు, జె.దిలీప్‌కుమార్, నాగూరు నాగరాజు, యెలిశెట్టి సోమరాజు, కేఎం కృష్ణారెడ్డి, పొన్నూరు వెంకట సాయి కృష్ణ ఉన్నారు. జి. ప్రశాంఇ కజులూరి ప్రియాంక లక్ష్మి, పొట్లూరి సుదీప్తి పెనుమాక అజయ్‌బాబు, సీవని సతీష్‌కుమార్, చిన్నాల ప్రవీణ్, ఎస్.శరత్‌కుమార్, గడికోట దివ్యతేజ, ఎ సాయిరోహిత్, కొల్లూరి అర్జున్‌చౌదరి ఏజీపీలుగా నియమితులయ్యారు. వీరు బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుంచి మూడేళ్ల ఈ పోస్టుల్లో కొనసాగుతారు.

ఇటీవల ఎస్‌జీపీలుగా నియమితులైన ఇద్దరితో పాటు తాజాగా ఆరుగురు జీపీలను ప్రభుత్వం నియమించింది. ఈ ఎనిమిది మందిలో ముగ్గురు బీసీలు, ఒక్కొక్కరి చొప్పున ఎస్సీ, కాపు, రెడ్డి, బ్రహ్మణ, కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. మరోవైపు ఏజీపీలుగా నియమితులైన 14 మందిలో ఎస్సీ, బీసీ, మైనారిటీలకు చెందిన వారు 8 మంది ఉన్నారు.

వార్త

స్వార్థం కోసం జీవించే వ్యక్తి, తన మరణం ద్వారా ప్రపంచానికి లాభాన్ని చేకూరుస్తాడు.

-టెర్టుల్లియన్

# మంచం పట్టిన గిరిజనం!


గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నామని, యేటా దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరోకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైద్య సదుపాయాల మాట అటుంచి కడుపు నిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులకు కంటి చూపు మందగించి క్రమేణా అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన వేలాది మంది బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారుతున్నారనే సమాచారం ఆందోళన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది రూపాయల నిధుల్లో నాలుగో వంతు కూడా వారికి చేరడం లేదనేది పాలక పెద్దలకు తెలియందికాదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా వారికోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలు (ఐటిడిఎ)లు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు కనీసం ఈనాటి వరకు చూడనివారు ఎందరో ఉన్నారు. గిరిజన అభ్యుదయం, సంక్షేమం అంటూ వేదికలెక్కి ఎన్నిఉపన్యాసాలిచ్చినా, ఓట్లకోసం పాకులాడుతున్నారే తప్ప వాస్తవంగా గిరిజనులకు కనీస సదుపాయం కల్పించడంలో చిత్తశుద్ధి చూపలేకపోతున్నారు. మిగిలిన వాటి మాట ఎలాఉన్నా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల మలేరియా, డెంగ్యూ, వంటి వ్యాధులు విజృంభించడం వందలాది మంది అసువులు బాయడం యేటా సర్వసాధారణమైంది. అంతేకాదు ఎప్పటికప్పుడు రకరకాల కొత్త జబ్బులు కూడా గిరిజన గ్రామాలపై దాడి చేస్తున్నాయి. మొన్న ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా రక్కసి కూడా గిరిజన ప్రాంతాల్లో తన ప్రతాపాన్ని చూపింది. ఈ యేడాది కూడా రకరకాల విషజ్వరాలతో గిరిజన ప్రాంతాలు విలవిల్లాడుతున్నాయి. గిరిజనులు ఎన్ని ఇక్కట్లుపడుతున్నా రాజకీయాల అవసరాల కోసమే తపన పడుతున్నారు తప్ప త్రికరణశుద్ధిగా వారి అభ్యున్నతికి ప్రయత్నాలు చేయడం లేదనేది అందరికీ తెలిసిందే. ప్రతిపక్షంలోఉన్న నాయకులు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వారిని కలుసుకొని పరామర్శించడం, అలాగే అధికారంలో ఉన్నవారు అంతగా పట్టించుకోవడం పరిపాటిగా మారిపోయింది. గతంలో గిరిజన ప్రాంతాల్లో ప్రజ్వరిల్లిన విషజ్వరాలకు బలైన గిరిపుత్రుల గురించి మీడియా ఎన్నోసార్లు ఎలుగెత్తిచాటాయి. అవన్నీ అభూత కల్పనలేనని మీడియాపైనే ఆనాటి పాలకులు విమర్శలు గుప్పించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్ననేతలు చేసిన హడావుడి అంతాఇంతా కాదు. తాము అధికారంలోకి వచ్చి గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని హామీలిచ్చారు. అధికారంలోకి రాగానే పాతనేతలు పాత పాటలే పాడుతున్నారు. ఇతర విషయాలు ఎలా వున్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం ఏ మాత్రం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలోప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం వారికి కేటాయించిన నిధులువారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారు. గతంలో గిరిజనులకు కేటాయించిన నిధులు గిరిజనేతరులకు తరలిస్తున్నారనే ఆరోపణలు రావడం, అందులో కొంతమేరకు నిజం ఉండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో సాంఘిక సంక్షేమశాఖ నుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావ్‌ను తొలి సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హేమండార్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు నడుం బిగించారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించడం ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను పెద్దఎత్తున నియమించారు. కానీ వారిని అక్కడికి పంపడంలో నేటికీ అంతగా సఫలీకృతంకాలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందుల్లో అధికశాతం నాసిరకం ఉండడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యంవైపు మొగ్గుచూపుతున్నారు. ఇప్పటికీ పసర్లతో వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడమే కాదు కొన్నిసార్లు ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చుకుంటున్నారు. దేశవ్యాప్తంగా కూడా పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. 2011 లెక్కల ప్రకారం దేశంలో పదకొండు కోట్ల మంది గిరిజనులున్నారు. గిరిజన ప్రాంతాల్లో మలేరియా నియంత్రణ, పోషకాహారలోపం, శిశుమరణాలు, మానసిక ఆరోగ్యసమస్యలు, కుటుంబ నియంత్రణ వ్యసనాలు, ఆరోగ్యంపై అవగాహన పెంపు వంటివాటిపై అభయబంగ్ కమిటీ చేసిన సిఫారసులను అమలుకు ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి.

> లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

> మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మన కున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించు కోరాదు.



ఫిలప్ మాసింగర్

## ప్రజావాక్కు



### విషాదానికి బాధ్యులెవరు?

**యూపిలో** జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా అమాయక ప్రజలు మృతి చెందడం విచారకరం. దీనికి బాధ్యత ఎవరిది?అటువంటి సభలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఆ సదరు బాబా జరిగిన ఘోరానికి బాధ్యత వహిస్తారా?పోయిన ప్రాణాలను తిరిగిఇవ్వగలరా? ప్రజల విశ్వాసాలపై నమ్మకాలపై ఉన్న ప్రేమ వారి ప్రాణాలపై లేదా? వారికి కనీస సదుపాయాలు లేకుండా ఇష్టానుసారంగా, వేలాదిమంది భక్తులను ఎలా రప్పించారు. ఇకనైనాఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి. ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాలి. సభలకు తగిన వసతులు కల్పించి ఆపై ప్రవచనాలు చెప్పాలి. ఇటువంటి దురదృష్ట సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### మత్స్యరాశులకు ముప్పు

**సముద్రవ్యర్థాలు** మత్స్యరాశులకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు, బోటు ఆపరేటర్లు తమ వెంట తీసుకెళ్లే ప్లాస్టిక్ వ్యర్థాలు, తెగిన వలలను సముద్రజలాల్లోనే పడేస్తున్నారు. నీటిపై తేలియాడేపాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు, వలలు ముక్కలు సముద్ర జీవులకు శాపంగా మారుతున్నాయి. తెగిన వలల్లో చిక్కుకొని తాబేళ్లు, పీతలు, చేపలువంటి జీవరాశులు మృత్యువాతపడుతున్నాయి. సముద్ర వ్యర్థాల కారణంగా మత్స్య సంపద ఐదుశాతం మేర తగ్గే అవకాశం ఉంది. సముద్ర తీర ప్రాంతానికి కొట్టుక పర్యాటకులు సముద్ర కాలుష్య నివారణకు బాధ్యతగా వ్యవహరించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆగిపోయిన పింఛన్ల మాటేమిటి?

**ఆంధ్రప్రదేశ్‌లో** ఏడువేల పింఛను ఇవ్వడం అపూర్వం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున చేయలేదు. ప్రభుత్వంఅర్హులైన అందరికీ పింఛన్‌అందిస్తోంది. బాగానే ఉంది. మరి పింఛన్ అర్హత ఉండి గతంలో కొన్ని నెలల పాటు తీసుకోకపోయిన వారిపింఛన్ ఆగిపోయింది. అటువంటి వారికి ఏ నిబంధన లేకుండా పునరుద్ధరించాలి. చాలామంది అనారోగ్యంతో, లేకపోతే ఊర్లో ఉండకపోవడంతో వారి పింఛన్లు బ్లాక్ అయ్యాయి. పింఛన్ ఐడి ఉన్న వాళ్లను అర్హులుగా చేయాలి.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### కొత్త చట్టాలతో న్యాయం జరిగేనా?

**కొత్త చట్టాలతో** న్యాయం జరిగేనా అనేది మంచి అనుమానం రేకెత్తించింది. బ్రిటిష్‌కాలం నాటిచట్టాలు మార్చి స్వదేశీ చట్టాలతో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పు తెచ్చింది. ఇవి ఎంతవరకు ప్రజలకు న్యాయం చేస్తాయో ముందు ముందు తెలుస్తుంది. కానీ వైద్య వృత్తిలో ఉన్న వైద్యులకు మాత్రం ఆ చట్టంమెడమీద కత్తిలాగ ఉంది. సమాజంలో జరిగే నేర హత్యలకు, డాక్టర్ చికిత్ససమయంలో జరిగిన మరణాలకు ఎలాంటి బేధం ఈ కొత్త చట్టంలో లేదు. అది కూడా హత్యలాగ చట్టం చూస్తుంది. కానీ శిక్ష వేరు. ఏ వైద్యుడు అయినా రోగి రోగాన్ని నయం చేయడానికి ప్రయత్నించి ప్రాణం నిలబెడతాడు. ఈ సేవలోఎంతప్రయత్నం చేసినప్పటికీ అనుకోకుండా వివిధ కారణాలవల్ల మరణం సంభవిస్తే అది హత్య ఎలావుతుంది?ఒకవేళ ఏదైనా నిర్లక్ష్యం ఫిర్యాదు ఉంటే ఒక నిపుణుల కమిటీ ఏర్పరచి వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవచ్చు. కానీ హత్యగా పరిగణించవద్దు. కానీ ఈ విషయం కొత్త చట్టంలో లేదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరివీధి, నల్గొండ

### ధరలు తగ్గించాలి

**నిత్యావసర** సరుకుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. ఒకపక్క ఇంటిఅద్దెలు, మరోపక్క పిల్లల చదువులు, ఇంకోపక్క అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఇక గ్రామాల్లో ఉపాధి లేక నగరాలకు వలసొచ్చిన వేతనజీవులు అధికధరలతో పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో రేషన్ దుకాణాల్లో కొన్నిసరుకులు అందచేసే వారు కాగా, గత కొన్ని నెలలుగా కేవలం బియ్యంమాత్రమే ఇస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర సరుకుల ధరలను తగ్గించేందుకు కృషి చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అవగాహన కల్పించాలి

**మనిషి** ఎవరైనా జీవిత కాలంలో కలిగితే ధనం లేక సేవను దానంచేయగలరు. లేదామరణాంతరం దేహంలోఏదైనా భాగం, లేదా పూర్తి దేహం దానం చేయడం ఒక అపూర్వ త్యాగం. ప్రమాదాల్లో అవయవాలు దెబ్బతిన్నవారికి వేరొకరి అవయవం ద్వారా జీవించడం వైద్యుల ప్రతిభ, దానంచేసిన వ్యక్తి గొప్పతనం. సరైన సమయంలో దొరక్క ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. రోగి బంధువులకు అవగాహన కలిగించడం, అవసరాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించడం సామాజిక బాధ్యత.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ముఖ్యమంత్రుల సమావేశం శుభసూచకమే

**భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కితెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

చాలా రోజుల తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జులై 6వ తారీఖున కలవడానికి నిర్ణయించుకోవడం తెలుగు ప్రజలకు మంచి పరిణామంగా భావించక తప్పదు. రెండు తెలుగు రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా మానసికంగా తెలుగువారు కలిసి ఉన్నట్లే లెక్క. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయంగా ఒకప్పుడు బాగా కలిసివున్న వారే! ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు వారిద్దరిదీ గురుశిష్య సంబంధం అని చాలా మంది ప్రస్తావిస్తున్నా, రాజకీయంగా తెలుగుదేశం పార్టీ నుంచి రేవంత్‌రెడ్డి విడిపోయిన తర్వాత తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని తెలంగాణలో సంపాదించుకున్నారు. చంద్రబాబుకు దీటుగా ముఖ్యమంత్రి స్థానంలోకి తెలంగాణలో ఎదిగిన రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన ప్రణాళికతో ముఖ్యమంత్రిని కావాలనే ఏకైక లక్ష్యంతో అలుపెరుగని వీరుడిగా ఆ స్థానాన్ని దక్కించుకోగలిగారు. ఇప్పుడిప్పుడే ఢక్కామొక్కీలను చవిచూస్తున్న యువ నాయకుడు ఎందరో పెద్ద పెద్ద నాయకులకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్‌లో ప్రవేశించి అతి తక్కువ సమయంలోనే గుర్తింపు తెచ్చుకొని, సీనియర్ నాయకులు అసూయపడే విధంగా ముఖ్యమంత్రి స్థానాన్ని పొందటం అద్భుతం అని చెప్పుకోకతప్పదు. ముఖ్యమంత్రిగా పట్టువిడుపులతో పాటు వినయం, స్నేహం, రాజకీయ చతురత అవసరమొస్తే వెరపులేని తెంపరితనం ప్రదర్శిస్తున్న రేవంత్‌రెడ్డి తెలంగాణా కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఎదురులేని నాయకుడిగానే స్థానం సంపాదించుకున్న మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు జయాపజయాలు, విజయాలతోపాటు అవమానాలు ఎదుర్కొన్న అసాధారణ రాజకీయ నాయకుడు చంద్రబాబు. రాజకీయంగా 'ఫినిష్' అనుకున్నప్పుడే 'ఫినిక్స్'లా అందరూ ఆశ్చర్యపడే రీతిలో లేవగలిగే నిజమైన రాజకీయ దురంధరుడు! చంద్రబాబు తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కావటం శుభపరిణామంగా తెలుగువారి అభ్యున్నతిని కోరేవారు భావిస్తున్నారు. జులై ఆరున వారిద్దరూ కలిసినప్పుడు చర్చకు వచ్చే విషయాలు చాలా ఉన్నాయి. చాలా సంవత్సరాలు అంటే విడిపోయిన తర్వాత పదేళ్ల నుంచి కొరుకుడు పడని, పరిష్కరించబడని సమస్యలుగానే ఉన్నాయి. మొదటిది ఆస్తులు-అప్పుల పంపకం. విడిపోయినప్పుడు కుటుంబ సభ్యుల మధ్య వచ్చే సమస్యలాంటిదే రాష్ట్రాలు విడిపోయినప్పుడు ఈ సమస్య వచ్చిపడింది. షెడ్యూల్ తొమ్మిది, పదిలో సంస్థల పంపకం ముఖ్య సమస్యగా మారింది. షెడ్యూల్ తొమ్మిది కింద 91, షెడ్యూల్ పది కింద 142 సంస్థలను పంచుకోవాలి. (ఎ.పి రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం) ఇవికాక 12 మరికొన్ని సంస్థ



లు ఈ యాక్ట్‌లో పేర్కొనబడనవి కూడా ఉన్నాయి పంపకాలకు సుమారు 1.42 లక్షల కోట్లు విలువైన సంస్థలుగా ఎపి ప్రభుత్వం విలువకట్టింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఇది కేవలం 'నోషనల్ విలువ మాత్రమే' అసలైన విలువ తక్కువని చెబుతున్నది. ఈ సందర్భంగా వేసిన షీలాబేడీ కమిటీ 91 సంస్థలలో 89 సంస్థల పంపకాల విషయంలో కొన్ని ప్రతిపాదనలు సమర్పించింది. కానీ వాటి విషయంలో రెండు రాష్ట్రాలూ ఒక నిర్ణయానికి రాలేకపోయినాయి. ఎపి ప్రభుత్వం ఆమె సూచనలను తు.చ తప్పకుండా ఒప్పుకోవాలని చెబుతుంటే రీఆర్గనైజేషన్ యాక్ట్‌కు విరుద్ధంగా ఆ సూచనలు ఉన్నాయని అందుకు ఒప్పుకోము అని తెలంగాణా ప్రభుత్వం చెబుతున్నది. పవర్ బకాయిల విషయంలో కూడా రెండు ప్రభుత్వాలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. ఎవరు ఎంత చెల్లించాలన్న విషయంలో మల్లగుల్లాలు పడుతూనే ఉన్నాయి. కేంద్రహోంమంత్రిత్వ శాఖ ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం 6,740 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది. కృష్ణా, గోదావరి నదుల జలాలను పంచుకోవటంలో కొంత భేదాభిప్రాయాలున్నా, ఇరుపక్షాలు కొన్ని విషయాల్లో ఈ సందర్భంగా ఒడంబడికలు తమంతట తామే చేసుకున్నాయి. ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ బైఫర్కేషన్ విషయంలో కేంద్ర హోం మినిస్ట్రీ సమస్యను పరిష్కరించగలిగింది. 12.5 లక్షల ఉద్యోగస్తులను పంచుకోవడం, కమల్‌నాథన్ కమిటీ సూచనల మేరకు జరిగింది. కొద్దిమంది ఉద్యోగస్తుల పంపకం మాత్రమే మిగిలి ఉంది. ఇద్దరు ముఖ్యమంత్రుల మీటింగ్ మంచి వాతావరణంలో జరిగే అవకాశం ఉన్నప్పటికినీ, వారు కలవబోయే ముందు పూర్వ తెలంగాణ మంత్రి హరీష్‌రావు ఒక ప్రధాన విషయాన్ని వారి ముందుఉంచారు. ఏడు మండలాలు, లోయర్ సీలేరు, విభజన చేసినప్పుడు కలిపినవి తిరిగి రేవంత్‌రెడ్డి వెనక్కి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏడు మండలాలు (తెలంగాణకు చెందినవి) 460 ఎమ్‌డబ్ల్యు లోయర్ సీలేరు హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు మే 29, 2014లో ఆర్డినెన్సు ద్వారా ఎపిలో కలపటం జరిగింది. అప్పట్లోనే సియం ఎలక్ట్ చంద్రశేఖర్‌రావు గట్టిగా ఈ చర్యను వ్యతిరేకించారని, తెలంగాణకు నష్టం జరిగే రీతిలో ఆర్డినెన్సు తేవటం వల్ల మే30 నాడే తెలంగాణ బంద్‌కు పిలుపు ఇచ్చి తమ వ్యతిరేకతను వెల్లడించారని హరీష్‌రావు పత్రికలవారికి చెప్పటం జరిగింది. ఎన్‌డియే కూటమిలో టిడిపి భాగస్వామి కాబట్టి ఎపి ముఖ్యమంత్రి ఆవిధంగా కేంద్రాన్ని ఒప్పించి తెలంగాణకు మేలు చేకూర్చాలని కూడా ఆయనమీడియా సమక్షంలో కోరారు. భద్రాచలం టీన్ గార్బేజ్ వేయడానికి కూడా స్థలం లేని విధంగా ఆ చుట్టుపక్కల గ్రామాలు ఉన్న మండలాలు తీసుకున్నారని అందువల్ల ఆ సమస్య ఈ ముఖ్యమంత్రుల సమావేశంలో పరిష్కరింపబడాలని వారి బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు. ఎప్పుడో పదేళ్ల కిందట కేంద్రం పరిష్కరించిన సమస్య (ఏడు మండలాలు కలపడం పోలవరం ప్రాజెక్టుతో ముడిపడి ఉంది) ఇప్పుడు ఏ విధంగా తిరగదోడటం జరుగుతుందో అంతుచిక్కటం లేదు. ఏది ఏమైనప్పటికిని ఇరు పక్షాల ముఖ్యమంత్రులు చర్చలద్వారా అప్పులు, ఆస్తుల పంపకాలతోబాటు జలాల పంపిణీని ఒక కొలిక్కి తెస్తే రెండు రాష్ట్రాలకు మంచి జరిగినట్లవుతుంది. ఏ విధంగా ఇద్దరు నాయకులు ఈ విషయంలో ముందడుగు వేస్తారో వేచి చూడక తప్పదు. ●

# సూడాన్‌లో కరవుకు బాధ్యులెవరు?

డి.జె.మోహనరావు

తిండానికి తిండి దొరకక చెట్ల ఆకులను తింటున్న మనుషులు. సూడాన్ దేశంలో ప్రస్తుతం వాస్తవ పరిస్థితికి నిదర్శనం. దీనికి కారణం ఇద్దరు వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరు సూడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్‌ఫత్తా బుర్హాన్ కాగా, మరొకరు ర్యాపిడ్‌సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్యపోరు ఏప్రిల్ 2023లో పెద్దఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమయింది. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత పధ్నాలుగు నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతోపాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది. వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డుస్థాయిలో పెరిగింది. ఊహాతీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్రస్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజు లక్షలాది నప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లు ఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలు పండించగల ప్రజల సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది. దక్షిణ సూడాన్‌లో అవసరాలుఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావంచూపింది. సూడాన్ 'బ్రెడ్ బాస్కెట్', అల్‌జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడం వలన ఐదులక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. గత సంవత్సరంలో చాద్‌కు వచ్చిన ఆరు లక్షలతో కలుపుకొని చాలా మంది ప్రజలు సూడాన్ నుండి పొరుగు దేశాలకు పారిపోయారు. ఇప్పుడు సూడాన్ పొరుగు దేశాలు పెరుగుతున్న శరణార్థుల సంక్షోభం, సరిహద్దుల్లో సంఘర్షణల ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఏయే దేశాలలో మానవతా సంక్షోభాలు ఎక్కువగా ఎదుర్కొనే అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ ఎమర్జెన్సీ వాచ్ లిస్టులో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం, ఆర్థిక సంక్షోభం, ఆరోగ్యసంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. సూడాన్ సంఘర్షణకు ముందే దీర్ఘకాలిక రాజకీయ అస్థిరత, ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా 1.58 కోట్ల మందికి మానవతాసహాయం అవసరమైంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్యసూడాన్ జనాభాలో (2.50 కోట్ల) సగానికిపైగా అవసరంలో ఉన్నారు. ఏప్రిల్ 2023నుండి జరిగిన క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమఇళ్లను వదిలిపారిపోయేలా చేసింది. జూన్ 2024 నాటికి స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య దాదాపు 1.2 కోట్లకు చేరుకుంది. సంఘర్షణ చెలరేగడానికి ముందే విపరీతమైన వాతావరణ షాక్‌లు, సామాజిక, రాజకీయ అశాంతి, పేదరికం, ఆకలి, పెరుగుతున్న ఆహార ధరల కారణంగా సూడాన్ ఇప్పటికే మానవతా సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ క్లాసిఫికేషన్ గణాంకాల ప్రకారం సూడాన్‌లో 1.64 కోట్ల మంది పిల్లలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. వీరిసంఖ్య గత ఆరు నెలల్లో రెట్టింపు అయింది. దాదాపు 75 శాతం మంది పిల్లలు ఇప్పుడు రోజువారీ ఆకలితో అలమటిస్తున్నారు. పిల్లల్లో పోషకాహార లోపం ఎక్కువగా ఉంది. సుమారు 25 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. సేవ్ ది చిల్డ్రన్ అంచనా ప్రకారం ఇది డిసెంబర్‌లో 83.36 లక్షల నుండి 1.635 కోట్ల మంది పిల్లలకు పెరిగింది. తగినంత ఆహారం లేకపోవడం పోషకాహార లోపానికి దారితీస్తుంది. ఇది పిల్లల ఆరోగ్యం అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపించడమే కాకుండా కొన్ని పరిస్థితుల్లో చావుకు కూడా కారణం కావచ్చు. సూడాన్ దేశవ్యాప్తంగా గ్రేటర్ డార్ఫర్, సౌత్ నార్త్ కోర్డోఫాన్, బ్లూనైల్, అల్జాజిరా, ఖార్టూమ్‌లతోసహా పది ప్రాంతాలలో 7.55 లక్షల ప్రజలు ఐదవ దశ విపత్తు పరిస్థితుల్లో ఉన్నారని ఐపిసి చెప్తుంది. ఈ పధ్నాలుగు ప్రాంతాలలో నివాసితులు, యుద్ధబాధితులు, శరణార్థులను కరవు ప్రమాదం బెదిరిస్తుంది. వీరిలో 3.55 లక్షల మంది పిల్లలు ఉంటారని సేవ్ ది చిల్డ్రన్ అంచనా వేసింది. సూడాన్లో కరవు నివారణకు అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో ఆహార ధాన్యాలు, నిత్యావసరాలు, పిల్లలకు కావలసిన పాల ప్యాకెట్లు, పోషకాహార పదార్థాలు అందచేయాలి. ●

# విద్యార్థుల్లో లోపిస్తున్న అభ్యసన సామర్థ్యాలు



వాసిలి సురేష్

ఇటీవల కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన 'న్యాస్' సర్వేలోని వివరాలను వెల్లడించింది. ఈసర్వే ద్వారా దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యార్థుల్లో ప్రమాణాలు లేవని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాథమిక విద్యలో ప్రగతి లోపించినట్లు తెలుస్తోంది. విద్యార్థులు ఐదో తరగతికి వచ్చినా సరిగ్గా చదవలేని, రాయలేని స్థితిలో ఉన్నారని వెల్లడయింది. గణితంలోఅయితే విద్యార్థులు మరీ వెనుకబడిపోతున్నారని కూడా తెలుస్తోంది. రెండేళ్ల కిందట ఏర్పరుచుకున్న లక్ష్యాల సాధనలో ఎటువంటి మార్పు కన్పించలేదు. విద్యార్థుల విద్యాప్రమాణాలు లోపించడానికి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరతే అని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యలో విద్యార్థుల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. అన్ని రాష్ట్రాల్లో ఈ లోపం కనిపిస్తోందని దీన్ని అధిగమించేందుకు కసరత్తు అవసరమని తెలిపింది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. 2026నాటికి దశలవారీగా ప్రమాణాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చిన రాష్ట్రాలు, ఆ దిశగా అడుగులు వేయలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్రం ప్రతీ రెండేళ్లకోసారి నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్)ను నిర్వహించి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల ప్రమాణాలను పరిశీలిస్తుంది. అలా తాజాగా చేపట్టిన సర్వేలో తేలిన అంశాలను వెల్లడించింది. విద్యార్థుల్లో కనీస అభ్యసన స్థాయిలు కూడా ఉండటం లేదు. ప్రతి విద్యార్థికి ఐదో తరగతికి చేరేసరికి చదవడం, రాయడంతోపాటు సబ్జెక్టుల్లో ప్రాథమిక అవగాహన అవసరం. ఇది తేల్చేందుకు కేంద్ర విద్యాశాఖ సర్వేలో 28 అంశాలపై స్వల్పస్థాయి ప్రశ్నలు ఇచ్చింది. విద్యార్థుల్లో 56-68 శాతం మంది 50 శాతం ప్రశ్నలకే సమాధానం ఇచ్చారు. గణితంలో అయితే 70శాతం మంది విద్యార్థులు30 శాతం ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేకపోయారు. 8వ తరగతి విద్యార్థులు కూడా గణితంలో 37 శాతం ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వలేకపోతున్నట్టు సర్వేలో గుర్తించారు. ప్రాంతీయ భాషల్లో రాయడం, చదవడంలోనూ విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. ఈ కేటగిరిలో కనీసంసగం ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వగలిగినవారు 53 శాతం మంది మాత్రమే. చాలా రాష్ట్రాల్లో 13.85శాతం మంది 8వ తరగతి వచ్చేసరికి బడి మానేస్తున్నారని దీన్ని కనీసం ఆరుశాతానికి తగ్గించాలని రాష్ట్రాలకు కేంద్రం టార్గెట్ పెట్టింది. రెండేళ్ల క్రితం సర్వే చేసిన సమయంలో కేంద్రం అన్ని రాష్ట్రాల విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించింది. కనీసం 50శాతం, ఆపైన ప్రశ్నలకు సరైన సమాధానం రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించింది. ఆ సమయంలో ఆ తర్వాత ఐదేళ్లలో వందశాతం లక్ష్యాన్ని చేరుకుంటామని రాష్ట్రాలు హామీఇచ్చాయి. కానీ ఇప్పటివరకు పెద్దగా మార్పు మొదలైనట్టు కనిపించలేదని కేంద్రం భావిస్తోంది.



ఈ నేపథ్యంలో మరోమారు కొత్త లక్ష్యాలను నిర్దేశించే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. పిల్లల్లో ప్రమాణాలు పెరగకపోవడానికి పాఠశాలల్లో టీచర్ల కొరతే కారణమని అధికారులు అంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో కూడా కరోనా తర్వాత నాణ్యమైన టీచర్లు దొరికే పరిస్థితి లేక సమస్యగా మారిందని విశ్లేషిస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు లోపించడానికి కారణాలు ఏమి ఉండవచ్చు అంటే? గత ప్రభుత్వం కొత్త పాఠ్యపుస్తకాలు, వాటికి అనుగుణంగా ప్రాథమికదశలో వర్క్‌బుక్స్ తీసుకురావడం జరిగింది. దీంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అభ్యాసాలను, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలను చేయించాల్సి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల మీద, విద్యార్థుల మీద భారం అధికమైంది. దీనికితోడు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు, స్థానిక జిల్లాస్థాయి, మండలస్థాయి విద్యాశాఖ అధికారులు స్కూళ్లలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులు పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలు ఎంతవరకు పూర్తిచేశారో పరిశీలించారు. పూర్తి చేయించని ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు, షోకాజ్ నోటీసులు ఇలా ఎన్నోచర్యలు తీసుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో విద్యార్థుల, ఉపాధ్యాయుల పనిఒత్తిడి వైపు నుంచి ఆలోచన చేయలేదు. రాష్ట్రంలో అత్యధికప్రాథమిక పాఠశాలల్లో ఒకరులేదా ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో పూర్తిస్థాయిలో పుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్‌లో అభ్యాసాలు చేయించడం సాధ్యం కాని పని అని అందరికీ తెలిసిందే. కానీ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాల్లోని అంశాలు అర్థమయినా కాకపోయినా యాంత్రికంగా పుస్తకాల, వర్క్‌బుక్స్ అభ్యాసాలను పూర్తి చేసి అధికారుల తనిఖీలనుంచి బయటపడేందుకు శ్రమించాల్సి వచ్చింది. దీంతో విద్యార్థులో నామమాత్రంగా కేవలం పరీక్షలు నిర్వహించి పూర్తిచేశారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోలేకపోయారు. అంతేకాకుండా పాఠ్యపుస్తకాల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో పాఠాలు ఉండటం అదే విధంగా రెండుభాషల్లో పాఠాలకు చెందిన అభ్యాసాలు పూర్తిచేయాల్సి రావడంతో పిల్లలపై అధికఒత్తిడి ఏర్పడింది. అదే విధంగా మూడవ తరగతి నుంచి విద్యార్థులకు టోఫెల్‌లో శిక్షణ దానికి సంబంధించిన పరీక్షలు, లెర్న్ ఏ వర్డ్ పేరుతో ఇంగ్లీషుపదాలు నేర్పించడం వీటన్నింటి వల్ల ప్రాథమిక దశలో పిరియడ్లు, బోధనా సమయం, పనిదినాలు సరిపోలేదు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయ పోస్టులు తీసేయడం జరిగింది. కొత్త డిఎస్సీ కానీ, ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయడం జగరకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులపై అధికఒత్తిడి ఏర్పడింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి తగిన శిక్షణ ఇవ్వడానికి సమయం లేకపోయింది. ఇప్పటికైనా ఉపాధ్యాయులు తాము స్వేచ్ఛగా తమ ఫ్రీస్టైల్‌లో బోధించడానికి, కనసీ అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి స్వేచ్ఛను కలిగించాలి. పనిఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులపై బోధనేతర పనుల ఒత్తిడి తగ్గించాలి. ఉపాధ్యాయులు సిలబస్, పాఠ్యపుస్తకాలతో సంబంధం లేకుండా విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించడానికి అవసరమైనఏర్పాట్లు, చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చూడాలి. ●

# బీహార్‌లో కుప్పకూలిన మరో వంతెన



## పక్షంరోజుల్లో కూలిపోయిన పది వంతెనలు

**రాంచి, జులై 4:** బీహార్‌లో మరో వంతెన కుప్ప కూలింది. సారన్ జిల్లాలో గురువారం గండకినదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. 15 ఏళ్లక్రితం స్థానిక అధికారులు ఈ వంతెనను నిర్మించారు. బనేయపూర్ బ్లాక్‌లో గండకి నదిపై నిర్మించిన ఈ వంతెనతో ఒక్క పక్షంరోజుల్లో పది వంతెనలు బీహార్‌లో కూలిపోయాయి. వరుసవెంబడి ఇలా వంతెనలు కూలిపోవడంపై నిర్మాణంలో ఉన్న నాణ్యతపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ముందురోజే సివాన్ జిల్లాలో రెండు వంతెనలు కూలిపోయాయి. మరుసటిరోజే మళ్లీ మరో వంతెన కూలిపోవడం వెనుక నిర్మాణంలో ఉన్న అవినీతే నని స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. ఇటీవలికాలంలో ఈ వంతెన సమీపంలోనే పూడిక తీతపనులుచేసినట్లు చెపుతున్నారు. అయితే అదొక్కటే కారణం కాదని కూడా తెలుస్తోంది. ముందురోజే సారన జిల్లాలోనే జనతాబజార్‌ప్రాంతంలో ఒకటి, లాహ్లాద్‌పూర్ ప్రాంతంలో మరోటి వంతెనలు కూలిపోయాయి. ఈచిన్న వంతెనలు కూలిపోవడానికి భారీ వర్షాలే కారణం అయి ఉండవచ్చన్న వాదన కూడా అధికారులు,స్థానికులు లేవనెత్తుతున్నారు. సివాన్, సారన్; మధుబని, అరారియా, తూర్పుచంపారన్; కిషన్‌గంజ్ జిల్లాల్లో మొత్తం గడచిన 16 రోజుల్లో పది వంతెనలు కూలిపోయాయి. ఈ సంఘటనలపై డిప్యూటి సిఎం సామ్రాట్‌చౌదరి మాట్లాడుతూ అన్ని పాతవంతెనలను సర్వేచేయాలని ఆదేశించినటు తెలిపారు.

వెంటనే మరమ్మతులు చేయాల్సి నవాటికి చేయాలని కూడా చెప్పామన్నారు. ముఖ్యమంత్రి కూడా సంబంధిత శాఖలను తక్షణమే వాటి నిర్వహణ ప్రణాళికలు అంచేయాలని ఆదేశించారని, వంతెనలతోపాటు కాజ్‌వేలను కూడా చూడాలనిచెప్పారన్నారు. ఈ వంతెనలు కూలిపోవడంపై ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారని నిందితులుగా తేలినవారిపై కఠిన చర్యలు తప్పవని సామ్రాట్ చౌదరి చెప్పారు. గతనెల 18వ తేదీనుంచి చూస్తే 12 వంతెనలు కూలిపోయాయయని ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తోపాటు సమాచారం తెలిసినా కూడా ప్రధానిమోడీ మౌనంగా ఉన్నారని సుపరిపాలన, అవినీతి రహిత పాలన ఎంతవరకూ వచ్చిందని, రాష్ట్రప్రభుత్వంలోని ప్రతిశాఖలోను అవినీతి ఏస్థాయిలో జరుగుతుందో ఈ వంతెనలు స్పష్టంచేస్తున్నాయని ఆర్జేడి నేత తేజస్వియాదవ్ అన్నారు. రోడ్లు భవనాలశాఖ ఇందుకు సంబంధించి నిర్వహణ ప్రణాళికను సిద్ధంచేసిందని, గ్రామీణ రోడ్ల నిర్మాణశాఖ వెంటనే ఈ ప్రణాళికలు అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేసారు.



## టీమిండియాను తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై వివాదం

**న్యూఢిల్లీ,జులై 4:** టి20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాను భారత్ తీసుకువచ్చిన ఎయిరిండియా విమానంపై ఇపుడు వివాదం చెలరేగుతోంది. భీకర తుఫాను కారణంగా బార్బడోస్‌లో చిక్కుకున్న టీమిండియాను ఎయిరిండియా ప్రత్యేక విమానాన్ని పంపించి బిసిసిఐ వారందరినీ స్వదేశానికి తెచినచంది. ఇపుడు ఈవిమానం వివాదంగా మారింది. ఈ సర్వీసు కేవలంప్రయాణీకులకోసం కేటాయించినదని దాన్ని రద్దుచేసి బార్బడోస్‌కు పంపించినట్లు పలు వార్తలు వచ్చాయి. దీనితోప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తేలింది. అయితే విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోనికి తీసుకుని నివేదిక ఇవ్వాలని ఎయిర్‌ఇండియాకు ఆదేశాలు జారీచేసింది. దీనిపై ఎయిరిండియా అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్లప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందుగానే వారికి తెలిపామన్నారు. అయినాకూడా కొందరు నెవార్క్‌కు వచ్చారని, వారిని న్యూయార్క్‌కు బస్సు లో తీసుకెళ్లామన్నారు. అక్కడినుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేసామన్నారు.



## పవిత్రాగౌడను నా భర్త పెళ్లి చేసుకోలేదు

### పోలీసులకు దర్శన్ భార్యలేఖ!

**బెంగళూరు, జులై 4 :** పవిత్ర గౌడను తన భర్త దర్శన్ పెళ్లి చేసుకోలేదని నటుడి భార్య వెల్లడించారు. ఈ మేరకు బెంగళూరు పోలీసు కమిషనర్‌కు ఆమె లేఖ రాసారు. తన అభిమాని రేణుకాస్వామి హత్యకేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్, అతడి స్నేహితురాలు పవిత్ర గౌడ ప్రస్తుతం పోలీసు కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, విచారణ క్రమంలో పోలీసులు వీరిద్దరిని దంపతులుగా పేర్కొనడం దర్శన్ భార్య విజయలక్ష్మి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె నటుడి భార్య కాదంటూ పోలీసు కమిషనర్ బి. దయానందకు తాజగా లేఖరాశారు. 'ఇటీవల మీడియా సమావేశంలో పవిత్ర.. దర్శన్ భార్య అంటూ మీరు తప్పుగా ప్రకటన చేశారు. ఆ తర్వాత కర్ణాటక హోంమంత్రి కడా ఇదే మాటఅన్నారు.. విజయలక్ష్మి వివాహమైనప్పటికీ కొంతకాలంగా కన్నడ నటి పవిత్రతో సన్నిహితంగా ఉంటు న్నాడు. ఈ క్రమంలోనే తమ బంధానికి పదేళ్లు అంటూ ఇటీవల నటి ఓ వీడియో పోస్ట్ చేసింది. దీంతో వీరి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఈ సంబంధం వల్ల విజయలక్ష్మికి అన్యాయం జరుగుతుందని బాధపడిన దర్శన్ అభిమాని రేణుకాస్వామి .. పవిత్ర అశ్లీల సందేశాలు, అసభ్యహెచ్చరికలు చేశాడని పోలీసులు గుర్తించారు. అదే అతడి హత్యకు దారి తీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు.ఈ కేసులు వీరిద్దరితోపాటు మరో 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వీరంతా కస్టడీలో ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టయిన కన్నడ నటుడు దర్శన్ , నటి పవిత్రగౌడ సహా పలువురు నిందితలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.

# ఆచూకీ లేని బోలేబాబా



## కమిటీ ప్రధాన సేవకుడు, మరో ఆరుగురు అరెస్టు

### ఆచూకీ చెప్పినవారికి లక్ష రూపాయలు రివార్డు

**హత్రాస్(యుపి),జులై 4:** హత్రాస్ తొక్కిసలాట కేసులోపోలీసులు దర్యాప్తు ముమ్మరంచేసారు. సంఘటనకు ప్రధాన బాధ్యుడుగా చెపుతున్న బోలేబాబా ఇప్పటికీ పరారీలోనే ఉన్నారు. ఇప్పటివరకూ నిర్వహణ కమిటీతో సంబంధాలున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టుచేసారు. ప్రధాన నిర్వాహకుడిని పట్టుకునేందుకు లక్ష రూపాయలు రివార్డునుప్రకటించామని ఆలిగఢ్ ఐజి శలభ్‌మాథుర్ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టుచేసేందుకు ఎస్ఒజి బృందాలను నియమించామన్నారు. అలాగే సంఘటనా స్థలంలో లభించినాధారాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాబా పాదధూళి తీసుకుంటే కష్టాలు తొలగిపోతాయని అరెస్టు అయిన వ్యక్తులు తెలిపినట్లు ఐజి చెప్పారు. అరెస్టు అయిన వ్యక్తులంతా సేవలకు పనిచేస్తున్నట్లు తెలిపారని, కమిటీకి అధ్యక్షుడు,సభ్యులు ఉన్నారన్నారు. అవసరమైతే బాబాను కూడా ప్రశ్నిస్తామని చెప్పారు.ఇప్పటివరకూ 121 మంది మృతిచెందారని మృతుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియసైతం పూర్తయిందన్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు తెలిపారు.

ప్రధాన నిందితుడు మధుకర్‌ను పట్టుకునేందుకు లక్ష రివార్డుప్రకటించామని, త్వరలోనే నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేయబోతున్నట్లు చెప్పారు. ఈఘటనలో కుట్రజరిగిందా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేస్తామన్నారు. ప్రజలు ఒకేసారి గుంపుగారాగా నిర్వాహకులు అడ్డుకున్నారని, ఆ తర్వాత ఒకేసారి బయటకు రావడంతో ప్రమాదం జరిగిందన్నారు. మహిళలు పిల్లలు ఒకరిపై ఒకరు పడిపోయారన్నారు. భోలేబాబా నేరచరిత్రకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఐ.జి వెల్లడించారు. అయితే సత్సంగ్‌కు ఆయనపేరుతో అనుమతి తీసుకోలేదని స్పష్టంచేసారు. అయితే భోలేబాబాపేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చామని, ఆయన ఆచూకీ తెలియలేదని, ఆయన్నుకూడా ప్రశ్నించాలని, సూరజ్‌పాల్ అలియాస్ బోలేబాబాను విచారిస్తామని అన్నారు.

సేవాదార్ వేద్‌ప్రకాశ్ మధుకర్ పేరిట అనుమతి తీసుకున్నారని, నిర్వాహక కమిటీ అనుమతి ఉన్ననేపథ్యంలో కమిటీ ప్యానెల్ సభ్యులు అరెస్టుచేసామని ఆలిగఢ్ ఐజి వెల్లడించారు. బోలేబాబా ఆచూకీ తెలిపినవారికి లక్ష రూపాయలు రివార్డుప్రకటించారు. గతంలో లైంగిక వేధింపుల కేసు కూడా నమోదయింది. ఈ వ్యవహారంలో దోషిగాతేలిన ఆయన కొన్నాళ్లు జైలుశిక్షకూడా అనుభవించారు. బయటకు వచ్చాక బాబా అవతారం ఎత్తారు.

# దేవభూమిని వణికిస్తున్న వర్షాలు



## 100 రహదారుల మూసివేత!

**డెహ్రాడూన్, జులై 7 :** ఉత్తరాఖండ్‌లో కురిసిన భారీ వర్షాలకు అక్కడి నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అలకానంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ వద్ద ఒడ్డున ఏర్పాటు చేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదరక స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోర్‌గఢ్, ఉధమ్ సింగ్‌నగర్‌తోపాటు కుమార్ తదితర ప్రాంతాల్లో మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. డేహ్రాడూన్, తేహ్రి, హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరేంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా, అలకనంద, భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లోనీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను అనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసివేశారు.

గత 24 గంటల్లో అల్మోరాలోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. లోహఘట్‌లో 59 మి.మీ, చంపావత్‌లో 45మి.మీ, కాశీపుర్‌లో 42 మి.మీ. హల్ద్వానీలో 31మి.మీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్ర ప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటు చేసని 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈ నేప థ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్త మయ్యారు.

నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీ తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నైనీతాల్, పౌడీ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. ఎలాంటి విపత్తు తలెత్తినా ఎదుర్కొనేందకు సిద్ధంగాఉండాలని అధికారులను జిల్లా మెజి స్ట్రేట్స్ ఆదేశించారు. గంగా, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి కొంచెం దిగువన ప్రవహిస్తుండగా.. అలకానంద, మందాకిని భాగీరథీ నదులు ఇప్పటికే ఆ స్థాయిని దాటేశాయి. మరో వైపు గోమని,కాళీ,గౌరీ,శారద నదులు ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడటంతో బద్రీనాథ్, యమునోత్రి, ధర్చులా, తవాఘాట్ జాతీయ రహదారులపై రాకపోకలు నిలిచిపోయాయి.

# సందేహం లేదు.. నేనే అధ్యక్ష అభ్యర్థిని



## అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

**వాషింగ్టన్, జులై 4:** డెమొక్రాటిక్ పార్టీ తరఫున రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేది తానేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పష్టం చేశారు. పోటీ నుంచి వైదొలగాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని తెలిపారు. గతవారం రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడిన విషయం తెలిసిందే. దీన్ని బైడెన్ సైతం స్వయంగా అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆయన గెలుపుపై స్వపక్షంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆయనను తప్పించాలని కొన్నివర్గాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. వీటికి బదులుగానే బైడెన్ తాజాగా స్పందించారు.

'జీవితంలో నేను చాలాసార్లు కింద పడ్డాను. పైకి లేచి పోరాడాను. ఎన్నిసార్లు పడిపోయావన్నది కాదు.. ఎంత వేగంగా కోలుకున్నావనేదే ముఖ్యమని మా నాన్న చెబుతుండేవారు. అమెరికా సైతం వెనకబడిన ప్రతిసారీ బలంగా పుంజుకొని తానేంటో నిరూపించుకుంది. నేనూ అదే చేయబోతున్నాను. 2020లోలాగే ట్రంప్‌ను ఇప్పుడు కమలాహ్యారిస్ కలిసి నేను ఓడించబోతున్నాను. అది అంత సులభం కాదు. దానికి మీ మద్దతు కావాలి' అని బైడెన్ రాసుకొచ్చారు.

**ఆయన సేవలు మరవొద్దు : వైట్‌హౌస్**

అధ్యక్ష భవనం శ్వేతసౌధం ఇదే తరహా ప్రకటన చేసింది. బైడెన్ పోటీ నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం చేసింది. ఆయన ప్రస్తుతం తన రాజకీ జీవితంలోనే అత్యంత గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ట్రంప్‌తో సంవాదంలో తడబాటుపై ఆయన ఇప్పటికే స్పష్టతనిచ్చారని అధికార ప్రతినిధి కరీన్ జీన్-పియర్ గుర్తు చేశారు. ఇలాంటి ఆందోళనలు వ్యక్తమవడం సహజమే అయినప్పటికీ.. గతంలో ఆయన పనితీరును గమనించాలని సూచించారు. నాలుగేళ్లుగా అమెరికాకు చేస్తున్న సేవలను మరవొద్దని తెలిపారు.

మరో నాలుగేళ్లపాటు బైడెన్ సమర్థంగా పని చేయగలరని భావిస్తున్నామని జీన్-పియర్ అన్నారు. ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో ఆయనకున్న పాలనా అనుభవం మరెవరికీ లేదని తెలిపారు. బలమైన ఆర్థికవ్యవస్థ నిర్మాణానికి ఆయన ఇంకా పని చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. రోజువారీ మీడియా సమావేశంలో బుధవారం ఆమె బైడెన్‌ను సమర్థించేందుకు పలు ప్రయత్నాలు చేశారు. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశం ఉందా? ఆయన స్థానంలో కమలా హ్యారిస్ బాధ్యతలు స్వీకరిస్తారా? అంటూ ఎదురైన పలు ప్రశ్నలకు ఆమె 'లేదు' అని సమాధానం చెప్పాల్సి వచ్చింది.



'మిస్ టీన్ ఇంటర్నేషనల్'లో పాల్గొంటున్న యువతులు గురువారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను సందర్శించిన దృశ్యం

# రష్యాపర్యటనకు ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ,జులై 4:** ప్రధాని నరేంద్రమోడీ రష్యా పర్యటన ఖరారయింది. ఈనెల 8నుంచి 10 తేదీలమధ్య ఆయన రష్యాతోపాటు ఆస్ట్రియాలో కూడా అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత ఐదేళ్లలో ప్రధానిమోడీకి రష్యా పర్యటన ఇది తొలిసారికావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించడం కూడా ఇదే మొదటిసారి. అదేవిదంగా భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం గడచిన 41 ఏళ్లలో ఇదేప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధానిమోడీ ఈనెల 8,9తేదీల్లో ఆదేశంలో పర్యటిస్తారు. భారత్ రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ ప్రపంచ అంశాలపైనా చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశం అవుతారు. అక్కడి వ్యాపారప్రముఖులనుద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోను సంభాషిస్తారని విదేశాంగశాఖ ప్రకటించింది. 2019లో రష్యాలోజరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకూ రష్యా భారత్‌ల మధ్య 21సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో ఢిల్లీ వేదికగా పుతిన్‌ఈచర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని ముగించే అంశాన్ని కూడా పుతిన్‌తోమోడీచర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

# 'వాస్తవాధీన రేఖ'ను గౌరవించాల్సిందే



## చైనాకు స్పష్టంచేసిన జైశంకర్!

**ఆస్తానా (కజకిస్థాన్), జులై 4 :** సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ చైనాకు స్పష్టం చేశారు. వాస్తవీధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగ శాఖ చైనాకు స్పష్టం చేసింది. వీటితో పాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజకిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యూతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్ - చైనా సరిహద్దులో, ముఖ్యంగా లడక్‌తో పాటు వాస్తవీధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చింది. 'ఎల్ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతి నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయి' అని విదేశాంగ మంత్రి జైశంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటిలోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపై వీలైంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని చైనాకు నొక్కి చెప్పారు. సైనిక, దౌత్య మార్గాల్లో ఈ ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించినట్లు సమాచారం.

## దొంగతనంచేసి క్షమించాలంటూ

# లేఖరాసి వెళ్లిన దొంగ!

**చెన్నై,జులై 4:** తమిళనాడులో ఒక టీచర్ ఇంటిని దోచేసిన దొంగ తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెలరోజుల్లో తిరిగి ఇచ్చేస్తానంటూ లేఖరాసి మరీవెళ్లాడు. మేగ్నానపురంలోని సాతంకుళం రోడ్డులో ఈ సంఘటన జరిగింది. సెల్వన్ ఆయన భార్య ఇద్దరూ రిటైర్డ్ ఉపాధ్యాయులే. చెన్నైలో ఉంటున్న తన కుమారుడిని చూసేందుకు జూన్ 17న వెళ్లారు. అయితే తాము లేనప్పుడు ఇంటిని నిత్యంశుభ్రం చేసేందుకు సెల్వీ అనే పనిమనిషిని పెట్టుకున్నారు. జూన్ 26న ఇంటిని క్లీన్‌చేసేందుకు వెళ్లిన సెల్వి తలుపులు తెరిచి ఉండటం చూసి నిర్ఘాంతపోయింది. వెంటనే ఆమె ఈ సమాచారం సెల్వన్‌కు ఫోన్‌చేసి చెప్పింది. వెంటనే వచ్చిన ఆయన ఇంట్లో దొంగలుపడినట్లు గుర్తించారు. రూ.60వేల నగదు, 12 గ్రాముల బంగారునగలు వెండిపట్టీలు దోచుకెళ్లినట్లు నిర్ధారించుకున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఇంటిని తనిఖీచేస్తుండగా దొంగ విడిచిపెట్టిన క్షమాపణ లేఖ కనిపించింది. తనను క్షమించాలని దోచుకున్న వస్తువులను నెల రోజుల్లో తిరిగిఇచ్చేస్తానని దొంగ ఆలేఖలో హామీ ఇచ్చాడు. నన్ను క్షమించండి మీ వస్తువులను మీకు నెలరోజుల్లో అప్పజెబుతాను. మా ఇంట్లో ఒకరికి ఆరోగ్యం బాగాలేకపోవడంవల్లనే ఇలా చేసాను అని దొంగ ఆలేఖలో రాసుకొచ్చాడు. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుప్రారంభించారు. గత ఏడాది కేరళలోని పాలక్కాడ్ సమీపంలో ఇలాంటి ఘటనే జరిగింది. మూడేళ్ల చిన్నారినుంచి నెక్లెస్‌చోరీచేసిన దొంగ ఆ తర్వాత దానిని అమ్మడం ద్వారా వచ్చిన ఒమ్మును క్షమాపణ లేఖతోతిరిగి ఇచ్చేసాడు.

# రాజస్థాన్‌లో మంత్రి రాజీనామా



**జైపూర్,జులై 4 :** తాను బాధ్యత వహించిన స్థానాల్లో ఓడిపోవడంతో రాజస్థాన్ మంత్రి కిరోడిలాల్‌మీనా తన పదవికి రాజీనామా చేశారు. బిజెపి నేతన రాజస్థాన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన బాధ్యత వహించిన స్థానాల్లో కమలం పార్టీ ఓడిపోవడమే అందుకు కారణం. వివరాల్లోకి వెళితే.. కిరోడి మీనా రాజస్థాన్ ప్రభుత్వంలో కీలక పదవిలో కొనసాగుతున్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల్లో దౌసా సహా ఏడు స్థానాలకు మీనా బాధ్యత వహించారు. ఒక వేళ ఎన్నికల్లో ఏ ఒక్క స్థానంలో బిజెపి ఓడిపోయినా తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ప్రచారం సమయంలో వాగ్దానం చేశారు. అయితే.. అంచనాలకు భిన్నంగా ఫలితాలు వెలువడ్డాయి. రాష్ట్రంలోని 25 స్థానాలు ఉండగా.. 14 ఎంపీ స్థానాలకు మాత్రమే గెలుచుకోగలిగింది. దౌసా సహా ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయ పతాకం ఎగురవేసింది.మిగతా చోట్ల ఇతర పార్టీలు గెలుపొందాయి.

దీంతో చేసిన వాగ్దానం కిరోడి మీనా తన పదవికి రాజీనామా చేశారు. 10 రోజుల క్రితమే రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మకి సమర్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాధోపూర్‌నుంచి మీనా గెలుపొందారు. 200 నియోజక వర్గాలకు గాను బీజేపీ 115 స్థానాలను కైవసం చేసుకొంది. కాంగ్రెస్ 66 సీట్లకే పరిమితమైన సంగతి తెలిసిందే. గతంలో రాష్ట్ర కేబినెట్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, విపత్తు నిర్వహణ, సహాయ, పౌర రక్షణ శాఖలకు మంత్రిగా కిరోడి వ్యవహరించారు.

# మన్య వీరుడు అల్లూరి సీతారామ్మరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహా పలువురు కేంద్ర మంత్రులు నివాళులు



భీమవరం జులై 4 ప్రభాతవార్త :కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్బంగా ఘన నివాళిలర్పించారు. ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించిన శ్రీనివాస్ వర్మకి వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.




## కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే బొలిశెట్టి



భీమవరం జులై 4 ప్రభాతవార్త :తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం భీమవరం కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలుపై జిల్లా కలెక్టర్ నాగరాణితో చర్చించారు.

## కలెక్టర్ నాగరాణి ని కలిసిన జడ్ పి చైపర్సన్ గంటా దంపతులు



భీమవరం జులై 4 ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ దంపతులు గురువారం నాడు భీమవరం కలెక్టర్ కార్యాలయం నందు నూతన జిల్లా కలెక్టర్ సి.నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధిపై చర్చించారు.

## చలవ పేట రైతు బజార్ ఏరియాలో పవర్ కట్

ప్రభాతవార్త నరసాపురం : పట్టణంలో నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం ప్రాంతాలవారీగా విద్యుత్ వైర్లు మార్పు చెట్ల కొమ్మల తొలగింపు చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని చలవపేట రైతు బజార్ ఏరియా స్టీమర్ రోడ్డు శ్రీహరి పేట వలందరు రోడ్డు వైన్ కాలేజీ ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు నిలుపుదల చేస్తామని ఎలక్ట్రికల్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వైద్య శిబిరాన్ని పరిశీలించిన మంత్రి పార్థసారథి

- పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- జ్వరాలను అదుపులోకి తీసుకురావాలి
- ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని జిల్లా వైద్యాధికారిణికి ఆదేశాలు



చాట్రాయి, జులై 4, ప్రభాతవార్త : మండలంలోని చీపురుగూడెం గ్రామంలో డెంగ్యూ, కలరా మలేరియా తదితర జ్వరాలుతో బాధపడుతున్న వారికోసం గత నాలుగు రోజుల నుండి కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని మంత్రి పార్థసారథి గురువారం పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి శర్మిష్ట ను గ్రామంలో ఎంతమంది జ్వరాలతో బాధపడుతున్నారు దీనికి సంబంధించిన వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులకు సరిపడా మందులు ఉన్నాయా లేవా పరిస్థితి చేయి జారకుండా చూడాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. జ్వరాలను అదుపులోకి తీసుకురావడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్య బృందం అలసత్వం వహించకూడదని ఆయన చెప్పారు. జ్వరాలు ఎందుకు వస్తున్నాయి అనే విషయాన్ని పై వైద్య బృందం కూడా ఇతర శాఖల అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. మురుగునీరు నిల్వ ఉండి దోమలు ప్రబలుతుంటే జ్వరాలు ఏవిధంగా తగ్గుముఖం పడతాయని దీనిపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కూడా మాట్లాడాల్సిన అవసరం వైద్య బృందంపై ఉందని ఆయన చెప్పారు. శిబిరం పక్కనే మురికి ఉందని దీనిపై సంబంధిత అధికారులకు ఎందుకు తెలియ చెప్పలేదని వైద్య బృందాన్ని నిలదీశారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం తీసుకురావాలని డెంగ్యూ జ్వరం పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే పేదల జేబు ఖాళీ అవుతుందని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిణికి సూచించారు. గ్రామంలో 67 మందికి పైగా జ్వరాలు బారిన పడి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ రికార్డులలో ఐదుగురు ఆరుగురు చూపించి కాలక్షేపం చేయొద్దని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే వారి వివరాలను కూడా సేకరించాలని ఏదేమైనా మెరుగైన వైద్యం అందించి బాధితులకు అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామంలో పారిశుధ్య పనులు రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తారని వైద్య శిబిరం అవసరమైన అన్ని రోజులు కొనసాగించాలని గ్రామంలో రోగుల సంఖ్య పెరగకుండా ఎప్పటికప్పుడు మోనిటరింగ్ చేయాలని చెప్పారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న పరిస్థితిపై పూర్తి నివేదిక తమకు అందజేయాలని వై యు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ జ్యోతి, వైద్య సిబ్బంది, తాహాసీల్దార్ మహమ్మద్ మసూద్ అలీ, ఎండివో మంగాకుమారి, ఎంఈఓ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.



## బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ

### భీమవరంలో మోహన్ రంగ 77వ జయంతి వేడుకలు



భీమవరం జులై 4 ప్రభాతవార్త : ఒక తరాన్ని శాసించి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి వంగవీటి అని, రాజకీయ పరంగా, సామాజిక పరంగా అందరి మనస్సులో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగ అని రాధా రంగ మిత్ర మండలి జిల్లా గౌరవాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని వంగవీటి మోహన్ రంగ విగ్రహం వద్ద మోహన్ రంగ 77వ జయంతి కార్యక్రమాన్ని రాధా రంగ మిత్ర మండలి సభ్యులు సిద్దీ, బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మోహన్ రంగ అని, అన్ని వర్గాల అభిమాన పాత్రుడిగా నిలిచారని, వారి త్యాగం మరువలేనిదని, వారి ఖ్యాతి చెదరదని అన్నారు. రాధా రంగ మిత్ర మండలి సభ్యులు అగ్గిశెట్టి సిద్దీ, బొర్రా బాలాజీ, న్యాయవాది బొకూరి విజయరాజు మాట్లాడుతూ నిస్సహాయులకు, నిర్భాగ్యులకు అండదండలుగా ఉంటూ వారికి నేనున్నానని నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వ్యక్తి మోహన్ రంగ అని అన్నారు. అనంతరం సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయిని సత్కరించి పలువురి పేదవారికి భోజనాలు అందించారు. కార్యక్రమంలో సుంకర చంద్, పాలపర్తి జోనా, చెరుకువాడ రంగసాయి, నరహరశెట్టి కృష్ణ, పులపర్తి శ్రీను, రాధా రంగ అభిమానులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మండలంలోని తాడువాయిలో గురువారం విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన రాంబాబు వ్యవసాయ పనులు నిమిత్తం ట్రాక్టర్‌ను నడుపుతూ ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. దీంతో అతను ట్రాక్టర్‌పై నుంచి కిందపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రాంబాబు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## సీతారామరాజు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని కేఆర్.పురం ఐటీడీఏఈ పీవో ఎం.సూర్యతేజ అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం కేఆర్.పురం ఐటీడీఏ కార్యాలయంలో పీవో సూర్యతేజ, అధికారులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి స్వాతంత్ర్య సంగ్రామంలో చేసిన పోరాటాన్ని వివరించారు.

## అంతర్వేదిగూడెం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీపీవో విశ్వనాథ్

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతమైన బుట్టాయగూడెం మండలం శివారు ప్రాంతం అంతర్వేదిగూడెం గ్రామాన్ని గురువారం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శి అంజలీదేవిని అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నిర్వహించిన అతిసార వ్యాధి నివారణ ర్యాలీలో పాల్గొని సిబ్బంది, విద్యార్థులతో కలిసి నినాదాలు చేశారు. అతిసార వ్యాధిని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అనంతరం తాగునీటి సరఫరా ట్యాంకును పరిశీలించి, క్లోరినేషన్ చేయించారు.

## అగ్గిపిడుగు అల్లూరి పై నాణెం విడుదల చేయాలి

### - లయన్స్ అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మారెడ్డి, శివరామరాజు విజ్ఞప్తి



ఉండి. జులై4. ప్రభాత వార్త: మన్యం పులి, స్వాతంత్ర సమర యోధుడు, అగ్గిపిడుగు, అల్లూరి సీతారామ రాజు స్మృత్యార్థం నాణెం విడుల చేయాలని లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు విజ్ఞప్తి చేశారు. ఉండి గాంధి చౌక్ వద్ద లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీతారామరాజు 127జయంతి శతవర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉదయని పత్రిక సంపాదకులు, ప్రముఖ రచయిత కూనపరాజు కుమార్ రాజు హాజరై ప్రసంగించసారు. ఆయన మాట్లాడుతూ సీతారామరాజు నడయాడిన అన్ని ప్రదేశాల్లో స్మృతి భవనాలు నిర్మించాలన్నారు. అధ్యక్షులు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అల్లూరిపై నాణ్యం విడుదల చేసి ఆయన దేశభక్తిని కీర్తిని ప్రజలకు చాటాలన్నారు. అల్లూరి భౌతికంగా మరణించిన నేటికీ సిరస్మరణీయుడా అని కొనియాడారు. క్లబ్ కార్యదర్శి, ఉపాధక్షులు ముదునూరి శివరామరాజు, గాదిరాజు రంగరాజు లు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిప్రధాత యువకిషోరం సీతారామరాజు అన్నారు. పరిపాలనధికారి రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ గిరిజనుల్లో చైతన్యం రగిలించిన విప్లజ్యోతి అల్లూరి అన్నారు. తోలుత అల్లూరి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలతీర్థ నరసింగ్ రావు,కన్నెగంటి రూత్ కళ, కలిదిండి సీతారామ రాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, బొండాడ సూర్య బ్రహ్మానందం, గొట్టుముక్కల మాధవరాజు, పేరిచర్ల రంగరాజు, ముదునూరి గోపాలరాజు, విజ్జి ఆదినారాయణ, భాస్కర్ రాజు ప్రాసాద్ రాజు, ఎన్. శివరామ రాజు, కృష్ణం రాజు బొండాడ విశ్వేశ్వర రావు ఉదయ భాస్కరరాజు,బి. సత్యనారాయణ పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మిఠాయిలు పంచారు.

## చింతలపూడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి ప్రాంత ప్రజలకు మెరుగైన ఆర్టీసీ బస్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. చింతలపూడిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జంగారెడ్డిగూడెం డిపో మేనేజర్ గంగాధరరావుతో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయాన్ని పెంచడంతో పాటు ప్రజలకు అన్ని విధాల సౌకర్యంగా ఉండే రూట్లలో బస్సులు నడపాలని ఆదేశించారు. జంగారెడ్డిగూడెం నుంచి చింతలపూడి మీదుగా విజయవాడకు బస్ సర్వీస్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ అందించే బస్ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపో మేనేజర్ గంగాధరరావుతో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎన్వీ.దుర్గారావు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదు, ఒక మహా శక్తి



పెనుమంట్ర, జూలై-04, ప్రభాతవార్త: వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి కాదని, ఒక మహాశక్తిని పలువురు నాయకులు అన్నారు. వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా పెనుమంట్ర మండలంలోని పెనుమంట్ర గ్రామంలో గల వంగవీటి మోహన రంగా నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, చిన్నారులకు స్వీట్లను పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా కేవలం ఒక సామాజికవర్గానికి చెందిన నేత మాత్రమే కాదని, బడుగు బలహీన వర్గాల వెన్నంటి ఉండి వారికి అండగా నిలిచారని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. చిరంజీవిగా ఎప్పుడూ ప్రజల గుండెల్లో చిరకాలం జీవిస్తూనే ఉంటారని అన్నారు. వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రా రాదేగోపాల్, రాగు రాము, వరికూటి సాయి కిషోర్, గంటా వాసు, రాగు వెంకటేశ్వర రావు, జవ్వాది సురేష్, శ్రీహరి, బండి శ్రీను, గంటా బాలాజీ, గంటా ఏసు, బోనం నర్సింమూర్తి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని చింతలపూడి నగర పంచాయతీకి ప్రజలు సహకరించాలని చింతలపూడి నగర పంచాయతీకి అభివృద్ధి చేసే బాధ్యత నాది అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన నగర పంచాయతీలో రోడ్డుపై అక్రమ నిర్మాణాలు, డ్రైయినేజీ, వాటర్ వెళ్లకుండా రోడ్డుపై కట్టిన దుకాణాలతో డ్రెయినేజీలు మూసివేసి, దుకాణాలు రోడ్డుపైకి వచ్చాయన్నారు. ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని, రోడ్డుపై వాహనాలు నిలిపివేసి ప్రజలకు ఇబ్బందులు కలుగజేయవద్దన్నారు. అక్రమంగా ఆక్రమించిన డ్రెయినేజీలను వదిలివేయాలని సూచించారు. ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాలని వర్తక యజమానులకు ఎమ్మెల్యే రోషన్ తెలిపారు.

## సమస్యల నిద్ర లేపుతున్న నాయకర్ - కొత్త ఎమ్మెల్యేతో తమాషా కాదు

### - తెల్లారేసరికి పల్లెల్లో ప్రయాణం - వడి వడిగా అడుగులు - నిధులొస్తే ఇక పరుగులు



ప్రభాతవార్త......నరసాపురం : ప్రభుత్వం ఏదైనా నరసాపురం నియోజకవర్గానికి ఎవరు ఎమ్మెల్యేగా వచ్చినా నియోజకవర్గంలోని సమస్యలపై దృష్టిపెట్టి వాటిని సాధించడానికి అనునిత్యం కృషి చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు నాయకర్ కూడా అదే పనిలో నియోజకవర్గ ముందడుగుకు ఒడి ఒడిగా అడుగులు వేస్తున్నారు. ఆగిపోయిన పనులను జరగాల్సిన పనులను ఆయన పరిశీలిస్తున్నారు. తెల్లవారిసరికి గ్రామాలకు వెళ్లి త్రాగునీరు శానిటేషన్ పనులను పరిస్థితిని చెక్ చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు ఇస్తే ప్రాధాన్యత క్రమంలో అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. మండలంలోని రుస్తుంబాధ లో చెరువును కుళాయి చెరువు నిర్వహణ ఫిల్టర్ బెడ్ పనులు పరిశీలించారు. మం గలగుంటపాలెంలో నిర్మాణంలో ఉన్న కాలనీ పనులను పరిశీలించి తదుపరి చర్యలకు ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటు జనసేన నాయకులు బిజెపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## తెల్లవాడి గుండెల్లో నిదురించి నవాడు..... అల్లూరికి ఘన నివాళి



ఏలూరుకలెక్టరేట్ ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సాయుధ పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు నేటి యువతకు ఆదర్శనీయుడని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు మన్యం అటవీ ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వంపై గిరిజనులు చెయిన్స్ తిరుగుబాటుకు అల్లూరి నాయకత్వం వహించారని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించాలన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటం ప్రత్యేకమైనదన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అటువంటి త్యాగధనుల స్ఫూర్తి తో నేటి యువత దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి , ఎస్డిసి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీవిశ్వేశ్వరరావు, జిల్లా పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభిరామయ్య,.కలెక్టరేట్ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## పంగిడిగూడెం హై స్కూల్ లో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని పంగిడిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మన్యం విప్లవ వీరుడు భారతమాత ముద్దుబిడ్డ అల్లూరి సీతారామరాజు 127వ డ్రింక్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మస్తాన్ బేబీ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మద్దాల పెద్దిరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు చేసిన సేవపై రాసిన పరిశోధన వ్యాప్తంగా కూడిన వ్యాసంకాలనం పుస్తకం పాఠశాల గ్రంథాలయంలో బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ కుమారస్వామి, మల్లయ్య, ప్రభాకర్ రావు, రమేష్, వెంకటేశ్వరరావు, శారద, సీత మహాలక్ష్మి, పద్మ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ జలాశయాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తా...!

### - ఎమ్మెల్యే రోషన్‌కుమార్



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని కొంగువారిగూడెం వద్ద గల శ్రీకరాటం కృష్ణమూర్తి ఎర్ర కాలువ జలాశయం వద్ద టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఎన్డీయే నాయకులతో సంప్రదించి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. కొంగువారిగూడెం వద్ద గురువారం ఎర్ర కాలువ జలాశయం నుంచి కుడి, ఎడమ కాలువలకు సాగునీటిని ఆయన విడుదల చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ ఎర్ర కాలువ ప్రాజెక్టు అభివృద్ధి, సౌకర్యాలు పెంచడం గత ఐదేళ్లల్లో జరగలేదని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్వహణలో చాలా అధ్వానంగా ఉందని విమర్శించారు. ప్రాజెక్టు అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీనిచ్చారు. మెయిన్ రోడ్డు నుంచి ప్రాజెక్టు వరకు రహదారి గోతుల మయంగా మార్చి చాలా దుస్థితిలో ఉందన్నారు. ప్రాజెక్టు జలాశయానికి ఉన్న గట్లు కొన్ని చోట్ల డామేజీ అయ్యాయని, వాటిని టెక్నికల్ సిబ్బందితో పరిశీలింపజేసి, గట్లును పటిష్టంగా రూపొందిస్తామన్నారు. చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ ఎర్ర కాలువ జలాశయం ద్వారా వేలాది ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. వచ్చే వారంలో గిరిమ్మ ట్యాంకును ఎమ్మెల్యే రోషన్‌కుమార్ సందర్శిస్తానని తెలిపారు. చక్రదేవరపల్లి సర్పంచ్ సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రాజెక్టు అభివృద్ధిఖి, గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇరిగేషన్ డీఈ రాంబాబు, టీడీపీ నాయకులు రావూరి కృష్ణ, పెనుమర్తి రామ్‌కుమార్, సీఐ రాజేష్, తహసీల్దార్ స్లీవ జోజి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో టి.డి.ఎస్. పై అవగాహనా సదస్సు

ప్రభాతవార్త నరసాపురం రూరల్: నరసాపురం మండలం సీతారామపురం గ్రామములోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ప్రయివేట్ రంగ డ్రాయింగ్ ఆఫీసర్లు ఆదాయపు పన్ను శాఖ నిర్దేశించిన రేట్లు ప్రకారం (టి.డి.ఎస్) మినహాయించి చెల్లింపులు చేపాట్టాలని ఏలూరు టి.డి.ఎస్. అధికారి ఎన్.శ్రీనివాసరావు మరియు పాలకొల్లు ఆదాయపు పన్ను శాఖాధికారి శ్రీ ఆర్.శ్రీ రామ చంద్ర మూర్తి గారు తెలియజేసారు. సదరు విధముగా మినహాయించిన టి.డి.ఎస్. మొత్తాన్ని సకాలములో ప్రభుత్వానికి జమ చేయాలని ఏలూరు ఆదాయపు పన్ను శాఖాధికారి (టి.డి.ఎస్.) అధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. సీతారామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాలులో గురువారం స్వర్ణాంధ్ర కాలేజీ మరియు ఆదాయపు పన్ను శాఖ (టి.డి.ఎస్) ఆధ్వర్యములో టాక్స్ డిడాక్టడ్ ఎట్ సోర్స్ (టి.డి.ఎస్) నిబంధన పై వ్యాపారులకు, వర్తక సంస్థ ప్రతినిధులకు, ప్రభుత్వ డ్రాయింగ్ ఆఫీసర్లకు మరియు బ్యాంకు ఆఫీసర్లకు అవగానహ సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమములో గౌరవ అతిధులుగా ఏలూరు టి.డి.ఎస్. అధికారి శ్రీ ఎన్.శ్రీనివాసరావు గారు, మరియు పాలకొల్లు ఆదాయపు పన్ను శాఖాధికారి శ్రీ ఆర్.శ్రీ రామ చంద్ర మూర్తి గారు పాల్గొన్నారు. ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాట్లాడుతూ చెల్లింపులు జరిపే ముందు, పాన్ , టాన్ నెంబర్లు క్షుణ్ణముగా పరిశీలించి తదుపరి ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భముగా ఆదాయపు పన్ను శాఖ అధికారులు టి.డి.ఎస్. కు సంబంధించిన పలు అంశాల పై సమావేశానికి వచ్చిసిన వ్యాపార ప్రతినిధులకు, అధికారులకు, ఇతరులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో పాలకొల్లు మరియు నరసాపురమునకు చెందిన చార్టర్డ్ ఎకౌంటెంట్స్, ఆడిటర్స్ మరియు సేల్స్ టాక్స్ ఎకౌంటెంట్స్ మరియు స్వర్ణాంధ్ర కళాశాల ఛైర్మన్ శ్రీ కె.వి. సత్యనారాయణ, ట్రెజరర్ శ్రీ కె.వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మరియు స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.






నర్సాపురం మండలం చిట్టవరం గ్రామం లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ,వంగవీటి రాధా సతీమణి పుష్పవల్లి.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు. ప్రభాతవార్త నర్సాపురం రూరల్



## విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది

### - పుస్తకాల పంపిణీలో చాపరాల దుర్గాప్రసాద్

మండవల్లి జులై 4 (ప్రభాతవార్త): విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎన్డీయే కూటమి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్ తెలిపారు. దాతలు మారగాని మురళీకృష్ణ, నల్లిబోయిన రాజేష్, యార్లగడ్డ శంకర్, నల్ల వెంకటేశ్వరరావు, ఇజ్జినేని ఆజాద్, మీగడ అశోక్ చక్రవర్తిల ఆర్థిక సహాయంతో మండల కేంద్రమైన మండవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుతున్న 300 మంది విద్యార్థులకు రూ 20 వేల విలువగల నోట్ పుస్తకాలను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని విద్యార్థులకు వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతలు పుస్తకాలు పంపిణీ చేయడం మంచి నిర్ణయం అని దాతలను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు ముల్లపూడి సత్తిబాబు, గుడివాడ చిట్టిబాబు, వగ్రే హనుమ ప్రసాద్, నల్లమోతు పాండు, గుడివాడ బాలాజీ, గంగునేని వరప్రసాద్, బోయిన రాజేష్, సింహాద్రి మాణిక్యాలరావు, గంగనపల్లి నాగరాజు, నరదల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి త్వ శాఖకు వన్నె తెచ్చే మంత్రి రామానాయుడు.

ఆగిరిపల్లి జూలై 4 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లో జల వనరులను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని అలాంటి శాఖకు వన్నెతెచ్చేలా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు పనిచేస్తారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు గురువారం నిమ్మల రామానాయుడు ను ముద్దరబో యిన వెంకటేశ్వరరావు తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జలవనరుల శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు కనీసం పోలవరం కాలువ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని కూడా తరలించలేని అసమర్ధ ప్రభుత్వాన్ని గతంలో మనం చూసామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు పోలవరం కాలువలకు ఎత్తిపోతల మోటార్లను ఆన్ చేయించి కాలువలకు తిరిగి జలకళ వచ్చేలా చేశారన్నారు .దీంతో గోదావరి కృష్ణ జలాల్లో వేలాది ఎకరాల పంట భూములకు సాగునీరు అందె మార్గం సుగమం అయిందన్నారు,అదే సందర్భంలో మెట్ట ప్రాంతం అయినటువంటి



నూజివీడు నియోజకవర్గం తో పాటు తిరువూరు మైలవరం నియోజకవర్గం భూములకు సాగునీరు అందించి స్థిరీకరించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిని పూర్తిచేసేందుకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం చింతలపూడి పూర్తిగా పట్టించుకోక పోవటం తో నూజివీడు నియోజకవర్గం లో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. చింతలపూడి త్వరగా పూర్తిచేసి నాగార్జునసాగర్ ఎడమ కాలువ టైలెండ్ ప్రాంతాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నత్తగుల్లపాడు వివాదాలకు చెక్ పెట్టిన యేసు రాజు

కైకలూరు జూలై 4 (ప్రభాతవార్త) : కట్టుబాట్లకు నిలయం కొల్లేరు గ్రామాలని అటువంటి గ్రామాల్లో వైసిపి అధికారం చేపట్టిన నాటినుండి వివాదాలు తెరతీసింది. ఇది ఎక్కడో కాదు కైకలూరు మండలం నత్తగుల్లపాడు గ్రామ ప్రజలు అన్నదమ్ముల వలె ఉండే కొల్లేరు ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయి అభివృద్ధి లేక అవస్థలు పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే యేసు రాజు ను ఆదేశించడంతో గ్రామానికి వెళ్లి ఇరు వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి వివాదానికి గల కారణాలను తెలుసుకుని వివాదాలకు యేసు చెక్ పెట్టారు. కొల్లేరు గ్రామాలు అంటే ఐక్యతకు మారుపేరని అలాంటి కొల్లేరు ప్రజలను గత ప్రభుత్వంలోని పాలకులు రెండు వర్గాలుగా విభజించి గ్రామంలో ఎటువంటి అభివృద్ధి లేకుండా చేశారని పేర్కొన్నారు. ఇప్పటినుండి గ్రామంలో ఏ సమస్య వచ్చినా గొడవలు పడవద్దని సూచించి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం యేసు రాజు ఇరువర్గాలను ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ వద్దకు తీసుకువెళ్లి రాజీ పడినట్లు చెప్పారు. సమస్య చెప్పగానే 24 గంటల్లో పరిష్కరించిన యేసు రాజును ఎమ్మెల్యే అభినందించారు.



## ఎంపీపీ పాఠశాలకు నిధులు మంజూరు

పెనుమంట్ర, జూలై-04, ప్రభాతవార్త : ఆచంట మండలం పెనుమంచిలి ఇసుక గరువు ఎంపీపీ పాఠశాలకు రూ. 2.00 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నిధులు మంజూరు చేయడంతో పాఠశాలకు నూతన వైభవం వచ్చిందని తెలిపారు. ఈ నిధులతో చిన్నచిన్న వర్కులని చేసుకుని ఇబ్బందులు కలగకుండా ఉండేలా నిధులు సద్వినియోగం చేసుకున్నామని పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ గణేశుల శేషవేణి, ఆచంట విద్యాశాఖ అధికారి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ సూర్య కుమారి కి గ్రామ సర్పంచ్, ఎంఈఓ చేతుల మీదుగా చిరు సత్కారం చేసి



సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట లక్ష్మి మోహన్ రావు, ఉమ్మడి కూటమి గ్రామ అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య వర్ధంతి.



అత్తిలి - జులై 4( ప్రభాత వార్త):తణుకు తెలుగుదేశం పార్టీ నాయకులు హౌసింగ్ బోర్డు కాలనీ పార్క్ వద్ద ఉన్న పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జాతీయ పతాక రూపకల్పన ద్వారా దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించారని తెలుగు దేశం నాయకుడు మల్లిన రాధాకృష్ణ కొనియాడారు. మహాత్మాగాంధీ కి అత్యంత సన్నిహితుడు వెంకయ్య అని శ్లాఘించారు.

## వాండ్రంలో మెగా రక్తదాన శిబిరం.

ఉండి. జులై4. ప్రభాత వార్త.: మండల పరిధిలోని వాండ్రం గ్రామంలో వంగవీటి రంగ జయంతిని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం గ్రామ సర్పంచ్, తె.దే.పా గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి వెంకటకృష్ణ కందుల బలరాం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. తోలుత రంగా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం, జనసేన, బిజెపి, కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కరిమేరకు నాగరాజు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రంగా ప్రజానాయకుడని కొనియాడారు.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి రంగా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం, జనసేన, బిజెపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి జయంతి.

అత్తిలి- జూల్కె 4( ప్రభాత వార్త):మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు నార్ని తాతాజీ నాయకత్వంలో తణుకు పట్టణంలో వీరనారాయణ దేయేటర్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నార్ని తాతాజీ మాట్లాడుతూ 3 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారితో ప్రత్యక్షంగా పోరాడినటువంటి స్వతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. గిరిజనులు హక్కులకోసం, వారి అభ్యున్నతికోసం పోరాడినటువంటి వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు.భవిష్యత్తు తరాలవారికి ఆయనలో ఉన్నటువంటి విప్లవత్వాన్ని తెలియచేయాలని అన్నారు. వారిలో పోరాట స్ఫూర్తిని నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ బీజేపీ పార్టీ అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్ , ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు,ఉపాధ్యక్షులు రాసాబత్తుల అనుకుమార్ ,మహిళా మోర్చా కార్యదర్శి కిరణ్మయి,యువ మోర్చా నాయకులు బడేటి సాయిరాం,అజయ్ , కరాసు శివప్రసాద్ ,రేపాక సూర్య రామారావు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పట్ల అలసత్వం వద్దు ఎమ్మెల్యే చిర్రి

జీలుగుమిల్లి, జూలై-04, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం ఆయన ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాఖల వారీగా సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారి యంత్రాంగం విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా పేదలకు ఎక్కడ అన్యాయం జరగకూడదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. జీలుగుమిల్లి మండలం స్వంత మండలం అని, ఈ మండలం తనకు



ప్రత్యేకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు వసంతరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని మంగతాయారు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డయేరియా పై అవగాహన



ప్రభాతవార్త నరసాపురం: డయేరియా పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మంచినీరు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలుషిత నీరు అత్యంత ప్రమాదకరమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. తెలుగుదేశం కన్వీనర్ రామరాజు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణ జనసేన నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నా జన్మ స్థలాన్ని ఎప్పుడూ మర్చిపోను, అమ్మ నాన్నలకు, స్నేహితులకు రుణ పడిఉంటా, ఎన్ఆర్ఐ ఖండవల్లి కిషోర్

పెనుమంట్ర, జూలై-04, ప్రభాతవార్త: మన మాతృభూమి భారతదేశం చాలా గొప్పదని, నా జన్మ స్థలాన్ని నేను ఎన్నడూ మర్చిపోనని, నా ఈ స్థితికి కారణమైన తల్లితండ్రులకు, భార్యకు, స్నేహితులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎన్నారై ఖండవల్లి కిషోర్ అన్నారు. గురువారం మండలంలోని మార్టేరు గ్రామంలో విదేశాల నుండి మార్టేరు వచ్చిన ఎన్నారై ఖండవల్లి కిషోర్ ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం సత్తి సుబ్బన్నరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. చాలా సంవత్సరాలుగా విదేశాలలో ఉన్నత స్థానంలో ఉంటూ జన్మస్థలంలో ఏదైనా చేయాలని కృతనిచ్ఛయంతో ఉన్నప్పుడు వెంకటరెడ్డి సలహాలతో సుబ్బన్నరెడ్డి, తదితర మిత్రుల సహాయ సహకారాలతో ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో క్రీడల పట్ల ఆసక్తి ఉండి, రాణించటానికి సరైన వసతులు లేని విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, ప్రాముఖ్యంగా జాతీయస్థాయిలో మార్టేరు బాస్కెట్బాల్ కు పేరు ఉండటంతో, ఆద్యులు ప్రహ్లాద రెడ్డి స్ఫూర్తితో బాస్కెట్బాల్ లో వారి క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా సకల సౌకర్యాలు ఏర్పాటు చేసామన్నారు. మార్టేరు,నెగ్గిపూడి గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983వ సంవత్సరంలో పదో తరగతి వరకు తెలుగు మీడియంలో చదివి ఉన్నత చదువుల నిమిత్తమై అమెరికా వెళ్తానని తల్లిదండ్రులకు తెలిపినప్పుడు వద్దు అని వారించడం జరిగింది. కానీ వారిని ఒప్పించి అమెరికా దేశానికి వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించి, అక్కడే వ్యాపారాలు చేస్తూ స్థిరపడిపోయానన్నారు. ఇంగ్లీష్ పై ఇంత పట్టు ఎలా సంపాదించావని అడిగినప్పుడు ఇది కేవలం





మా స్కూలు ఆచార్యులు, శ్రీరాములు గురువర్యుల వల్లే సాధ్యమైంది అని తెలిపానన్నారు. ముఖ్యంగా మూడు,నాలుగు సంవత్సరాలు క్రితం అమెరికా ప్రెసిడెంట్ జార్జ్ బుష్ తో ఇంటర్వ్యూ చేయాల్సి వచ్చినప్పుడు గంటకు పైగా అనేక విషయాలు చర్చిస్తూ, మధ్యలో ఆయనే నన్ను ఇంటర్వ్యూ చేసిన విధానం, మేధశక్తి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి శ్రీనివాస్ రెడ్డి, అరిగెల పెద్దిరాజు, కోనాల శ్రీనివాస్ రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అసంపూర్తి పనులతో అవస్థలు పడుతున్న ప్రజలు.

వేలేరుపాడు:జులై 4 ప్రభాత వార్త :వేలేరుపాడు మండల కేంద్రం లోని రహదారి కష్టాలు మాత్రం గత పది సంవత్సరాలనుండి తీరడం లేదు.అధికారుల పర్యవేక్షణ లోపంతో అభివృద్ధి పనులు అరకొర చేయుడంతో వాహన చోదకులు ఇబ్బంధులు ఎదురుకుంటున్నారు.నాణ్యత లేని రోడ్డు వేసి మరలా దాన్ని త్రవ్వి రహదారిని పాడుచేసారు.రహదారి కుంగి చిన్న చెరువునే తలపిస్తూ వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ రహదారి పరిస్థితి ఇంతేనా దీన్ని పట్టించుకునే నాథుడే లేడా అసలు అధికారుల కంటికి కనపడలేదా అని ప్రజలు వాపోతున్నారు.ఇకనైనా అధికారులు ఈ రహదారి సమస్యను పరిష్కరిస్తారా లేదా వేచి చూడాల్సి వుంది.



## జనం గుండె చప్పుడు రంగా

### ఎమ్మెల్యే నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా నర్సాపురం జనసేన పార్టీ కార్యాలయం లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు లిబొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ జనం గుండె చప్పుడు రంగా అన్నారు. కమిట్మెంట్ గల గొప్ప నాయకుడని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయనకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో జక్కం వెంకటస్వామి బాబ్జి నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## రేలంగి లో రంగా జయంతి.

అత్తిలి - జులై 4( ప్రభాత వార్త ):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగ 77వ జయంతి సందర్భంగా ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.గ్రామంలో 500 మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. . ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చుక్కా సాయిబాబు, ఉభయగోదావరి జిల్లాల జనసేన రీజనల్ కోఆర్డినేటర్ కాట్నం విశాలాక్షి, జనసేన నాయకులు అనుకుల రమేష్, పసుపులేటి అబ్బులు, తోట మణికంఠ, మంగిన శ్రీను, పశువులేటి గణేష్, మారిశెట్టి అయ్యప్ప, టిడిపి నాయకులు కామన రాంబాబు, అడ్డాల మెంటారావు, కామన ఏడుకొండలు, కాసగాని రామకృష్ణ, అన్నెం మెంటారావు, ప్రగడ శ్రీను, షేక్ అక్బర్, నాగేశ్వరరావు, శివ,శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## గెయిల్ ఆధ్వర్యంలో కానూరులో ఉచిత వైద్య పరీక్షలు

ప్రభాత వార్త పెరవలి మండలం : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో గురువారం గెయిల్ ఇండియా సిఎస్ఆర్ మేనేజర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన అందరికీ షుగర్ బిపి పరీక్షలు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు డాక్టర్ ఉమాచందు ఆధ్వర్యంలో గేయిల్ పారామెడికల్ సిబ్బంది ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఉమాచందు మాట్లాడుతూ కానూరు గ్రామంలో ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ విధమైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడానికి గేల్ సంస్థ ముందుకు వచ్చిందని అందు నిమిత్తం ప్రతి 15 రోజులకు ఒకసారి కానూరు గ్రామంలో ఈ సేవలు అందిస్తామని ఆయన తెలియజేశారు జులై 4వ తేదీ గురువారం స్వర్గీయ వంగవీటి మోహన్రంగా జయంతి సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు అన్నారు ఈ శిబిరంలో 70 మంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారని



నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. భావన మధుపూర్ణ చందు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ శిబిరంలో స్టాఫ్ నర్స్ పి రామలక్ష్మి ఫామ్సిస్ట్ సునంద్ డ్రైవర్ ఎస్ శ్రీనివాస్ లు సేవలందించారు

# అన్ని పంచాయతీల పారిశుధ్యం పై దృష్టి సారించండి

## - డి ఎల్ పి ఓ సుందరి

చాట్రాయి, జూలై 4, ప్రభాతవార్త : కాట్రాయి మండలంలో అన్ని పంచాయతీల పారిశుధ్యం పై దృష్టి సారించి పూర్తి నివేదిక ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను నూజివీడు డివిజనల్ పంచాయతీ అధికారిణి ఎం పి ఎన్ సుందరి ఆదేశించారు. గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులుకొలుసు పార్థసారథి చీపురుగూడెం గ్రామంలో పర్యటించి మురికి నీరు నిల్వపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండలంలో అన్ని గ్రామాలలో పారిశుధ్యం పరిస్థితి ఏ విధంగా ఉందో వారం రోజుల్లో పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులతో మాట్లాడి మురికి నీరు నిలబడకుండా చర్యలు



తీసుకోవాలని అంతేకాకుండా రోడ్ల వెంబట చెత్త కుప్పలు కూడా తొలగించి పారిశ్రాన్ని పటిష్టం చేయాలని ఆమె ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండటానికి వీలులేదని దోమల నివారణ కూడా దోమల మందును ప్రతి గ్రామంలో పిచికారి చేయించాలని ఆమె చెప్పారు. జ్వరాలు విజృంభిస్తున్నందున పటిష్టమైన చర్యలు తీసుకునేందుకు కార్యదర్శిలు అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. డ్రైనేజీ పూడిక తీత పనులు తక్షణమే చేపట్టాలని పనులన్నీ పూర్తి చేసి మంత్రి పార్థసారధికి నివేదిక అందజేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలియ చెప్పారు. వైద్య బృందం సహాయ సహకారాలు కూడా తీసుకుని గ్రామాలలో జ్వరాల పరిస్థితులను కూడా ఆరా తీయాలనిఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి మంగా కుమారి, ఇన్చార్జి ఈఓఆర్డి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో అల్లూరి సీతారామరాజు జయంతి

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య చరిత్రలోఒక మహోజ్వాల శక్తి అల్లూరిసీతారామరాజు అని జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెం పట్టణం అశ్వారావుపేట రోడ్డులోని సీతారామరాజు విగ్రహానికి పలువురు టీడీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడురావూరి కృష్ణ, ప్రధానకార్యదర్శి తూటికుంట రాము, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్‌కుమార్, టీడీపీ నాయకులు బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, అల్లూరి రామకృష్ణ, బీజేపీ నాయకులు అర్జుల మురళీ, తుమ్మలపల్లి బ్రహ్మాజీ, మారిశెట్టి బాల చిట్టెమ్మ, కరణం రాంబాబు, జి.రాధాకృష్ణ, నాయుడు శ్రీను, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

**నేటి యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి :**
నేటి యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దారసి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెంలోని ఆయన విగ్రహానికి టీడీపీ నాయకులతో కలిసి దాసరి శేషు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, కొంచాడ ప్రసాద్, మరిది వెంకట్రావు, లింగాల సత్యనారాయణ, బూసా సత్యనారాయణ, రాగాని రామకృష్ణ తదితరులు పాల్గొని అల్లూరికి నివాళులర్పించారు.

**అవ్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో :**
స్థానిక అప్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా



జరిగాయి. అల్లూరి జంక్షన్ వద్ద, ఏఎస్ఆర్ మున్సిపల్ పార్కులో, ఏలూరు రోడ్డులో అల్లూరి విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుకేఎస్ఎస్ జంగారెడ్డిగూడెం కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు అధ్యక్షతన సభ జరిగింది. ముఖ్య అతిథిగా యుకేఎస్ఎస్ డైరెక్టర్ మంతెన సోమరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పేద క్షత్రియ వృద్ధులకు నెలవారీ పింఛన్లు అందజేశారు. కోశాధికారి గొట్టుముక్కల భాస్కరరాజు, గోరింట విజయరామరాజు, పేరిచర్ల జగపతిరాజు, మంతెన రామచంద్రరాజు (ఏఈ), దండు ధనరాజు, మంతెన సత్యనారాయణరాజు, అర్జుల మురళీ, ఆర్.త్రిమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 14న ఎలక్ట్రానిక్ మీడియా ప్రథమ సమావేశం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు మాణిక్యాలరావు రఘురామ్, జీవీఎస్ఎన్.రాజు, జిల్లా అధ్యక్షుడు కిషోర్ పిలుపు మేరకు ఏలూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా మొదటి కార్యవర్గ సమావేశం ఈ నెల 14న జంగారెడ్డిగూడెంలో నిర్వహించనున్నారు. సమావేశానికి సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం జంగారెడ్డిగూడెంయూనియన్ బాధ్యులు,నాయకులు వాసా సత్యనారాయణ సమక్షంలో జరిగింది. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గం సమావేశానికి అవసరమైన వేదిక, అతిథుల ఆహ్వానం, సమావేశం ఏర్పాట్లపై చర్చించడంచ జరిగింది. ఏపీయుడబ్ల్యుజే జిల్లా నాయకులు,ఎలక్ట్రానిక్ మీడియా



నాయకులు, జంగారెడ్డిగూడెం యూనియన్ నాయకులు కే.వెంకట్, కేవి.రమణారావు, రామకృష్ణ,మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


# మితిమీరిన వేగం... లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం నేరం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** చింతలపూడి పట్టణంలో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ గురువారం తడికలపూడి వెళుతూ ఉండగా మార్గమధ్యలో రేచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి మోటారు వెహికల్ అదుపు తప్పి ఎదురుగా ఉన్న ఒక పాపకు బండి తగలడం జరిగింది. పాపకు స్వల్ప గాయాలు కాగా, ఇది చూసిన వెంటనే ఎమ్మెల్యే కారు దిగి సంబంధిత ఎస్సైకు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ పాపను వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యం చేయించమని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ కోరారు.



# గల్ఫ్ దేశంలో గుమ్ములూరు వాసి దుర్మరణం

**పోడూరు, జూలై-04, ప్రభాతవార్త:** మండలంలోని గుమ్ములూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఖత్తర్ దేశం లో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మృతుడు కుమారుడికి కూడా రెండు చేతులకి తీవ్ర కాలిన గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుమ్ములూరులో మృతుడు బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన షేక్ భాషా(46) ఉపాధి నిమిత్తం మూడేళ్ల కిందట ఖతార్ వెళ్లి టైల్స్ కంపెనీలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఐతే ఏడాది కిందటే స్వదేశానికి వచ్చిన బాషా తిరిగి ఖతార్ వెళ్లేటప్పుడు తన కుమారుడు వలీ ని కూడా ఉపాధి నిమిత్తం అక్కడికి తీసుకెళ్లాడు. బాషా అక్కడ టైల్స్ కంపెనీలో పని చేస్తుండగా, కుమారుడు వలీ డ్రైవింగ్ పని చేస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం వీరు ఉండే రూమ్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఆ ప్రమాదంలో భాషా పూర్తిగా కాలిపోయి మృతి చెందగా కుమారుడు తీవ్రగాయాలతో బయటపడ్డాడు. ప్రమాద ఘటనపై బుధవారం రాత్రి ఇక్కడి కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. ప్రమాద విషయాలు తెలియాల్సి ఉంది. ప్రమాదంలో భాషా మృతి చెందడంతో ఆధారం కోల్పోయిన వారి కుటుంబం శోకసముద్రంలో మునిగింది. గ్రామంలో విషాదఛాయలు ఉన్నాయి.



భాషా కుటుంబం గుమ్ములూరు లో కోమటి చెరువు ప్రాంతంలో నివసిస్తుంది. భాషా కు భార్య మీరా బేబీ, కుమారుడు వలీ, కుమార్తె తనూజ బేగం ఉన్నారు. కుమారుడు కువైట్ లోనే ఉంటుండగా కుమార్తె తనూజ బేగం కు వివాహం జరగడంతో అత్తవారి ఇంటి వద్ద ఉంటుంది.

# భీమవరంలో ఈనెల 6న ప్రపంచ జునోసిస్ డే

భీమవరం జులై 4 ప్రభాతవార్త : ప్రపంచ జునోసిస్ డే కార్యక్రమాన్ని జిల్లా జంతు సంక్షేమ సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో పశువుల ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ, కొండ్రు శ్రీనివాస్ తెలిపారు. జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు వ్యాపించే వ్యాధులను జునోసిస్ అంటారని, ఆటువంటి జబ్బుల గురించి తెలియ చెప్పటానికి జంతు ప్రేమికులకు వాటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. జంతువులకు ఉచితంగా టీకాలు కూడా వేస్తామని అన్నారు. రెండురోజులపాటు విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నామని, గెలుపొందిన వారికి ఆరోజున బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తదితర ప్రముఖులు హాజరు కానున్నారని



తెలిపారు. కార్యక్రమంలో మద్దల చందు, యిర్రింకి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో విద్యాసంస్థల బంద్

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా గురువారం పీడీఎస్‌యు, డీవైఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ సంఘాల ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. విద్యార్థి సంఘాల నాయకులు పి.రాజేష్, బి.జగన్, ప్రణీత్, విష్ణు, శ్రీధర్, ధనుష్, విద్యార్థులు ప్రసాద్, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగా అల్లూరి వివేకానంద లకు ఆరిమిల్లి నివాళులు.



అత్తిలి - జులై 4( ప్రభాత వార్త ): తణుకు పట్టణం వెంకటేశ్వర థియేటర్ వద్ద,కొమ్మాయి చెరువు గట్టు వద్ద గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నివాళులు అర్పించారు. సందర్భంగా అయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అండ , జన హృదయ నేత వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. పేదలు పిలిస్తే పలికే వ్యక్తిగా రంగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని, నేటికి ప్రజలను చైతన్యం చేసే విధంగా వారి ఆలోచనలు నిలిచాయని కొనియాడారు. అనంతరం తణుకు వి మ్యాక్స్ వద్ద ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు 127 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి , తణుకు బాయ్స్ హై స్కూల్ ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి తణుకు శాసన సభ్యులు రాధాకృష్ణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తాతపూడి మారుతీరావు , మళ్ళిన రాధాకృష్ణ , ఐనంపూడి శ్రీదేవి కడియాల సూర్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన అల్లూరి చిరస్మరణీయుడు



భీమవరం జులై 4 ప్రభాతవార్త : ఉద్యమాల విధానాలకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని, నా దేశం, నా ప్రజలు పరాయి పాలనలో ఉండటం సిగ్గు చేటని విల్లంబులతో మన్యం ప్రాంతంలో ఉద్యమం సాగించి బ్రిటిష్ వారి గుండెల్లో నిదురపోయిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు అన్నారు. నరసయ్య అగ్రహారంలోని అల్లూరి విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమాఖ్య, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో అల్లూరి 127వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి, గంటా త్రిమూర్తులు, పత్సమట్ల సూర్యనారాయణ రాజు, కే ప్రదీప్, విన్నకోట వినాయక్ మాట్లాడుతూ మన్యం ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన అల్లూరి చిరస్మరణీయుడని అన్నారు. కార్యక్రమంలో యలమంచిలి శ్రీను, కడలి వెంకటేశ్వరావు, నరహరిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడేబాబా ఆలయ 17వ వార్షికోత్సవం.



ఆగిరిపల్లి జూలై 4 ప్రభాతవార్త. :ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్ స్టాప్ వద్దగల శ్రీ సర్వ కార్య సిద్ధి షిరిడి సాయిబాబా మందిర 17వ వార్షికోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి తెలిపారు. 28వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభమైన సాయి సప్తాహ కార్యక్రమాలు ఐదో తేదీ ఉదయం పూర్తి అవుతాయని తెలిపారు. శుక్రవారం ఉదయం బాబా వారి కాకడ హారతి అనంతరం విశేష ఫల అమృతాభిషేకములు, విశేష అలంకారం అర్చన ఉదయం 11 గంటల నుంచి అన్న ప్రసాద వితరణ కార్యక్రమములు నిర్వహించబడునని శ్రీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ వారు తెలిపారు. గురువారం మధ్యాహ్నం బాబా వారికివారికి హారతి కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు చిమట రాజేష్, కే కోటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు గొల్లపల్లి లక్ష్మీ నరసింహమూర్తి, మాదల శివరాం ప్రసాద్, పోతుకూరి కోటేశ్వరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య వర్ధంతి

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** బుట్టాయగూడెం మండలం దొరమామిడి గ్రామంలో గురువారం దొడ్డి కొమరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్ముల సురేష్ మాట్లాడుతూ కొమరయ్య అమరత్వం పీడితప్రజలకు భూమిపై హక్కు కావాలని ఆకాంక్ష మరింత పెరిగిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాట తొలి అమరవీరుడు కొమరయ్య అని శ్లాఘించారు. కొమరయ్య జీవిత, పోరాట విశేషాలను పలువురు వివరించారు. నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, పటాన్ సిలార్‌ఖాన్, కేవీ.రమణ, కొమరం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరు నిల్వపై మంత్రి తీవ్ర స్థాయిలో ఆగ్రహం

- చీపురుగూడెం లో జ్వరాలు
- ఐదేళ్లుగా ట్యాంకు క్లోరినేషన్ లేదు
- పంచాయతీ అధికారులపై ధ్వజం

చీపురుగూడెం( చాట్రాయి), జులై 4, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామంలో జ్వరాలు విపరీతంగా ఉండటంతో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి గురువారం పర్యటించి అధికారులుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పంచాయతీ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికి నీరు నిల్వ ఉండడంతో పాటు పంచాయితీపరంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షిత మంచినీటి పథకం ట్యాంకును గత ఐదేళ్లుగా క్లోరినేషన్ చేయకపోవడంపై విరుచుకుపడ్డారు. వాటర్ ట్యాంక్ శుభ్రం చేసేందుకు నిచ్చెనే సరిగ్గా లేదని ఇదేనా ప్రజలకు మీరు అందిస్తున్నా రక్షత మంచినీరు అని ప్రశ్నించారు. గ్రామంలో గత పది రోజులుగా ఇంటింటికి విష జ్వరాలు విజృంభిస్తుంటే కనీస చర్యలు తీసుకోకపోవడంపై ఆయన అసహనం ప్రదర్శించారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికినీరు నిల్వ ఉండి దుర్వాసనతో దోమలు విజృంభిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కలుషిత నీరు వల్ల ప్రజలు అనారోగ్య పాలు అవుతుంటే అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారా అని నిలదీశారు. రెండు రోజుల్లో గ్రామం



మొత్తం డ్రైనేజీలు పూడిక తీర్చడంతో పాటు రక్షిత మంచినీరును అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. తాగునీరు కలుషితం కావడం వల్ల ప్రజలకు అనారోగ్యం దాపరించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, డి ఎల్ పి ఓ, యు ఆర్ డి నాగరాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు బొట్టు వరలక్ష్మి, బొట్టు రామచంద్రరావు, మందపాటి బసవరెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, బొట్టు లక్ష్మణరావు, పానుగల్ల కోటేశ్వరరావు, కందుల కృష్ణ, తల్లాడ శ్రీనివాసరావు, మంచెన పూర్ణచంద్రరావు, ఎర్రోజు రాంప్రసాద్, మరిడి చిట్టిబాబు, అంబటి చంటి, వెల్ది రాజా, అత్తులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదు.

## పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు అధికారులకు హెచ్చరిక.

వేలేరుపాడు, జులై 4 ప్రభాత వార్త :ఏలూరు జిల్లా వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గోదావరి వరదల విషయంలో సన్నద్ధత, సహాయక చర్యలపై పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు.గోదావరి వరదల వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులుకు ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. తొలుత జంగారెడ్డిగూడెం ఆర్డిఓ అద్దేయ్య వరద పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను కలుపుకొని జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతి ఏటా గోదావరి నదికి వచ్చే వరద ఉధృతి గురించి జిల్లాలోని అధికారులందరికీ అవగాహన ఉంటుంది కాబట్టి పరిస్థితులను ఎదుర్కోవటానికి సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని బాలరాజు అన్నారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు మరియు సేవలను అందించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి వరదలను ఎదుర్కొనేందుకు



సరిపడా పడవలు అందుబాటులో ఉండేలా చూడాలి.ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు.అశోక్, జనసేన మండల అధ్యక్షులు గణేసుల.ఆదినారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,కుక్కునూరు రాంబాబు,మేచినేని సంజయ్, కొవ్వాలా క్రాంతి, బద్దుల శివరాం, సుధాకర్, అధికారులు పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ లక్ష్యాలను నిర్ణిత గడువులో పూర్తి చేయాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం జూలై 4 ప్రభాతవార్త :రెవెన్యూ లక్ష్యాలను నిర్ణిత గడువులో పూర్తి చేసేందుకు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి. నాగరాణి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య సంయుక్తంగా వివిధ రెవెన్యూ అంశాలపై జిల్లాలోని తాహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాలైన కోర్టు కేసులకు సంబంధించి సరైన రీతిలో డిస్పోజలను దాఖలు చేయాలన్నారు. కోర్టు కేసులు డిస్పోజల్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సేవకులుగా ఉన్న మనం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నిబద్ధతతో పనిచేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. భూసేకరణ, 22ఎ, కమ్యూనిటీ సర్టిఫికెట్ లు జారీ, మీ కోసం ఫిర్యాదుల పరిష్కారం, పట్టాల సబ్ డివిజన్ లు, పాస్ బుక్కులు జారీ, ఇంటింటికి రేషన్ పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రతి విషయంలోను అప్రమత్తంగా ఉండాలని , కొన్ని ఫైల్స్ లో జాప్యం ప్రజలకు అపోహను కలిగిస్తాయని, ఇటువంటివి వేరే సమస్యలకు దారితిస్తాయని తెలిపారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ల జారీకి త్వరితగతిన విచారణ పూర్తి చేసే సర్టిఫికెట్లు జారీ వేగవంతం చేయాలన్నారు. అలాగే మీకోసం ఫిర్యాదులు నిర్ణీత గడువులోపుగా



నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఇంటింటికి రేషన్ సరఫరా చేసే ఎండియుల ద్వారా ఈ నెలలో బియ్యం ఒక్కటి మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కందిపప్పు, పంచదార ఇటీవల గోడౌన్ ల పరిశీలనలో తూకం తగ్గుదల కారణంగా ప్రభుత్వం ప్రస్తుతానికి ఒక బియ్యాన్ని మాత్రమే పంపిణీకి ఆదేశించియున్నారని తెలిపారు. ఎండియు వాహనాలలో తూనిక యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా ఒకసారి తనిఖీ చేయాలన్నారు. తేడాలుంటే ఆ మిషన్ స్థానంలో వేరొక తూని యంత్రాన్ని మార్పుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, కలెక్టరేట్ సెక్షన్స్ సూపరింటెండెంట్ లు, డిప్యూటీ తాహాసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సచివాలయా లకు చిత్రపటాలు అందజేసిన జనసైనికులు

భీమవరం జులై 4 ప్రభాతవార్త : ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేస్తుంటారని, కూటమి ప్రభుత్వంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేస్తున్నారని ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. భీమవరం 23వ వార్డులోని సచివాలయంలో జనసేన నాయకులు రాట్నాల శ్రీనివాస్ రావు సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చిత్రపటాలను అందజేశారు. మాజీ కౌన్సిలర్ గాదిరాజు తాతారాజు, భీమాల శ్రీరామూర్తి, జనసేన నాయకులు రాట్నాల శ్రీనివాస్ రావు, చల్లా రాము మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు మా వంతుగా ఇటువంటి చిత్రపటాలను



అందిస్తామని, కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో కొప్పినిడి బాబీ, కొనగల శ్రీనివాస్, సుంకర చంద్, గొర్ల గోపి, ముచ్చాకర్ల సుబ్బారావు, అక్కిరెడ్డి పుల్లయ్య, అక్కిరెడ్డి అశోక్, సధనాల చిన్నా తదితరులు పాల్గొన్నారు

# నీట్ అవకతవకలు పై దర్యాప్తు జరపాలి

భీమవరం జులై 4 ప్రభాతవార్త :తక్షణం కేంద్ర ప్రభుత్వం నీట్ అవకతవకలపై దర్యాప్తు నిర్వహించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని , నీట్ పరీక్షలను రద్దుచేసి మరలా పరీక్ష నిర్వహించాలని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఇదే క్రమంలో( ఎన్ టి ఏ) ను రద్దు చేయాలని జరిగిన దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా జిల్లాలో , ఎస్ ఎఫ్ ఐ , ఏ ఐ ఎస్ ఎఫ్ , పి డి యస్ యు తదితర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కేజి టు పీజీ విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని .ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి ప్రసాద్ , ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి నాగరాజు లు తెలిపారు ఈ మేరకు బంద్ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం భీమవరంలో విద్యార్థి నాయకులు పలు ప్రైవేట్ ,కార్పొరేట్, ప్రభుత్వ విద్యాసంస్థలను మూయించి వేశారు అనంతరం ప్రకాశం చౌక్ వద్ద నాయకులు నిరసన తెలియజేసారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రసాద్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి , పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి




పి నాగరాజు లు మాట్లాడుతూ నీట్ పరీక్షలను రద్దు చేసి మరల పరీక్షలు నిర్వహించాలని , దీనికి మోడీ ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ ) ను రద్దు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ , ఏ ఐ ఎస్ ఎఫ్ ,పి డి ఎస్ యు నాయకులు వి సాయి దుర్గా ప్రసాద్ , ఏ జగదీష్ , ఏ లోహిత్ తదితరులు పాలుగున్నారు.

# భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాజీనామా!

భీమవరం జులై 4 ప్రభాతవార్త :భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్అధ్యక్షులు, ఏ వి ఆర్ సభాపతి తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయానికి పంపించారు. ఈవిషయాన్ని ఆయన ధ్రువీకరించారు.



# వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు



**వంటకు రుచిని అందించే ఉల్లికాడలు ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు సహా పలు పోషకాలు మెండుగా ఉండే వీటివల్ల కలిగే మరిన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం.**

- రోజూ వంటల్లో ఈ కాడలను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.
- మెనోపాజ్ తర్వాత కాల్షియం లోపించడంతో ఎముకలు బలహీనపడతాయి. ఈ సమస్యను అధిగమించాలంటే తరచూ ఉల్లికాడలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వీటిలోని కాల్షియం, కె విటమిన్ ఎముకలను బలంగా ఉంచుతాయి. అలాగే వీటిలోని సి విటమిన్ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృద్రోగాలను దరి చేరనివ్వదు.
- ఉల్లికాడల్లోని పీచు జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచుతుంది. దీనివల్ల మలబద్ధక సమస్య ఉండదు. అధికబరువుకు దూరంగా ఉండొచ్చు. అలాగే వీటిలోని ఎ,సి,కె విటమిన్లు, కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుతాయి.
- వీటిలోని బయోఫ్లావనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్, పేగు కాన్సర్ వంటివి దరి చేరకుండా చేస్తాయి. అధిక ఈస్ట్రోజన్‌ను తొలగించే సామర్థ్యం ఉల్లికాడల్లో ఉంటుంది. ఇవి రొమ్ము కాన్సర్‌ను నిరోధిస్తాయి.
- ఈ కాడల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, పొటాషియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలోని అమినోయాసిడ్స్ చర్మకణాల ఉత్పత్తికి దోహదపడతాయి. సాగే గుణాన్ని తేమని అందిస్తాయి. చర్మాన్ని పొడిబారకుండా ఉంచడంతో వృద్ధాప్య లక్షణాలు త్వరగా దరిచేరవు.
- వీటిలోని మెగ్నీషియం కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉల్లికాడల సూప్ తీసుకుంటే కండరాల నొప్పుల నుంచి ఉపశమనాన్ని పొందొచ్చు. అలాగే ఉల్లికాడల్లో పుష్కలంగా ఉండే సల్ఫర్ సమ్మేళనాలు మన శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతాయి. దీనివల్ల మధుమేహ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

# 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'లో చోటు..

**సుమో అనగానే అతి పెద్ద దేహదారుఢ్యం ఉన్న భారీకాయులే గుర్తొస్తారు. చైనా, జపాన్ వంటి దేశాల్లో ఆదరణ ఉన్న ఈ రెజ్లింగ్ క్రీడలో ఎక్కువగా పురుషులే కనిపిస్తారు. ఇలాంటి పురుషాధిపత్యం ఉన్న విదేశీ క్రీడలో రాణించి.. గుర్తింపు సంపాదించుకుంది హేతల్ దావే. భారతదేశంలోనే తొలి, ఏకైక ప్రొఫెషనల్ మహిళా సుమో రెజ్లర్‌గా కీర్తి గడించిన ఆమె. మన దేశంలో గుర్తింపు లేని ఈ క్రీడకు తన విజయాలతో గుర్తింపు తీసుకొచ్చింది. ఆడపిల్లలు ఆటల్లో రాణించడమే అరుదు అనుకొనే ఆ రోజుల్లో.. పురుషాధిపత్యం ఉన్న సుమో రెజ్లింగ్‌లో హేతల్ ఎలా రాణించగలిగింది? ఆమె ప్రయాణం గూర్చి తెలుసుకుందాం !**

మవాషీ బెల్ట్.. సుమో రెజ్లింగ్ క్రీడాకారులు నడుముకి ధరించే బెల్టు ఇది. పెరిగి పెద్దయ్యే క్రమంలో తన తండ్రి సుధీర్ దావే పలుమార్లు ఈ బెల్టు ధరించి సుమో రెజ్లింగ్ సాధన చేయడం గమనించింది హేతల్. దీంతో అప్పటివరకు జూడోలో రాణించాలనుకున్న ఆమె. తన మనసు మార్చుకొని సుమో రెజ్లింగ్ వైపు మొగ్గు చూపింది.

**నాన్నే కోచ్ !...** కామర్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన హేతల్.. తన తండ్రి అన్నయ్యను చూసి భవిష్యత్తులో క్రీడాకారిణిగానే స్థిరపడాలని నిర్ణయించుకుంది. అది కూడా సుమో రెజ్లింగ్ వంటి పురుషాధిక్యత ఉన్న క్రీడలో! చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండడం కూడా హేతల్‌కు కలిసొచ్చిందని చెప్పచ్చు. అయితే ఈ క్రీడలో తన కూతురికి శిక్షణ ఇప్పించేందుకు హేతల్ తండ్రి. కోచ్ కోసం చాలా వెతికారు. కానీ సుమో రెజ్లింగ్ క్రీడకు మన దేశంలో అప్పుడు అంత ఆదరణ లేకపోవడం.. మహిళల్ని ఇలాంటి ఆటల్లో ప్రోత్సహించక పోవడం వల్ల కోచ్‌లెవరూ ఆమెకు శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దాంతో తన తండ్రే తనకు కోచ్‌గా మారాడంటోంది హేతల్. ముంబయిలోని చిన్న గ్రామం మాది. మా తల్లిదండ్రులిద్దరికీ ఆటలంటే చాలా ఇష్టం! కానీ కొన్ని సామాజిక కట్టుబాట్లు, కుటుంబ బాధ్యతల కారణంగా.. వాళ్లు ఆటల్లో రాణించలేక పోయారు. కానీ నాకు అన్నయ్యకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి మమ్మల్ని ఈ దిశగా ప్రోత్సహించారు. నాన్నకు సుమో రెజ్లింగ్‌లో ప్రవేశం ఉంది. ఓవైపు ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు ఈ క్రీడలో ఔత్సాహికులకు మెలకువలు నేర్పే వారు. నేనూ సుమో రెజ్లింగ్ నేర్చుకుంటానన్నప్పుడు నాన్న చాలా సంతోషించారు. అనుభవజ్ఞుడైన కోచ్ కోసం వెతికారు. ముంబయిలో ఉన్న సుమో రెజ్లింగ్ అసోసియేషన్ వెళ్లాం. కానీ అమ్మాయినన్న కారణంలో ఎవరూ నాకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు రాలేదు. అప్పుడు నాన్నే ఉద్యోగం మానేసి.. ఈ క్రీడలో నాకు కోచ్‌గా మారారు. జూడో, సుమో రెజ్లింగ్‌లలో శిక్షణ ఇచ్చారు. అని చెబుతోందీ ఫీమేల్ సుమో.




**స్టేడియంలో సాధన.....** చిన్న వయసు నుంచి బొద్దుగా ఉండే హేతల్. తన తపనను మరింతగా పెంచాయంటోందామె. బొద్దుగా ఉండే వారిని మన సమాజం బలహీనులుగా భావిస్తుంది. కానీ జపాన్‌లో లావును దృఢత్వానికి చిహ్నంగా భావిస్తుంటారు. అందుకే ఇలాంటి భారీకాయుల కోసం సుమో రెజ్లింగ్ క్రీడ తెరమీదకొచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది. అందుకే నేనూ అధిక బరువుండే వారు బలహీనులు కాదు. బలవంతులు అని నిరూపించాలనుకున్నా. లావున్నావంటూ అందరూ నన్ను విమర్శిస్తుంటే. దీన్నే నా బలంగా మార్చుకున్నా. నిజానికి ఆ సమయంలో దోహ్యో (సుమో రెజ్లింగ్ సాధన చేసే రింగ్) వంటి కనీస సదుపాయాలేవీ లేకపోవడంతో సాధారణ క్రికెట్ మైదానంలోనే సాధన చేయాల్సి వచ్చేది. అది కూడా పురుష ప్రత్యర్థులతోనే! అంటోన్న హేతల్. సమాజం లోపాలుగా భావించేవే మన ప్రత్యేకతలు అంటూ పలువురిలోనూ స్ఫూర్తి నింపుతోంది.

**200 మ్యాచులు.. పతకాల పంట!** .తన తండ్రి శిక్షణలో సుమో రెజ్లింగ్‌లో ఓనమాలు దిద్దన హేతల్.. సొంతంగా ఈ క్రీడలో మరిన్ని మెలకువలు నేర్చుకుంది. ఈ క్రమంలో సుమో రెజ్లింగ్ వీడియోలు చూస్తూ.. వాటిలోని టెక్నిక్స్‌ని అర్థం చేసుకొని సాధన చేసేది. తన తండ్రి, అన్నయ్యల వద్ద నుంచి నైపుణ్యాలు నేర్చుకోవడంతో పాటు ఒక్కోసారి వారితోనే పోటీపడేది. ఇలా ఈ క్రీడలో ఆరితేరిన హేతల్.. 2008లో ఈస్టోనియాలో జరిగిన 'ప్రపంచ సుమో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్'లో తొలిసారి పాల్గొని సత్తా చాటింది. ఆపై 'వరల్డ్ గేమ్స్'లోనూ ప్రతిభ కనబరిచిన ఆమె. 2015లో హాంగ్ కాంగ్‌లో నిర్వహించిన 'ఏషియన్ సుమో ఛాంపియన్‌షిప్'లో కాంస్య పతకం అందుకుంది. ఆ మరుసటి ఏడాదే బెంగళూరులో జరిగిన 'జాతీయ సుమో ఛాంపియన్‌షిప్'లో బంగారు పతకం నెగ్గిన ఆమె.. తన కెరీర్‌లో సుమారు 200లకు పైగా జాతీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో దేశం తరపు పోటీపడి పతకాల పంట పండించింది. లపు అవార్డు లూందుకుంది. ఇలా సుమో రెజ్లింగ్‌లో రాణిస్తూ.. ఈ క్రీడలో మన దేశాన్ని ప్రపంచపటంలో నిలిపిన హేతల్.. తన అరుదైన ఘనతలతో 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు'ల్లోనూ చోటు సంపాదించింది. ప్రస్తుతం 'ప్రపంచ సుమో ర్యాంకింగ్స్'లో టాప్-5లో కొనసాగుతోంది హేతల్.



# నాన్న మార్గదర్శకుడిగా..



**తండ్రులు పిల్లల పెంపకంలో చురుగ్గా పాలుపంచుకోవడం వల్ల వివిధ అంశాలలో తెలివితేటలతో వ్యవహరించడం, భావోద్వేగాల నియంత్రణ, విలువలు ఒంట పట్టించుకోవడం.. మొదలైన విషయాల్లో చిన్నతనం నుంచే పిల్లలు మరింత నేర్పరులుగా తయారయ్యే అవకాశం ఉంటుంది నిపుణులు** చెబుతున్నారు. నాన్ననే మార్గదర్శకుడిగా చూస్తారు. వెంటతీసుకెళితే.. చాలామంది చిన్నతనంలో తండ్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి తామూ వస్తామంటూ మారాం చేస్తుంటారు. అయితే అలాంటి సందర్భాలలో కొన్ని చోట్లకైనా పిల్లల్ని తీసుకెళ్లడం వల్ల సమాజంలో తమ తండ్రి ఎలా ప్రవర్తిస్తున్నారన్న విషయాన్ని పిల్లలు గ్రహించగలుగుతారు. దాన్నిబట్టి నలుగురిలో ఎలా మాట్లాడాలో, ఎలా ప్రవర్తించాలో వారికి కూడా ఒక అవగాహన వస్తుంది. కాబట్టి పిల్లల్ని సాధ్యమైనంత వరకు తమ వెంట తీసుకెళ్లడం మంచిది. అలాగే వీలైనప్పుడల్లా పిల్లల్ని తండ్రి సంరక్షణలో వదిలేయడం మంచిదే. ఫలితంగా వారి నుంచి కొత్త కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం దొరుకుతుంది.

**పెరిగే అవగాహన..** సాధారణంగా తండ్రితో కూతురికి అనుబంధం కాస్త ఎక్కువగానే ఉంటుంది. అయితే అమ్మాయిలు తండ్రులతో ఎక్కువ క్లోజ్‌గా ఉండడం వల్ల వారు ఎదుర్కొనే భావోద్వేగాలు, ఒత్తిళ్లు.. వంటివి దగ్గర్నుంచి గమనించే అవకాశం ఉంటుంది. దీంతో వారికి ఇలాంటి విషయాలపై అవగాహన పెరుగుతుంది. తద్వారా జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు సులభంగా వాటిని అధిగమించగలుగుతారని దాంతో మానసిక ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు.

**మార్గదర్శకుడిగా....** తల్లి మాదిగానే తండ్రి పెంపకం వల్ల కూడా పిల్లలకు కష్టసుఖాలు, బరువు-బాధ్యతలు, ప్రేమానుబంధాలు.. మొదలైనవన్నీ చిన్నతనం నుంచి అలవడతాయి. ఎదుగుతున్న కొద్దీ వీటన్నింటిపై పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడే అవకాశం ఉంటుంది. చిన్నప్పట్నుంచీ ఇలాంటి ఎన్నో విషయాలను తండ్రులను చూసి నేర్చుకోవడం వల్ల క్రమంగా తండ్రులే వారికి మార్గ దర్శకులుగా మారే అవకాశం ఉంటుంది. ఫలితంగా కెరీర్‌లో, సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకోగలుగుతారు. తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చ గలుగుతారు. తద్వారా తండ్రికి తగ్గ పిల్లలుగా పేరు సంపాదించుకుంటారు.


# చిటికెలో బిస్కెట్లు ..

బిస్కెట్లలో **బోలెడన్ని రకాలుంటాయి కదూ!** తమ తమ ఇష్టాలను బట్టి నచ్చేవి కొనుక్కుంటారు. అంతే తప్ప బిస్కెట్లు మన తయారు చేసుకోవడం కొంచెం తక్కువ. కానేఈ గోధుమపిండితో చేసే డైజెస్టివ్ బిస్కెట్లు చాలా సులువుగా ఇంట్లోనే చేసుకోవచ్చు. దీని కోసం స్వచ్ఛమైన గోధుమపిండి అరకిలో, పలు, పంచదార, రవ్వ, ఎండు కొబ్బరి ఒక్కోటీ కప్పు చొప్పున, సోంపు ఒకటిన్నర స్పూన్, నెయ్యి 3 టేబుల్ స్పూన్లు తీసుకోవాలి. ఒక పాత్రలో ఈ పదార్థాలు అన్నిటినీ వేసి బాగా కలపాలి. మెత్తటి ఈ పిండితో కొంచెం మందమైన రొట్టెలు చేయాలి. దాని ఈద గ్లాసు లేదా మూతతో నొక్కి గుండ్రటి ఆకృతులు వచ్చేలా కట్ చేయాలి. వాటి మీద ఫోర్క్‌తో గుచ్చి, రంధ్రాలు చేయాలి అన్నీ పూర్తయ్యాక. కాగుతున్న నూనెలో వేయించుకుంటే సరి. కరకరలాడే బిస్కెట్లు తయారైపోతాయి. ఇవెంతో రుచీ, ఆరోగ్యం కూడా. నిచ్చతే మీరూ చేసి చూడండి. పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టంగా తింటారు. ఇవి చాయ్‌లోకి మరింత బాగుంటాయి.




# శీతలి ప్రాణాయామం

**శీతలి ప్రాణాయామం చేయడం వల్ల వంట్లో వేడి తగ్గుతుంది.** దీంతోపాటు ఒత్తిడి అదుపులో ఉంటుంది. ఆందోళన, భయం వంటి మానసిక రుగ్మతలూ నయమవుతాయి. ఈ ఆసనం ఎలాంటి కష్టం లేకుండా కూర్చుని చేయొచ్చు. ముందుగా నేలపై వజ్రాసనంలో కూర్చోవాలి. కళ్లు మూసుకుని మూడుసార్లు దీర్ఘశ్వాస తీసుకోవాలి. ఇప్పుడు నెమ్మదిగా నాలుకను ఫొటోలో చూపిన విధంగా లోపలి వైపునకు మడిచి ట్యూబ్‌లా రోల్ చేయాలి. బొటన, చూపుడు వేళ్లను కలిపి జ్ఞాన ముద్రలో ఉంచాలి. నాలుకను సున్నాలా మడిచి, దాంతో గాలి లోనికి తీసుకోవాలి. ఆపై నోటిని మూసి, తీసుకున్న గాలిని ముక్కు ద్వారా బయటకి వదలాలి. ఇలా రోజుకి పదిహేను సార్లు చేయాలి. దీనివల్ల రక్తపోటు, శరీర ఉష్ణోగ్రతలు అదుపులో ఉండటంతో పాటు చర్మం హైడ్రేట్ అవుతుంది. ఈ ప్రాణాయామం వల్ల ఒత్తిడి, భయం, ఆందోళనలు తగ్గుతాయి. ఇది చేస్తూ కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. సబ్జా నీళ్లు, మజ్జిగ, పుచ్చకాయ, కర్బూజా రసాలను తీసుకోవాలి. జలుబు, ఆస్తమా, దగ్గు, ఉన్నవాళ్లు ఈ ఆసనానికి దూరంగా ఉండాలి.



**చెలి చిట్కా** ప్రతిగింజలను దంచి రెండు చెంచాల పొడిలో 2 గ్లాసుల చొప్పున పాలలో త్రాగితే బాలింతలకు పాలు వృద్ధి చెందును.

# జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..** మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవుతాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పొడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

# క్షేత్రదర్శనం ముక్తి మార్గం



**జ్ఞానం ఉంటేనే ముక్తి సాధ్యమవుతుంది.** ముక్తి లభించే మార్గంలో జీవితాన్ని సాగించిన వాడే పాత్రుడు. అంటే అర్హుడు. ఈ అర్హత జ్ఞానార్జన సంబంధమైనదే. అందుకే మనం జ్ఞానులు, సాధువులను ఆశ్రయించాలి. మహిమాన్విత తీర్థాలు, క్షేత్రాలను దర్శనం చేసుకుని, ఆత్మపరమాత్మల అవగాహన పెంచుకోవాలి. ధర్మార్థ కామమోక్షాల ఆధారంగా ఈ జ్ఞానార్జన జరగాలి. కానీ తక్కినవాటిని విడిచి.. అర్థ, కామాల వెంట మాత్రమే మనిషి పరుగులు తీస్తున్నాడు. ఇలాంటి నడత మనిషిని జ్ఞానానికి దూరం చేస్తుంది. అందుకు భిన్నంగా భగవత్ సంబంధ జ్ఞానం నమలో సద్బుద్ధిని పెంచి, సన్మార్గంలో నడిపిస్తుంది. భవ బంధాల నుంచి విముక్తి కలిగిస్తుంది. మోక్షాన్ని ప్రసాదిస్తుంది. దీని కోసం ఎన్నెన్నో మార్గాలను పెద్దలు సూచించారు. అలాంటి వాటిలో ఒకటి యాత్రలకు వెళ్లడం. యాత్రలు తీర్థ పరంగా, క్షేత్ర పరంగా ఉన్నాయి. అలాంటి వాటిలో ముందుగా తలచుకోవలసినవి సప్త మోక్ష నగరాలు. ఇవి విలసిల్లింది మోక్షం సిద్ధింప చేసేందుకే. యుగయుగాలుగా ఆ లక్ష్యంతోనే మనవాళ్లు భక్తిశ్రద్ధలతో యాత్రలు చేస్తున్నారు. భారతావనిలో ముక్తి ప్రసాదించేందుకు ఉన్న సప్త నగరాల్లో పరమాత్మ అనేకానేక అవతారాలుగా ఉద్భవించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసిన సందర్భాలు, సంఘటనలు.. అన్నీ మానవాళికి ముక్తి మార్గ ప్రబోధాలే. అయోధ్య, మధుర, గయ, కాశీ, కంచి, అవంతికాపురి, ద్వారక అనే ఏడింటిని మోక్ష నగరాలుగా గరుడ పురాణం పేర్కొంది. మోక్షం కోరుకునే వారు ఈ నగరాలను సందర్శించాలని పురాణాలూ, ఇతిహాసాలూ సూచిస్తున్నాయి. దర్మబద్ధంగా జీవిస్తూ, పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, ముక్తి కోసం ప్రయత్నించడమే ధ్యేయంగా చేసుకోవాలననది దీని వెనుక ఉన్నపరమార్థం.


# ఒకే బోర్డు ఎన్నో పనులు !





కాయగూరలు కట్ చేయాలంటే చాపింగ్ బోర్డుతో పాటు చాకు, స్లైసర్, వాటిని అమర్చుకోవ డానికి వేర్వేరు గిన్నెలు.. ఇవన్నీ అవసరమే! ఈ వస్తువులన్నీ ఒక్కొక్కటి ఒక్కో చోట అమర్చడం వల్ల కొన్నిసార్లు అవి దొరక్కపోవచ్చు. అలాకాకుండా అన్నీ ఒకే చోట అమర్చుకునే అవకాశం ఉంటే.. అదెలా సాధ్యమవుతుంది అనుకుంటున్నారా? మల్టీఫంక్షనల్ చాపింగ్ బోర్డుతో.. ఫొటోలో చూపినట్లుగా బాక్స్ మాదిరిగా ఉంటుందీ బోర్డు. పైన కాయగూరలు కట్ చేసుకోవడానికి వీలుగా చాపింగ్ బోర్డులా, బాక్స్ ఓపెన్ చేస్తే.. అందులో చాకులు, వివిధ రకాల స్లైసర్స్ అమర్చునేందుకు ప్రత్యేక అరలుంటాయి. ఇక ఈ బోర్డుకు మధ్య భాగంలో ఉన్న అటాచ్‌మెంట్‌ని తొలగించి..దాని స్థానంలో వివిధ రకాల స్లైసర్స్‌ని అమర్చుకొని.. ఉపయోగించుకోవచ్చు. ఇక బాక్స్ అడుగుభాగంలో జాలీ తరహా ఫోల్డబుల్ బాక్స్ ఒకటి చాపర్‌కు అనుసంధానమై ఉంటుంది. కట్ చేసిన కాయగూరల్ని ఇందులో వేసుకొని శుభ్రం చేసుకోవచ్చు. ఇలా ఒక చాపింగ్ బోర్డుతో ఎన్నో రకాల పనులు చేసుకోవచ్చు.





గురువారం న్యూఢిల్లీలో టి 20 వరల్డ్ కప్‌తో ప్రధాని మోడీని కలిసిన టీమిండియా క్రికెటర్లు

# జింబాబ్వేకు టీమిండియా చెక్

## ఇంత వరకూ 8 మ్యాచ్‌ల్లో 6 గెలుపు

## ఈ సిరీస్ కోసం పట్టుదలతో శుభ్‌మన్ యంగ్ టీం



**ఢిల్లీ:** గతంలో సంచలనాలు సృష్టించిన జింబాబ్వేతో ఫైట్‌కు టీమిండియా యంగ్ టీం సిద్ధమైంది. ఇప్పటికే జింబాబ్వే చేరుకున్న శుభ్‌మన్ నాయకత్వంలోని భారత్ జట్టు ఎలైగానా ఈ సిరీస్‌ను గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇందుకు అనుగుణంగా హరారే స్టేడియంలో నేషనల్ క్రికెట్ అకాడమీ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ కోచ్ నేతృత్వంలో టీమిండియా ఆటగాళ్ల ప్రాక్టీస్ సెషన్స్ మొదలుపెట్టారు. ఈ నెల 6 నుండి జింబాబ్వే-ఇండియా మధ్య టీ 20 సిరీస్ ప్రారంభం కానుంది. జింబాబ్వే లోని హారారే స్పోర్ట్స్ క్లబ్ ఈ రెండు జట్ల మధ్య జరిగే మొత్తం 5 టీ 20 ఐ మ్యాచ్‌లకు వేదిక కానుంది. గతంలో జింబాబ్వే చాలా సంచనల విజయాలు సాధించింది. పెద్ద టీమ్‌లకు సైతం గట్టిపోటీ ఇచ్చిన చరిత్ర ఉంది. భారత్, జింబాబ్వే మధ్య ఇంత వరకూ మొత్తం 8 టీ 20లు జరిగితే అందులో 6 మ్యాచ్‌లలో టీమిండియా జట్టు విజయం సాధించింది. 2 మ్యాచ్‌ల్లో జింబాబ్వే గెలిచింది. ఈ మ్యాచ్‌ల్లో కొన్ని ప్రధాన వాటిని పరిగణలోకి తీసుకుంటే 2010లో సురేశ్ రైనా కెప్టెన్సీలో టీమిండియా జింబాబ్వేలో పర్యటించింది. మొదటి టీ 20 సరీస్‌లో రెండు మ్యాచ్‌లు గెలిచి క్లీన్ స్వీప్ చేసింది. ఈ టీమ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఉన్నారు. మొదటి టీ 20లో యూసఫ్ పఠాన్ 37 పరుగులు, రెండో మ్యాచ్‌లో సురేశ్ రైనా 72 పరుగులతో రాణించారు. ఈ మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ ఈజీగానే గెలుపొందింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కెప్టెన్ అందుకున్నాడు. అలాగే 2015లో అజింక్య రహానే కెప్టెన్సీలో భారత్ జట్టు జింబాబ్వే పర్యటన చేసింది. 1-1తో జింబాబ్వే సిరీస్‌ను సమమ్ చేసింది. తొలి మ్యాచ్‌లో భారత్ 179 పరుగుల లక్ష్యాన్ని జింబాబ్వే ముందుంచగా, ఆ జట్టు 124 పరుగులకే ఆలౌట్ అయింది. అక్షర పటేల్ 3/17తో అదరగొట్టాడు. రెండో మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 146 పరుగుల టార్గెట్‌ను టీమిండియా ఛేదించ లేక పరాజయం చెందింది. అప్పటి ఆ జట్టులో కీలక సభ్యుడునిగా ఉన్న సికిందర్ రాజా ఈ 2024 టీ 20 సిరీస్‌లో జింబాబ్వే కెప్టెన్‌గా బరిలోకి దిగుతున్నాడు. 2016లో ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ జింబాబ్వే పర్యటించింది. మూడు టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుచుకుంది. మొదటి మ్యాచ్‌లో జింబాబ్వే నిర్దేశించిన 170 పరుగులకు భారత్ 2 పరుగుల దూరంలో నిలిచిపోయింది. రెండో టీ 20లో బరిందర్ శ్రాన్ 4/10 చెలరేగడంతో జింబాబ్వ 9 వికెట్ల నష్టానికి 99 పరుగులకే పరిమితమైంది. ఒక్క వికెట్ కోల్పోకుండా భారత్ 13.1 ఓవర్లలో టార్గెట్ అందుకుంది. మూడో టీ 20లో జింబాబ్వే గట్టి పోటీ ఇచ్చింది. భారత్ నిర్దేశించిన 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. చివరికి 135 పరుగులకు పరిమితం కావడంతో భారత్ గెలిచింది. ఇక టీ 20 వరల్డ్ కప్-2022లో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా 71 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 25 బంతుల్లో 61 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. జింబాబ్వే 115 పరుగులకే ఆలౌట్ అయింది. అశ్విన్ 3/22తో అద్భుతాలు నమోదు చేశాడు. ఈ నేపధ్యంలో శుభమన్ గిల్ కెప్టెన్సీలో జింబాబ్వేను ఓడించి టీ 20 సిరీస్‌ను కైవలం చేసుకోవలనే దిశగా భారత్ యంగ్ టీం పట్టుదలతో ఉంది.



## లంక ప్రీమియర్ లీగ్‌లో.. కొలంబోపై 7 పరుగుల తేడాతో మార్వెల్ విజయం

**ఢిల్లీ:** లంక ప్రీమియర్ లీగ్-2024లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్ట్రయికర్స్ పై మార్వెల్స్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. లంకలో జరిగిన మ్యాచ్ లో గాలే మార్వెల్స్, కొలొంబో స్ట్రయికర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మార్వెల్స్ నిర్ణీత ఓవర్లలో 179 పరుగులకు ఆలౌట్ కాగా, ఛేదనలో స్ట్రయికర్స్ చివరి వరకూ పోరాడి 9 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఓటమి పాలయింది. నిరోషన్ డిక్వెల్లా 18 బంతుల్లో 50 పరుగులు, 6 ఫోర్లు, 3 సిక్సర్లు, ఇసురు ఉడాన 34 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లు చేసి మెరుపు అర్ధ శతకాలతో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన మార్కెవల్స్ ఓ మోస్తరు స్కోర్ చేసింది. స్ట్రయికర్స్ బౌలర్లలో షాదాబ్ ఖాన్ (4-0-21-4), బినుర ఫెర్నాండో (4-0-22'3)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. 180 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన స్ట్రయికర్స్ ఉడాన (2/34), తిక్షణ (2/20), అరచ్చిగే (2/21) చెరరేగడంతో లక్ష్యానికి 8 పరుగుల దూరంలో 172 పరుగులతోనే నిలిచిపోయింది.

## సింగిల్స్, డబుల్స్‌లో సుమిత్‌కు నిరాశే

**ఢిల్లీ:** వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లోనూ భారత్ ఆటగాడు సుమిత్ నాగల్ నిరాశపరిచాడు. లండన్ వేదికగా జరుగుతున్న పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగిన భారత్ ప్లేయర్ సుమిత్ డబుల్స్‌లోనూ అదే కొనసాగించాడు. డబుల్స్ తొలి రౌండ్‌లో నాగల్-లజోవిచ్ ద్వయం 2-6, 2-4తో మార్టిన్-మునర్ జోడీ చేతిలో పరాభవం పాలైంది.

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో రోహన్ బోపన్న, మాథ్యూ ఎడ్డెన్ జోడీ 7-5, 6-4తో హాస్, అరెండ్స్ ద్వయంపై గెలిచి ముందంజ వేసింది. ఇక ఇటీవలే ముగిసిన ఓపెన్‌లో సత్తా చాటి టైటిల్ నెగ్గిన నయా స్పెయిన్ బుల్ కార్లోస్ అల్కరజ్ గ్రాస్ కోర్టులోనూ జోరు కొనసాగిస్తున్నాడు. వింబుల్డన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కార్లొస్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 7-6 (7/5), 6-2, 6-2తో ఆస్ట్రేలియాకు చెందిన అలెగ్జాండర్‌ను వరుస సెట్లలో ఓడించి మూడో రౌండ్‌కు దూసుకెళ్లాడు. తొలి రౌండ్లో కాస్త ప్రతిఘటించిన వుకిక్ ఆ తర్వాత స్పెయిన్ కుర్రాడి జోరు ముందు నిలబడ లేకపోయాడు. డేనిల్ మెద్వెదెవ్ 6-7 (3/7), 7-6 (7/4), 6-4, 7-5తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను చిత్తు చేశాడు.

## న్యూజిలాండ్‌పై ఇంగ్లండ్ సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** న్యూజిలాండ్ మహిళా క్రికెట్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ టీమ్ సూపర్ విక్టరీ కొట్టింది. స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా జట్టు 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. రాత్రి జరిగిన నామ మాత్రపు చివరివన్డేలో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 42ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 8 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింద. అమేలియా కెర్ 57 పరుగులతో అర్ధ శతకం బాదగా, కెప్టెన్ సోఫీ డివైన్ 43 పరుగులతో రాణించింది. లారెన్ బెల్ 5 వికెట్లతో చెలరేగి న్యూజిలాండ్‌ను దెబ్బకొట్టింది. కేట్ క్రాస్ రెండు వికెట్లు పడగొట్టింది. అనంతరం 212 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ నాట్ సీవర్ బ్రంట్ 76 పరుగులు, అమీ జోన్స్ 50 పరుగులతో అర్ధ శతకాలు చేసి విజృంభించడంతో 38.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఊదేసింది. ఆఖర్లో అలైన్ క్యాప్సీ 35 పరుగులతో నాటౌట్‌తో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.



## ఇండో పాక్ మధ్య హై ఓల్టేజ్ టోర్నీ

### ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి పిసిబి ప్లాన్

### లాహోర్, కరాచీ, రావల్పిండిలో 15 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రణాళికను రూపొందించింది. ఇందులో లాహోల్‌లో 7 మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఆ ప్రణాళికలో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిధ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిధ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై ప్రస్తుతం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మధ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే ఛాంపియన్‌షిప్ ట్రోఫీ నిర్వహణపై పిసిబి రూపొందించిన ప్రణాళికపై బిసిసిఐ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. పాక్ గడ్డపై టీమిండియా అడుగు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అనేదానిపై బిసిసిఐ నిర్ణయం ఉంటుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

## ధరల పెంపుపై కేంద్రం జోక్యం చేసుకోదు: అధికారి

**ముంబై, జులై 4:** ఇటీవల ప్రముఖ టెలికం కంపెనీలు ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా తమ రీఛార్జ్ ధరలను పెంచిన విషయం విదితమే. పెరిగిన ఈ ధరలు జులై 3 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ధరల పెంపుపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత వస్తుంది. ఇప్పటికే కూరగాయలు, ఇతర నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్నాయి. ఇప్పుడు రీఛార్జ్ ధరలు కూడా పెంచడం వల్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ క్రమంలో కేంద్రం రీఛార్జ్ ధరల పెరుగుదల విషయంలో జోక్యం చేసుకోవాలని ప్రజలు పేర్కొంటున్న తరుణంలో, మొబైల్ రీఛార్జ్ ధరలను పెంచకుండా జోక్యం చేసుకోకూడదని కేంద్ర ప్రభుత్వం, టెలికం రెగ్యులేటర్ నిర్ణయించుకున్నాయని ఒక అధికారి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టెలికం టారిఫ్‌లతో పోలిస్తే భారతదేశంలోనే తక్కువగా ఉన్నాయని అన్నారు. అయితే కంపెనీలు ధరలను పెంచడం మాత్రమే కాకుండా దానికి అనుగుణంగా అవి వినియోగదారులకు మెరుగైన నాణ్యత సేవలను అందించాలని, టెలికం రంగంలో తగినంత పోటీ ఉందని అధికారి తెలిపారు. ఈ వారం మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు మొబైల్ టారిఫ్‌లను 11-25 శాతం పెంచడంతో మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను ప్రభావితం చేస్తుంది. నెలవారీ, త్రైమాసిక, వార్షిక ప్లాన్‌ల ధరలను పెంచడంతో గృహ ఖర్చులు చాలా వరకు ప్రభావితం అవుతాయి. ధరల పెరుగుదలతో పట్టణ ప్రాంతాల్లో గృహ ఖర్చులు 2024 ఆర్థిక సంవత్సరంలో 2.7శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 2.8 శాతం పెరుగుతుంది. అదే గ్రామీణ కుటుంబాలకు గృహ ఖర్చు 4.5 శాతం నుంచి 4.7శాతానికి పెరుగుతుంది.

# 8 నెలల గరిష్టానికి నిరుద్యోగ రేటు..




**ముంబై, జులై 4:** ఉపాధి అవకాశాలు లభించక పోవడంతో భారత్‌లో నిరుద్యోగ రేటు పెరిగింది. మేలో 7 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్‌లో 9.2శాతానికి చేరింది. ఇది 8 నెలల గరిష్ఠం అని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ(సిఎంఐఇ)' విడుదల చేసిన వినియోగదారుల పిరమిడ్ల గృహసర్వేలో వెల్లడైంది. గతేడాది జూన్‌లో నమోదైన 8.5శాతంతో పోలిస్తే అధికంగా ఉందని వెల్లడించింది. ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి సంఖ్య ఆధారంగా సిఎంఐఇ ఈ రేటును అందిస్తుంటుంది. సిఎంఐఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం, నిరుద్యోగుల్లో పురుషుల కంటే స్త్రీలే ఎక్కువగా ఉన్నారని పేర్కొంది. గతేడాది జూన్‌లో నిరుద్యోగంతో సతమతమవుతున్న మహిళలు 15.1శాతంగా ఉంటే ఈ యేడాది జూన్ నాటికి 18.5 శాతానికి పెరిగిందని తెలిపింది. అదే సమయంలో పురుషులు 7.7శాతం నుంచి 7.8శాతానికి చేరారని వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగరేటు అధికంగా ఉన్నట్లు గణాంకాలు తెలిపాయి. 2024 మేలో 6.3 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు జూన్ నాటికి 9.3శాతానికి పెరిగింది. గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగంలో కూరుకుపోయిన పురుషుల సంఖ్య మేలో 5.4శాతంగా ఉండగా, జూన్ నాటికి 8.2శాతానికి చేరింది. అదే కాలంలో మహిళల సంఖ్య 12.0శాతం నుంచి 17.1 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో ఈ నిరుద్యోగం కాస్త తక్కువగానే నమోదైంది. మేలో8.6శాతంగా ఉన్న రేటు జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. కార్మిక భాగస్వామ్య రేటు స్వల్పంగా మెరుగుపడింది. 2024 మేలో 40.8 శాతం ఉండగా, జూన్ నాటికి 41.4 శాతానికి పెరిగింది. గతేడాది జూన్‌లో 39.9 శాతంగా ఉంది.


## ఎమ్‌క్యూర్ ఫార్మా ఐపిఒకు విశేష స్పందన




**ముంబై, జులై 4:** ఎమ్‌క్యూర్ ఫార్మాస్యూటికల్స్ పబ్లిక్ ఇష్యూకు భారీ స్పందన వస్తుంది. రెండవ రోజు బిడ్డింగ్‌కు నాన్-ఇన్‌స్టిట్యూషనల్, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వస్తోంది. రూ.1,952.03 కోట్ల పబ్లిక్ ఆఫర్ 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఆఫర్‌లో ఉన్న 1.37 కోట్ల షేర్లకు వ్యతిరేకంగా 2.7 కోట్ల షేర్లకు బిడ్‌లు వచ్చాయి. ఫార్మా కంపెనీ ఐపిఒలో ప్రమోటర్లు సతీష్ రామన్‌లాల్ మెహతా, సునీల్ రజనీకాంత్ మెహతా, నమితాతో సహా ప్రస్తుత వాటాదారులు రూ.1,152.03 కోట్ల విలువైన 1.14 కోట్ల షేర్ల విలువ రూ.800 కోట్ల విలువైన షేర్ల తాజా జారీ, ఆఫర్-ఫర్-సేల్ ఉన్నాయి. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కేటాయించిన కోటాలో 4.47 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగాన్ని 2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఎంక్యూర్ ఫార్మా స్యూటికల్స్ ఉద్యోగులు తమ కేటాయించిన కోటా కంటే 3.2 రెట్లు బిడ్లు వేసి, గణనీయమైన ఆసక్తిని కనబరిచారు. అయితే అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కోసం రిజర్వ్ చేయబడిన భాగం 0.08 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.

## టీమ్ ఇండియా కోసం ఎయిరిండియా !

**న్యూఢిల్లీ, జులై 4:** టీ20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్‌ఇండియా గురువారం ఉదయం భారత్‌కు చేరుకుంది. భీకర హరికేన్ కారణంగా వారు బార్బడోస్‌లో చిక్కుకున్న విషయంవిదితమే. దీంతో ఎయిరిండియాకు చెందిన ప్రత్యేక విమానాన్ని పంపి బిసిసిఐ వారిని స్వదేశానికి తీసుకొచ్చింది. ఇప్పుడు ఈ విమానానికి సంబంధించిన అంశం కాస్త వివాదంగా మారింది. అది ముందుగా ప్రయాణికుల కోసం కేటాయించిందని, దాన్ని రద్దు చేసి బార్బడోస్‌కు పంపారని బుధవారం వార్తలు వచ్చాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిసింది. దీన్ని విమానయాన నియంత్రణ సంస్థ డిజిసిఎ పరిగణనలోకి తీసుకుంది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. అమెరికాలోని 'నెవార్క్‌నుంచి ఢిల్లీ రావాల్సిన విమానాన్ని టీమ్ ఇండియా కోసం పంపారా?' అని ఆరాతీసింది. దీనిపై ఎయిరిండియాకు చెందిన ఓ అధికారి స్పందించారు. బార్బడోస్‌కు విమానం పంపడం వల్ల ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ముందస్తుగానే వారికి తెలియచేసినట్లువివరించారు. అయినప్పటికీ,కొంతమంది నెవార్క్‌కు రాగా, వారిని న్యూయార్క్‌కు బస్సులో తీసుకెళ్లినట్లు చెప్పారు. అక్కడి నుంచి మరో విమానంలో ఢిల్లీకి చేరేలా ఏర్పాట్లు చేశామని వివరించారు.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఆరంభంలోనే రికార్డు లాభాలతో ప్రారంభమైన సూచీలు గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో గురువారం స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అయినప్పటికీ జీవనకాల గరిష్టాల వద్ద వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగియడం విశేషం. ఇంట్రాడేలో 80,392.64 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. చివరికి సెన్సెక్స్ 62.87 పాయింట్ల లాభంతో 80,049.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 15.65 పాయింట్లు పెరిగి 24,302.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, సన్‌ఫార్మా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 86.79 డాలర్లు, బంగారం ఔన్సు 2,365 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## యుఎఇలోనూ యుపిఐ చెల్లింపులు!

**న్యూఢిల్లీ, జులై 4:** దేశంలో డిజిటల్ చెల్లింపులకు కీలకంగా ఉన్న యుపిఐ సేవలను యుఎఇకి విస్తరిస్తున్నట్లు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తెలిపింది. యుఎఇలో నివసిస్తున్న భారతీయులు, ప్రయాణికులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడుతాయని ఎన్‌పిసిఐ పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ సిఇఒ రితేష్ శుక్లా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలోని డిజిటల్ కామర్స్‌లో సేవలందిస్తున్న 'నెట్‌వర్క్ ఇంటర్నేషనల్‌'తో భాగస్వామ్యం కలిగి ఉంది. కాబట్టి యూఏఈలో యూపీఐ సేవలందించే ప్రక్రియ సులువైంది. యూఏఈలోని భారతీయులు, ప్రయాణికులు, టూరిస్టులు పాయింట్-ఆఫ్-సేల్ (పిఒఎస్) టెర్మినల్స్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. 2024లో గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు వెళ్లే భారతీయ పర్యాటకుల సంఖ్య 98 లక్షలుగా ఉంటుందని అంచనా. అందులో యూఏఈ ద్వారానే 52.9 లక్షల మంది రాకపోకలు జరిపే అవకాశం ఉంది. కాబట్టి వినియోగదారులకు ఈ సేవలు ప్రారంభించాం' అని తెలిపారు. ఎన్‌పిసిఐ ఇప్పటికే నేపాల్, శ్రీలంక, మారిషస్, సింగపూర్, ఫ్రాన్స్, భూటాన్‌లలో ఈ యుపిఐ సేవలను ఆమోదించింది.




# వాణిజ్యం

## మలబార్ గోల్డ్ నుంచి ఫ్లిప్‌కార్ట్‌కు చిక్కులు

**ముంబై, జులై 4:** ప్రముఖ దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ చిక్కుల్లో పడింది. ఓ పక్కన సర్వీసు గురించి కస్టమర్లు ఫిర్యాదులు చేస్తున్న తరుణంలో కేసులు కూడా ఎదుర్కొంటోంది. ఇప్పటికే విచారణ జరుగుతున్న కేసులో కీలక తీర్పు వెలువడింది. అందరికీ సురపరితమైన మలబార్ గోల్డ్ ఫ్లిప్‌కార్ట్‌కు గట్టి షాక్ ఇచ్చింది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్‌పై మలబార్ గోల్డ్ దివాలా చర్యలను ప్రారంభించింది. ఇందులో భాగంగా బెంగళూరులోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో నమోదైన కేసుకు సంబంధించి మే నెలలో మొదటి విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్ ప్రతివాదికి ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్‌కు నోటీసు జారీ చేసింది. 'నోటీసును సిద్ధం చేయమని రిజిస్ట్రీని ఆదేశించాం. సదరు నోటీసును ప్రతివాది కంపెనీకి, ఎండికి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించమని సూచించాం. పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధాల కాపీలను కలెక్ట్ చేసుకుని వారికి అందించేందుకు పిటిషనర్‌కు న్యాయవాదిని అనుమతించాం. అదే కాపీలను ఇ-మెయిల్ ద్వారా కూడా అందచేయమని తెలిపాం. వారంలోగా ఇందుకు సంబంధించిన ట్రాకింగ్ రిపోర్టులతో పాటు సర్వీస్ అఫిడవిట్‌ను రిజిస్ట్రీ వద్ద దాఖలు చేయాలని ఆదేశించాం' అని బెంచ్ తెలిపింది. ఈ విషయంలో అభ్యంతరాలు దాఖలు చేయడానికి ప్రతివాదికి 2 వారాల సమయం ఇస్తున్నట్లు బెంచ్ పేర్కొంది. కాపీని సక్రమంగా అందించిన తర్వాత ఏవైనా సమస్యలు ఉంటే రీజాయిండర్ దాఖలు చేయడానికి ఒక వారం గడువు మంజూరు చేసినట్లు చెప్పింది. కాగా మలబార్ గోల్డ్ కేసుపై అభ్యంతరాలను సమర్పించడానికి మరికొంత సమయం కావాలని ఫ్లిప్‌కార్ట్‌తరపు న్యాయవాదికోరారు. దీంతో తదుపరి విచారణ ఆగస్టు 19కి వాయిదా పడింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.